Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 152 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 10-06-2025 పేజీలు:12 వెల :2/-

విలేఖర్లు కావలెను

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో జిల్లాలు,నియెజకవర్గాలు మండలాల వారీగా " సత్యమేవ జయతే " తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను

ఆసక్తి ఉన్నవారు ఈ నెంబర్ కి సంప్రదించగలరు

J.BHASKER
Managing Director
PH ; 9398191920

P.AARYA NAYAK
Joint MBNR District Bureau
PH ; 9281116767

SHADNAGAR

# ఇప్పటికైతే ఓకే..!

## నిరాశలో సీనియర్లు.. ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి..

ఒకవైపు సంతోషం, మరోవైపు అసంతృప్తి.. ఇంకోవైపు బుజ్జగింపులు.. వెరసి రోజంతా హైడ్రామా నడిచింది. ఎవరు ప్రెస్‌మీట్ పెట్టి ఏం బాంబులు పేలుస్తారో అనుకున్నా, మీనాక్షి, మహేష్ చర్చలు ఫలించి అంతా సైలెంట్ అయ్యారు. మరి మంత్రిపదవి ఆశించిన వారికి ఏం హామీలిచ్చారు?. అసంతృప్తులు ఏం చెప్తున్నారు?. ఆ ముగ్గురికి ఎలాంటి శాఖలు దక్కబోతున్నాయ్.. అనేది ఆసక్తికరంగా మారింది. ఎన్నో నెలల ఎదురుచూపుల తర్వాత.. తెలంగాణ కేబినెట్ విస్తరణ ముగిసింది. బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ ముగ్గురికి అవకాశం ఇచ్చారు. ఊహించని విధంగా.. మంత్రి పదవులు వరించిన వారు ఫుల్ ఖుషీలో ఉన్నారు. గడ్డం వివేక్ (చెన్నూరు), అడ్లూరి లక్ష్మణ్(ధర్మపురి), వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్) మంత్రి పదవులు దక్కించుకున్నారు. ఏడాదిన్నరపాటు నాన్చి.. నాన్చి.. చివరకు ముగ్గురిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఎవ్వరినీ నొప్పించకుండా, ఇంకెవ్వరూ మాట్లాడకుండా.. సామాజిక సమీకరణలకు ప్రాధాన్యం ఇస్తూ.. వివేక్, అడ్లూరి లక్ష్మణ్, శ్రీహరిని అమాత్యులుగా చేశారు.

2





## బస్‌పాస్ ఛార్జీలు భారీగా పెంపు

**హైదరాబాద్ :** టిజిఎస్ ఆర్‌టిసి బస్ పాస్ చార్జీలను పెంచింది. సాధరణ ప్రజల జనరల్ బస్ పాస్‌లతో పాటు వి ద్యార్థులు బస్ పాస్ చార్జీలను సవరించింది. పెంచిన బస్ పాస్ చార్జీలు సోమవారం నుంచే అమలులోకి వచ్చాయి. టోల్ ప్లాజా ఛార్జీలను కూడా ఆర్‌టిసి సవరించింది. స్టూడెంట్ బస్ పాస్ చా ర్జీలు గత మూడు సంవత్సరాలుగా పెంచలేదని, పెరిగిన ఖర్చుల కారణంగా స్టూడెంట్ బస్ పాస్, సాధారణ ప్రయణికుల నెలవా రీ బస్ పాసుల ఛార్జీలను సవరించినట్లు యాజమాన్యం ప్రకటించింది. రూ. 1150 ఉన్న ఆర్డినరీ బస్ పాస్ ధరను రూ. 1400 లకు పెంచారు. రూ. 1300 ఉన్న మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధ రను రూ. 1600 లకు పెంచారు. రూ. 1450 ఉన్న మెట్రో డిల క్స్ పాస్ ను రూ. 1800లకు పెంచారు.గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఎసి పాస్ ధరలను ఆర్‌టిసి పెంచింది. హైదరాబాద్, సబర్బన్ ప్రాంతాలలో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల రద్దీ ఎక్కువగా ఉంటున్నందున సిటీ ఆర్డినరీ బస్సులు ఓవర్లోడ్ అవుతున్నాయని, ఈ రద్దీని నివారించడానికి ఇప్పుడు అనుమతిస్తున్న సిటీ ఆర్డినరీ బస్సులతో పాటు హైదరాబాద్ నగరంలోని మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో కూడా విద్యార్థులను అనుమతించాలని బస్ పాస్ చార్జీలను పెంచుతూ సంస్థ నిర్ణయించింది. దశాబ్దాలుగా ప్రయాణికులు, విద్యార్థులు ఆర్టీసీని ఎంతగానో ఆదరిస్తున్నారని, సంస్థ తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారని, తమ కుటుంబం లాగా భావిస్తూ.. సంస్థకు వెన్నంటి ఉంటూ ప్రోత్సహిస్తున్నారని, ప్రజా రవాణా వ్యవస్థపై ఆదరాభిమానాలు చూపిస్తోన్న వారందరికీ యాజమాన్యం కృతజ్ఞతలు

మిగితా 2లో

## ఇంజినీర్లదే బాధ్యత

- మేడిగడ్డ ఎంపిక నాటి ప్రభుత్వానిదికాదు తుమ్మిడిహట్టి వద్ద నీటిలభ్యత లేదని సిడబ్లుసి చెప్పింది
- కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్‌లైడార్ సర్వే చేసి మూడుబ్యారేజీలను ప్రతిపాదించింది
- టెక్నోక్రాట్స్ నిర్ణయం మేరకేఅన్నారం, సుందిళ్ల ఇంజినీర్లడిటెయిల్ సర్వే ఆధారంగా బ్యారేజీలొకేషన్ మారింది నీళ్లు అమ్మిరుణాలు తీర్చాలని భావించాం

2లో



## ప్రభాకర్‌రావు మామూలోడు కాదు



2

## ఫోన్ ట్యాపింగ్‌తో నాకేం సంబంధం?



2



## దుర్గం చెరువుపై హైడ్రా నజర్

మాధాపూర్‌లో ని వరద ముప్పు ప్రాంతాలను హైడ్రా కమిషన ర్ ఏవి రంగనాథ్ సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నాలాల్లో వరద సాఫీగా సాగుతుం దా . ఎక్కడైనా ఆటంకాలున్నాయా అనే అంశాలను పరిశీలించారు. వర్షం పడితే నీట మునుగుతున్న నెక్టార్ గార్డెన్స్ పరిసరాలలో వర్షపు నీరు నిలవకుండా తీసుకోవాల్సిన చర్యలపై జీహెచ్ ఎంసీ, ఇరిగేషన్, జలమండలి అ ధికారులతో చర్చించారు. దుర్గం చెరువుకు ఎండాకాలంలో కూడా నీటి కొరత వుండదు క నుక.. వర్షాకాలంలో నీటి నిలువల స్థాయిని త గ్గిస్తే వరద పోటెత్తదని అధికారులు సూచించా రు. వర్షం పడితే నడుములోతు నీళ్లు తమ కాలనీలో నిలబడుతున్నాయని స్థానికులు కమిషన ర్‌కు విన్నవించారు. దుర్గం చెరువుకు ఇన్ ఫ్లో , ఔట్‌ఫ్లో ఎంతనే అంశాలను చెరువు చుట్టూ తి రిగి పరిశీలించారు. చెరువులోపలి తూముల ను, గేటులలను తిలకించారు. ఇందులో ఏ గే టు ఎత్తితే ఎంత నీరు వెళ్తుంది.. అనే అంశాల్ను అడిగి తెలుసుకున్నారు.%దుర్గం చెరువులో నీటిమట్టం నిర్ధారణకు ఇరిగేషన్, జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ నిర్ణయించారు. వరద కాలువులను విస్తరించాల్సిన అవసరం ఉన్నా.. వర్షాకాలంలో అయినా కొంతమేర తగ్గిస్తే మాదాపూర్ ప్రాంతంలో వరద ముప్పు తిగ్గించడానికి వీలవుతుందా అనే విషయంపైట్క ఇందులో చర్చించనున్నారు. దుర్గం

మిగితా 2లో

## ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోమావోల దుశ్చర్య



ఇటీవల కాలంలో అగ్ర నేతలతో సహా కిందిస్థాయి వారిని కోల్పోతూ ప్రతీకార చర్యతో రగిలిపోతున్న మావోయిస్టులు పోలీసు ఉన్నతాధికారిని బలి తీసుకున్నారు. ఇటీవల కాలంలో తీవ్రంగా నష్టపోయి అదునుకోసం ఎదురుచూస్తున్న మావోలు చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా, కుంటా ప్రాంతంలో సోమవారం ఉదయం ఐఇడి బాంబును అమర్చి పోలీసులను

మిగితా 2లో

# ఇప్పటికైతే ఓకే..!

కేబినెట్ విస్తరణలో సోషల్ కార్డును వాడారు. బీసీ, ఎస్సీలకు పెద్ద పీట వేశారు. దీంతో మంత్రి పదవులు దక్కించుకున్న వారితో గవర్నర్ ప్రమాణం చేయించారు. అయితే.. మంత్రివర్గ విస్తరణ జరిగినా.. కాంగ్రెస్ పార్టీలో రోజంతా టెన్షన్ కొనసాగింది. మంత్రి పదవులు ఆశించిన సీనియర్లకు నిరాశ ఎదురవ్వడంతో బుజ్జగింపులకు దిగారు కాంగ్రెస్ ముఖ్య నేతలు. కొందరికి పార్టీ పదవుల ఆఫర్‌తో పాటు.. మరో మూడు బెర్త్‌లు ఖాళీ ఉండటంతో.. అందులో అవకాశం ఇస్తామని చెప్పినట్లు తెలుస్తోంది.కొత్త మంత్రుల పేర్లు అనౌన్స్ కాగానే.. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు. రాజీనామా చేస్తానని కార్యకర్తల దగ్గర చర్చించిన.. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇంటికెళ్లి బుజ్జగించారు మీనాక్షి నటరాజన్. మీ సేవలను పార్టీ గుర్తిస్తుందని మీనాక్షి నచ్చజెప్పడంతో అలక వీడారు. పార్టీకి విధేయుడిగా ఉంటానని.. హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అన్నారు సుదర్శన్‌రెడ్డి. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావును సైతం కన్విన్స్ చేశారు మీనాక్షి నటరాజన్. రాబోయే రోజుల్లో అవకాశం దక్కుతుందని చెప్పడంతో అసంతృప్తి వీడారు. %మీూ% రాజగోపాల్‌రెడ్డితోనూ మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. మీనాక్షి నటరాజన్, మంత్రి వివేక్ రాజగోపాల్ రెడ్డిని బుజ్జగించారు.హైదరాబాద్-రంగారెడ్డి జిల్లాల నుంచి మంత్రులు ఎవ్వరూ లేకపోవడంతో.. ఈసారి మంత్రివర్గంలో పక్కాగా చోటు దక్కుతుందనుకున్న మల్ రెడ్డి రంగారెడ్డి తీవ్ర నిరాశకు గురయ్యాడు. అనుచరులతో చర్చించి.. మీడియా ముందుకు వచ్చేందుకు రెడీ అవ్వగా.. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ఆయన ఇంటికి వెళ్లి బుజ్జగించారు. మీనాక్షి నటరాజన్ మల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి నచ్చ జెప్పారు. పార్టీని కాపాడుకోవాలన్నదే తమ తాపత్రయం అన్నారు మల్ రెడ్డి. కాంగ్రెస్ అంటేనే ప్రజాస్వామ్యం ఎక్కువ.. మంత్రివర్గంపై భారీ ఆశలు పెట్టుకున్న సీనియర్లు.. ప్రస్తుత బుజ్జగింపులకు ఓకే అన్నా.. ముందుందు ఎలా రియాక్ట్ అవుతారన్నది చూడాలి.ముగ్గురికి మంత్రి పదవులు దక్కడం.. వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరికి ఏ శాఖలు ఇవ్వబోతున్నారు?.. అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సీఎం దగ్గర శాఖలు కేటాయిస్తారా?. ఇతర మంత్రులకు తగ్గించి.. ఈ ముగ్గురికి కేటాయిస్తారా అన్నది సస్పెన్స్‌గా మారింది.. దీనికి మరికొన్ని గంటల్లో తెరపడే అవకాశం ఉంది. దీనిపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ఢిల్లీకి వెళ్లనున్నారు. మంత్రుల శాఖలు, పార్టీ పదవుల పై చర్చించనున్నారు. మొత్తంగా హైకమాండ్ నిర్ణయం ఎలా ఉండబోతుంది?. ఎవరికి ఏ శాఖలు దక్కబోతున్నాయి

# బస్‌పాస్ ఛార్జీలు భారీగా పెంపు

తెలిపింది. బస్ పాస్, టోల్ ప్లాజా యూజర్ ఛార్జీల సవరణను స్వాగతించాలని సంస్థ కోరింది.

**టోల్ ప్లాజా యూజర్ ఛార్జీల సవరణ**

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతి ఏటా టోల్ పన్ను సవరిస్తోంది. టోల్ పన్నును సవరించినప్పుడల్లా ప్రయాణీకుల యూజర్ చార్జీలను పెంచుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసికి అనుమతించింది. ఈ మేరకు టోల్ ప్లాజా యూజర్ చార్జీని సవరించినట్లు సంస్థ ప్రకటించింది. ఈ టోల్ ప్లాజా యూజర్ చార్జీల పెంపు హైదరాబాద్ సిటీ రూట్‌లలో టోల్ ప్లాజా లేకపోవడం వల్ల ప్రభావం ఉండదు. టోల్ ప్లాజా మీదుగా వెళ్లే ప్రతి ప్రయాణీకుడి నుంచి మాత్రమే అదనంగా ప్రతి టోల్ ప్లాజాకు రూ. 10 సంస్థ వసూలు చేస్తుందని ఆర్‌టిసి వెల్లడించింది. టోల్ ప్లాజా మీదుగా ప్రయాణించకపోతే ఎలాంటి యూజర్ చార్జీ ఉండదని ప్రకటించింది.

**సవరించిన బస్ పాస్ ధరలు :**

క్ర.సం. బస్‌పాస్ రకం ప్రస్తుత స్టూడెంట్ బస్ పాస్ టారిఫ్ సవరించిన స్టూడెంట్ బస్ పాస్ టారిఫ్

నెలవారీ రూట్ పాస్‌లు %-% హైదరాబాద్ / వరంగల్ (సిటీ):

ఎ. 4 కి.మీ వరకు రూ. 150 రూ. 225
బి. 8 కి.మీ. వరకు రూ. 200 రూ. 300
సి. 12 కి.మీ వరకు రూ. 300 రూ. 450
డి. 18 కి.మీ. వరకు రూ. 390 రూ. 585
ఇ. 22 కి.మీ. వరకు రూ. 450 రూ. 675

నెలవారీ రూట్ పాస్‌లు (జిల్లాలు):

ఎ. 5 కిమీల వరకు రూ. 150 రూ. 225
బి. 10 కి.మీ వరకు రూ. 250 రూ. 375
సి. 15 కిమీల వరకు రూ. 300 రూ. 450
డి. 20 కి.మీ. వరకు రూ. 400 రూ. 600
ఇ. 25 కి.మీ. వరకు రూ. 450 రూ. 675
ఎఫ్. 30 కి.మీ. వరకు రూ. 500 రూ. 750
జి. 35 కి.మీ.ల వరకు రూ. 550 రూ. 825

విద్యార్థి జనరల్ బస్ టికెట్ (హైదరాబాద్/ వరంగల్ ):

ఎ. స్టూడెంట్ జనరల్ బస్ టికెట్ (నెలవారీ) రూ. 400 రూ. 600

జనరల్ బస్ టికెట్ నెలవారి బస్ పాసులు

ఎ. జనరల్ బస్ టికెట్ ఆర్డినరీ రూ. 1150 రూ. 1400
బి. జనరల్ బస్ టికెట్ మెట్రో ఎక్స్‌ప్రెస్ రూ. 1300 రూ. 1600
సి. జనరల్ బస్ టికెట్ మెట్రో డీలక్స్ రూ. 1450 రూ. 1800

# ఇంజినీర్లదే బాధ్యత

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ జస్టిస్ పిసి ఘోష్ విచారణకు సోమవారం మాజీ నీటిపారుదల శా ఖ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఎ తన్నీరు హరీష్‌రావు హాజరయ్యారు. దాదాపు 42 నిమిషాల పాటు జస్టిస్ ఘోష్ కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీష్‌రావును క్రాస్ ఎగ్జామిన్ చేశారు. మొదటగా హరీష్‌రావు తాను తెలుగు మీడియంలో చదువుకున్నానని, పూర్తిగా ఆంగ్లంలో కమిషన్‌కు వివరించలేనని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వాదనలు నమోదు అవుతున్న తీరును తెరపై(గోడపై) చూస్తూ ని ధానంగా కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని జస్టిస్ ఘోష్ ఆయనకు స్పష్టం చేశారు. కమిషన్ ముం దు ఆయన ప్రమాణం చేసిన తదుపరి కమిషన్ క్రాస్ ఎగ్జామిన్ ప్రారంభించింది.

ప్రశ్న : మీరు ఏ కాలంలో నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు

జవాబు : తెలంగాణ తొలి కేబినేట్‌లో 2014 జూన్ 2వ తేదీ నుంచి 2018 నవంబర్ వరకు నీటిపారుదల శాఖ మంత్రిగా విధులు నిర్వహించా.

ప్రశ్న : ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేబినేట్ సబ్ కమిటి జీఓ 665 ప్రకారం ఏర్పాటు అయ్యింది కదా

జవాబు : తెలంగాణ ఆవిర్భావం తర్వాత అనేక ప్రాజెక్టులు అంతరాష్ట్ర వివాదాలు, నీటి కేటాయింపుల వివాదాలు ఉం డేవి. ప్రారంభంలో సెంట్రల్ వాటర్ కమిషన్(సిడబ్లూసి) అనుమతులు, నీటి కేటాయింపులు ఉన్న వాటిపై రాష్ట్ర ప్ర భుత్వం రీ ఇంజినీరింగ్ ద ఆన్ గోయింగ్ ప్రాజెక్టు కోసం మంత్రివర్గ ఉపసంఘాన్నిఏర్పాటుచేసింది. అందులో తనతో పాటు నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. సబ్ కమిటి ఒక మాండేట్ రికమండేషన్లతో రీ ఇంజినీరింగ్ ప్రాజెక్టులను సిఫార్సు చేసింది. పాత ప్రాణహిత చేవెళ్ల కన్ఫామ్ టు ఆదిలాబాద్ వరకు ఉంది. దానిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ళగా పేరు మార్చారు. రెండోవది కాళేశ్వరం. దీనికి ఏడు లింక్స్ ఉన్నాయి. సిడబ్లూసి తుమ్మిడిహట్టి వద్ద నీటిలభ్యత లేదని నిర్ధారించింది. దాంతో తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చాల్సి వచ్చింది.

జవాబు : వివరాలు నేను చెబుతాను, అందుకు సంబంధించి నాదగ్గర ఉన్న రికార్డులు సబ్‌మిట్ చేస్తాను. కొత్తగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తొలి నీటిపారుదల శాఖ మంత్రిగా సమీక్ష సమావేశాలు నిర్వహించాను. 2014 జులై 23వ తేదీన నీటిపారుదల శాఖ అధికారులు ఈఎన్‌సి, చీఫ్ ఇంజినీర్, నీటిపారుదల సలహాదారు విద్యాసాగర్‌రావులతో కలిసి ముంబాయికి వెళ్లి మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి హసన్ ముష్రఫ్ తో సమావేశం అయ్యాము. ప్రాణాహిత ప్రాజెక్టు 7 లింక్స్, 27 ప్యాకేజీలను నిర్ధారించి టెండర్లను కూడా ఫైనల్ చేశామని మహారాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రికి వివరించాము. మహారాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకుంటే తమకు ఇబ్బంది కలుగుతుందని చెప్పాము. మహారాష్ట్ర రైతులకు నష్టపరిహారం కింద ఎంతైన ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్దమని కూడా వెల్లడించాం. కొత్తగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటైన 45 రోజుల వ్యవధిలోనే మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపాము. ఈ సందర్భంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి పృద్విరాజ్ చౌహాన్ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి రాసిన లేఖను మహారాష్ట్రనీటిపారుదల శాఖ మంత్రి హసన్ ముష్రఫ్ మాకు చూపించారని కమిషన్‌కు ఆ లేఖను చూపించి దానిలోని సారాంశాన్ని చదివి వినిపించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఏపి సిఎంకు రాసిన లేఖలోనే స్పష్టం చేశాం, గత ఏడు సంవత్సరాలుగా ఏపి ప్రభుత్వం అడుగుతున్నా మేము అంగీకరించడంలేదు అని ఆయన వెల్లడించారు. 2007లో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభమైంది. ఆ సమయంలో కేంద్రంలో యూపిఎ ప్రభుత్వం, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ మహారాష్ట్ర అందుకు అంగీకరించలేదు. అంతే కాకుండా మరో ఆరు, ఏడు నెలల్లో మహారాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరుగుతాయి, మీ(తెలంగాణ) విజ్ఞప్తిని ఏవిధంగా అంగీకరిస్తామని మహారాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హసన్ ముష్రఫ్ చెప్పారు. దాంతో మేము వెనక్కి తిరిగి వచ్చాం.2014 ఆగస్టు 16వ తేదీన మహారాష్ట్ర ఇరిగేషన్ ఇంజినీర్లతో తెలంగాణ ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు. 2014 డిసెంబర్ 23న మహారాష్ట్రలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రిగా గిరీష్ మహాజన్ బాధ్యతలు చేపట్టారు. సమస్య అంతరాష్ట్ర వివాదంగా ఉన్నందన నీటిపారుదల శాఖ మంత్రుల నిర్ణయంతో సాధ్యం కాదని, ఇరు రాష్ట్రాలు ముఖ్యమంత్రులు కలిసి మాట్లాడి తీసుకోవల్సిన నిర్ణయంగా సూచించారు. దాంతో తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మహారాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాశారు.

జవాబు : మహారాష్ట్ర ముఖ్యమంత్రి 2015 ఫిబ్రవరి 17వ తేదీన అపాయింట్‌మెంట్ ఇచ్చారు. అదే సమయంలో తెలంగాణకు చెందిన సిహెచ్.విద్యాసాగర్ రావు మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రాజ్ భవన్‌లో సమావేశం జరిగింది. ఇదే సందర్భంగా రైతుల నష్టపరిహారం ఎంతైనా ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పాం. కానీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ముంపు గ్రామాల ప్రజలు అంశంపై తానుకూడా ఆందోళనలు చేశానని, పాత ప్రభుత్వం ఇవ్వకపోతే తమ ప్రభుత్వం ఎలా ఇవ్వగలుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

హెడ్ నిర్ణయం జరగకుండా, సెంట్రల్ వాటర్ కమిషన్(సిడబ్లూసి)కి కాంగ్రెస్ ప్రభుత్వం డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్(డిపిఆర్) ఇచ్చి పట్టించుకోలేదు. అప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ యూపిఎ ప్రభుత్వం, మహారాష్ట్రలో, ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉండి కూడా ఒక్క ప్రాజెక్టు అనుమతి సాధించలేదు, ఒక్క అంతరాష్ట్ర ఒప్పందం చేసుకోలేదు, తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. ఆనాడు తెలంగాణ ప్రాంతం నుంచి మంత్రులుగా ఉన్న కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి పట్టించుకోలేదు.2015 మార్చి 4వ తేదీన సెంట్రల్ వాటర్ కమిషన్(సిడబ్లూసి) నుంచి తెలంగాణ ప్రభుత్వానికి లేఖ వచ్చింది. అందులో తుమ్మిడిహట్టి వద్ద 165 టిఎంసి నీటిలో 63 టిఎంసి నీటి కేటాయింపులు ఇతర ప్రాజెక్టులకు ఉన్నాయని, నీటిలభ్యత తగ్గుతుందని స్పష్టత ఇచ్చింది. అంతే కాకుండా మహారాష్ట్రలో ముంపుకు గురవుతున్న చోట చాప్రాల్ వైల్ లైఫ్ ఉందని, కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వశాఖ అనుమతులు కష్టమని, వైల్ లైఫ్ అనుమతులు లభించాలంటే కనీసం 10 సంవత్సరాలు అవుతుంది సిడబ్లూసి నుంచి వచ్చిన లేఖల్లో పేర్కొంది.జవాబు : మేడిగడ్డ ప్రాంతాన్ని ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా ఎంచుకుని నిర్మించారనేది వాస్తవం కాదు. సెంట్రల్ వాటర్ కమిషన్ తమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదు అని ప్రాజెక్టు నిర్మాణానికి ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖ రాసింది. (తెలంగాణ రిటైర్డ్ ఇంజినీర్స్ కాళేశ్వరం కమిషన్‌కు అందజేసిన లేఖను చదివి వినిపించారు. 2015 ఫిబ్రవరి 18వ తేదీన నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్సీ) నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శికి రాసిన లేఖలోని అంశాలను చదవివినిపించారు.) ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ ని బ్యారేజ్ నిర్మాణ స్థల ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ కోరారు. వాస్తవానికి ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టు డిజైన్ చేసింది కూడా వ్యాప్కోస్ సంస్థే. సిఎం కెసిఆర్ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ ప్రతిష్టాత్మకమైన లాడార్ సర్వే చేసి 2016 జనవరి 17న మూడు బ్యారేజిలను ప్రతిపాదించింది. వ్యాప్కోస్ సూచనల మేరకు డిపిఆర్‌లను రూపొందించి సెంట్రల్ వాటర్ కమిషన్‌కు పంపించాం.

ప్రశ్న : పరిపాలన అనుమతులు ఏవిధంగా తీసుకున్నారు

జవాబు : అన్నీ కేబినేట్ నిర్ణయాల మేరకే జరిగాయి. వ్యాప్కోస్ ఇచ్చిన రిపోర్టుపై కూడా మంత్రివర్గం ఆమోదం తీసుకుంది.

ప్రశ్న : మరి అన్నారం, సుందిళ్ల సంగతి

జవాబు : అన్నారం, సుందిళ్ల టెక్నోక్రాట్స్ నిర్ణయం, ప్రజాప్రతినిధులుగా మాకు సంబంధం లేదు. ఇంజనీర్ల డీటెయిల్ సర్వే ఆధారంగా బ్యారేజ్ లోకేషన్ మారింది. దేశంలో ఇలా అనేక ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో జరిగింది. స్థానికంగా ఉన్న పరిస్థితుల వల్ల, అటవీప్రాంతం ముంపు, గిరిజన ప్రాంతాల ముప్పు తదితర కారణాల వల్ల ప్రాజెక్టుల లోకేషన్ల మారిన ఉదంతాలు ఉన్నాయి.

ప్రశ్న : ఇంజినీరింగ్ రిపోర్టులు మీరు చూశారా

జవాబు : అవి టెక్నికల్ అంశాలు, ప్రభుత్వం అన్ని అధికారాలు హైపవర్ కమిటీకి ఇచ్చింది.

ప్రశ్న : కాళేశ్వరం కార్పొరేషన్ గురించి చెప్పండి

జవాబు : కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం.

ప్రశ్న : అంటే రూల్4(బి)

జవాబు : నీళ్లు, నిధులు, నియామకాలు అనేది మా ట్యాగ్. ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడ్డ కొత్త రాష్ట్రం. ప్రభుత్వానికి ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా కాళేశ్వరం కార్పొరేషన్ ను ఏర్పాటుచేయాల్సి వచ్చింది. తక్కువ వడ్డీతో ఆర్ఈసి, పిఎఫ్‌సి రుణాలు తీసుకున్నాం.

ప్రశ్న : కాళేశ్వరం కార్పొరేషన్ లోన్స్ రీపేమెంట్, జనరేటింగ్ రెవెన్యూ ఎలా అనుకున్నారు.

జవాబు : కాళేశ్వరం కార్పొరేషన్ తీసుకునే రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చింది. అర్బన్, రూరల్, ఇండస్ట్రియల్ వాటర్ యూసేజ్ ద్వారా వనరుల సమీకరణకు కార్యచరణ ఉంది. ఒక్కసారి కూడా డిఫాల్ట్ కాలేదు. 2019 నుంచి 2021 వరకు రెండేళ్లు కరోనా సమయం. నీటి వినియోగానికి కోకకోలా వంటి పెద్ద కంపెనీలు కూడా ముందుకు వచ్చాయి.

ప్రశ్న బీ టారీఫ్ ఆలస్యం అయ్యిందా

జవాబు : అది నాకు తెలిసి కొంత కాలం

ప్రశ్న : టెండర్లు ఫైనలైజేషన్ అయ్యాక ఎగ్జిక్యూషన్ ముందు కండిషన్లు ఏమైనా మార్చారా

జవాబు : డిపెండ్ అప్ ఆన్ ఫీల్డ్ కండిషన్

ప్రశ్న : ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ప్రకారం చేశారా

జవాబు : ఎక్స్‌పర్ట్ కమిటీ మేడిగడ్డ నుంచి మిడ్‌మానేరు ప్రాధాన్యత ఇచ్చింది అని మ్యాప్ ద్వారా వివరించారు. అయితే మధ్యలో ఎన్‌టిపిసి, కోల్ మైన్స్ ఉన్నాయి. కాబట్టి సాధ్యంకాలేదు.

# రోడ్డు ప్రమాదంలో 15 మంది విద్యార్థులు మృతి

ఉత్తర మలేసియాలో యూనివర్శిటీ విద్యార్థులను క్యాంపస్‌కు తీసుకెళ్తున్న బస్సు ఓ మినీ వ్యాన్‌ను ఢీకొట్టడంతో 15 మంది విద్యార్థులు మరణించగా, పలువురు గాయపడ్డారు. ఉత్తరమలేసియా లోని సుల్తాన్ ఇద్రిస్ ఎడ్యుకేషనల్ యూనివర్శిటీకి చెందిన బస్సు విద్యార్థులతో వెళ్తుండగా, అదుపు తప్పి ముందు వెళ్తున్న మినీ వ్యాన్‌ను ఢీకొట్టి బోల్తాపడింది. దీంతో 13 మంది విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.సహాయక బృందాలు వెంటనే అక్కడకు వెళ్లి 30 మందికి పైగా క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఇద్దరు విద్యార్థులు మరణించారు. ప్రస్తుతం ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. మృతుల్లో అందరూ 21 నుంచి 23 ఏళ్ల మధ్య ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు.



మలేసియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీం ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున సహాయం చేయాలని ఉన్నత విద్యామంత్రిత్వశాఖను ఆదేశించారు.

## ప్రభాకర్‌రావు మామూలోడు కాదు

కరీంనగర్ : ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మామూలోడు కాదని కేంద్ర హోంశాఖ సహాయ మం త్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కరీంనగర్ జిల్లా, చొప్పదండి ని యోజకవర్గంలో సోమవారం పర్యటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రభాకర్‌రావు మాలాంటి అనేకమంది కార్యకర్తల ఉసురుపోసుకున్నాడు' అని మండిపడ్డారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కెసిఆర్ కుటుంబంతో కౌన్సెలింగ్ తంతు పూర్తయిందని అన్నారు. పథకం ప్రకారమే లొంగిపోయి విచారణకు హాజరయ్యారని పేర్కొన్నారు. విచారణలో ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎందుకంటే సిఎం రేవంత్ రెడ్డిపైనే కాదు%ౌ% తనతోపాటు కాం గ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ట్యా ప్ చేసిన ఘనుడని అన్నారు. 'ప్రభాకర్‌రావు వల్ల అనేకమంది జీవితాలు నాశనమైనయ్..ఎన్నో కుటుంబాలు రో డ్డున పడ్డాయ్' అని అన్నారు. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు%ౌ%ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకో లేని దుస్థితిని కల్పించారన్నారు. ఎవరి ఆదేశం మేరకు ఆయన ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై సీరియస్‌గా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని, 18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో విచారణ కూడా ముందుకు సాగలేదని అన్నారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు వినిపించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌తో నాకేం సంబంధం?

హైదరాబాద్:ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంతో తనకేలాంటి సం బంధం లేదని స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు సిట్ అధికారులకు ఖరాకండిగా తేల్చిచెప్పా రు. ఇంతకాలం అమెరికాలో తలదాచుకున్న ప్రభాకర్‌రావు సోమవారం సిట్ విచారణకు హాజరయ్యారు. వెస్ట్‌జోన్ డిసిపి విజయ్ కుమార్ నేతృత్వంలో జూబ్లీహిల్స్ ఎసిపి వెంకటగిరి సహా ఐ దుగురు సభ్యుల బృందం ప్రభాకర్‌రావు ను 8 గంటలపాటు సుదీర్ఘంగా విచారించింది.ప్రభాకర్‌రావు స్టేట్‌మెంట్‌ను సిట్ బృందం వీడియో రికార్డింగ్ చేసింది. మొదటి రోజు విచారణ ముగిసిన అనంతరం ఈ నెల 11న మరోసారి విచారణ కు హాజరుకావాల్సిందిగా ప్రభాకర్‌రావును సిట్ ఆదేశించింది. ఈసారి విచారణకు వచ్చేటప్పుడు తన వెంట ల్యాప్ టాప్, మ్యాక్ బుక్‌తో పాటు అప్పట్లో ఉపయోగించిన రెండు సెల్ ఫోన్లను కూడా తీసుకరావాల్సిందిగా సిట్ సూచించింది. విచారణ సందర్భంగా ప్రభాకర్‌రావుపై సిట్ బృందం ప్రశ్నల వర్షం కురిపించినప్పటికీ ఆయన ఏమాత్రం తొణక బెణకకుండా ధీటుగా సమాధానం చెప్పినట్టు తెలిసింది. ఈ కేసులో నిందితులు తిరుపతన్న, రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావు, భుజంగరావు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారాలను ప్రభాకర్‌రావు ముందు ఉంచి సిట్ ప్రశ్నించినట్లు సమాచారం. ఫోన్‌లు ట్యాప్ చేయాలని తాను ఎవరికీ ఆదేశాలు ఇవ్వలేదని, తాను అలా ఆదేశాలు ఇచ్చినట్లు ఆధారాలు ఉంటే చూపించాల్సిందిగా ప్రభాకర్‌రావు ఎదురు ప్రశ్నించారని తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ చేయాలంటే దానికో రివ్యూ కమిటీ ఉంటుందని, ఆ కమి టీలో తాను సభ్యుడిని కాదని ప్రభాకర్‌రావు తోసిపుచ్చినట్టు సమాచారం . తాను డిసెంబర్ 4 వ తేదీ 2023 సాయంత్రం 4 గంటల కు రాజీనామా చేశానని, అదే రోజు రాత్రి 8 గంటలకు హార్డ్ డిస్కులు ధ్వంసం అయితే తనకేం సంబంధం అని ఆయనప్రశ్నించినట్టు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ రివ్యూ కమిటీ సభ్యులను ఈ కేసులో ఎందు కు ఇన్ వాల్వ్ చేయలేదో చెప్పాలని కూడా సిట్ అధికారులను ఆయన ప్రశ్నించి నట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన వెంటనే విదేశాలకు ఎందుకు వెళ్లా రు?, హార్డ్‌డిస్క్‌లను ఎవరు ధ్వంసం చేశారు?, మీ ఆదేశాలతోనే ప్రణీత్‌రావు హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేశారా?, స్పెషల్ ఆపరేషన్ టీంను ఎవరి ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు? అని సిట్ బృందం ప్రభాకర్‌రావుపై ప్రశ్నల వర్షం కురిపించినట్టు తెలిసింది. హార్డ్‌డిస్క్‌ల ధ్వంసం వెనుక కుట్ర స్పష్టంగా కనిపిస్తోందని, శ్రవణ్ రావు ప్రైవేట్ వ్యక్తి అతనికి ఎస్ఐబితో సంబంధాలేమిటి..? మీరు (ప్రభాకర్‌రావు), ప్రణీత్ రావ్, శ్రవణ్ రావు ముగ్గురూ తరచుగా ఎందుకు భేటీ అయ్యేవారు..? అని సిట్ ప్రశ్నించినప్పటికీ ప్రభాకర్‌రావు సరైన సమాధానం ఇవ్వకుండా దాటవేసే ప్రయత్నం చేసినట్టు తెలుస్తోంది.

## ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో మావోల దుశ్చర్య

మట్టుపెట్టడానికి చేసిన పన్నాగంలో ఎఎస్‌పి ఆకాష్ రావు గిర్పుంజే మరణించారు. ఈ సంఘటనలో పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం చిక్వార్‌గూడ గనిలో పొక్లయిన్ యంత్రానికి నిప్పుపెట్టిన ఘటనపై దర్యాప్తు చేయడానికి కుంట డివిజన్ ఎఎస్‌పి ఆకాష్ రావు గిర్పుంజే, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ భానుప్రతాప్ చంద్రకర్, ఇన్‌స్పెక్టర్ సోనాల్ గ్వాలాతో కలిసి కుంటా-ఎర్రబోరు రోడ్డులోని డోండ్రాకు వాహనంలో వెళ్తున్నారు ఈ సందర్భంగా మావోయిస్టులు అమర్చిన శక్తివంతమైన ఐఇడి బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో కుంట ఎఎస్‌పి ఆకాష్ రావు గిర్పుంజే, డిఎస్‌పి, సిఐలు తీవ్రంగా గాయపడ్డారు.క్షతగాత్రులను ప్రథమ చికిత్స అనంతరం హుటాహుటిన కుంట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఎఎస్‌పి ఆకాష్ రావు మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి కూడా విషమంగా ఉందని చెబుతున్నారు. 42 ఏళ్ల ఎఎస్‌పి ఆకాష్ రావు గిర్పుంజే రాయ్‌పూర్ జిల్లా నివాసి. 2013 బ్యాచ్ డైరెక్ట్ రిక్రూట్ డిఎస్‌పిగా పనిచేశారు. ఆయన 2024 నుండి కుంటాలో అదనపు పోలీసు సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నారు. మన్పూర్-మోహ్లా, సుక్మా వంటి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో సేవలందించిన ఛత్తీస్‌గఢ్ పోలీసులలో అత్యంత ధైర్యవంతులైన యోధులలో ఆయన ఒకరు. ఆకాష్ రావు గిర్పుంజే భౌతికకాయాన్ని అంత్యక్రియల కోసం ఆయన స్వగ్రామం రాయ్‌పూర్‌కు తరలించారు. ఇదిలావుండగా, పోలీసులు, భద్రతా దళాలు మావోయిస్టులను టార్గెట్ చేస్తూ నిరంతరం పెద్ద ఎత్తున ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. తాజా సంఘటన తర్వాత ఆ ప్రాంతమంతా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆంధ్ర సరిహద్దులో బందోబస్తును పెంచారు. సీనియర్ పోలీసు అధికారులు సంఘటనా స్థలాన్ని పర్యవేక్షించారు.

## దుర్గం చెరువుపై హైడ్రా నజర్

చెరువు దిగువ భాగంలో ఆక్రమణలతోపాటు.. వరద కాలువకు ఉన్న ఆటంకాలను కూడా కమిషనర్ పరిశీలించారు. దుర్గం చెరువులో ఇనార్బిట్ మాల్ వైపు మట్టి పోయడంపై విచారించారు. అక్కడ పార్కు చేసిన వాహనాలకు సంబంధించి వాకబు చేశారు. పూర్తి వివరాలు తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. దుర్గం చెరువు వరద కాలువకు ఆటంకం లేకుండా ఎంత మొత్తం నీరు విడుదల చేసినా సాఫీగా మల్కం చెరువుకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## జియోసైన్సెస్‌లో భవిష్యత్తు గమనానికి భారత్ బాటలు

### %సహజ వనరుల శాస్త్రీయ అన్వేషణలో భారత్ దీర్ఘకాలిక నిబద్ధతకు ఇదో మైలురాయి

### 'నెక్స్‌ట్ జనరేషన్ జియోఫిజిక్స్ 2025' సదస్సులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్: ఖనిజాన్వేషణలో శాస్త్ర, సుస్థిరత, సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషించే కొత్త శకంలోకి భారత్ ప్రవేశిస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. జియోసైన్సెస్‌లో భవిష్యత్తు గమనానికి భారత్ బాటలు వేస్తోందని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, పట్టణీకరణ, విపత్తుల నివారణ వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి వినూత్న సాధనాలను అందించడం ద్వారా వికసిత భారత్ లక్ష్యాలను సాధించడంలో భూభౌతికశాస్త్రం పాత్ర కీలకమని ఆయన వివరించారు. హైదరాబాద్‌లోని బండ్లగూడ- నాగోల్‌లోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ (జీఎస్ ఐటీఐటీఐ)లో 'నెక్స్‌ట్ జనరేషన్ జియోఫిజిక్స్ 2025: అన్ లాక్ ఎర్త్ హిడెన్ ట్రెజర్స్' సదస్సును కిషన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సదస్సులో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ ఐ) తన 175వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సరైన సమయంలో ఈ సదస్సును నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. సహజ వనరుల శాస్త్రీయ అన్వేషణలో భారత్ దీర్ఘకాలిక నిబద్ధతకు ఈ మైలురాయిని ఆయన ఒక నిదర్శనంగా అభివర్ణించారు. కొండచరియలు విరిగిపడడాన్ని ముందుగా సూచించే జాతీయ కేంద్రం ఏర్పాటు, విపత్తు సంసిద్ధతను మెరుగుపరచడానికి ఇటలీతో ఇటీవల అవగాహన ఒప్పందం (ఎంఓయు) సహా భారత్ సాధించిన ప్రధాన పురోగతుల్ని కిషన్ రెడ్డి వివరించారు. పర్యవేక్షణ వ్యవస్థలను విస్తరించాలని, ముందస్తు హెచ్చరికలకు సంబంధించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రపంచ విద్య, పరిశోధనల్లో పెరుగుతున్న భారత్ ప్రాబల్యాన్ని మంత్రి ప్రస్తావించారు. క్యూఎస్ వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్ 2025లో భారతీయ సంస్థల పెరుగుదల 318 శాతం ఉన్నట్టు పేర్కొన్నారు. ఐఐటీ సీట్లను రెట్టింపు చేయడం, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్)ను ఏర్పాటు చేయడం, సైన్స్ అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ఉదాహరణలుగా ఆయన పేర్కొన్నారు. నిక్షిప్త ఖనిజ వనరులను అంచనా వేయడం, భూకంప సమాచారాన్ని మరింత కచ్చితత్వంతో వివరించడం సహా మెరుగైన అన్వేషణ కోసం కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కిషన్ రెడ్డి జియో సైంటిస్టులను కోరారు.

రూ.10,300 కోట్లతో చేపట్టిన ఇండియా ఏఐ మిషన్, రూ.6,000 కోట్లతో చేపట్టిన నేషనల్ క్వాంటమ్ మిషన్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాల గురించి ఆయన ప్రముఖంగా పేర్కొన్నారు. కీలక ఖనిజాల వ్యూహాత్మక ప్రాముఖ్యతను కిషన్‌రెడ్డి వివరిస్తూ కృత్రిమ మేధ ఆధారిత, శుభ్రమైన, సమర్థవంతమైన అన్వేషణ పద్ధతుల ద్వారా లిథియం, కోబాల్ట్ వంటి కీలక ఖనిజాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడాన్ని బట్టి భారత ఆర్థిక భవిష్యత్తు ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం, విద్యాసంస్థలు , పరిశ్రమల మధ్య బలమైన భాగస్వామ్యాల కోసం సహకారం, సుస్థిరతతో పాటు నూతన ఆవిష్కరణల ఆవశ్యకతను ఆయన స్పష్టం చేశారు.

సత్యమేవ జయతే

మంగళవారం 10 జూన్ 2025

## మావోయిస్టు నేత అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు మైలారపు అడేళ్లు అలియాస్ భాస్కర్ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. భాస్కర్ మృతదేహానికి ఆయన సొంత గ్రామం బోథ్ మండలం పొచ్చర గ్రామానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా భాస్కర్ డెడ్‌బాడీకి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భాస్కర్ అంత్యక్రియల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.బోథ్ మండలంలోని పొచ్చర గ్రామానికి చెందిన మైలారపు ఆడేళ్లు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. అయితే భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక బహుజనులను పొట్టనపెట్టుకోవడం సరికాదని, వారితో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఆడేళ్లు కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొట్లాడి సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డితో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎద్దు మృత్యువాత





సత్యమేవ జయతే/హత్నూర: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎద్దు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన హత్నూర గ్రామ శివారులోగల వ్యవసాయ క్షేత్రంలో చోటు చేసుకుంది. హత్నూర గ్రామానికి చెందిన మంగలి నర్సింలు అనే రైతు తన వద్ద ఉన్న రెండు ఎడ్లను మేత కోసం తీసుకెళ్లాగా.అక్కడే ప్రమాదపు స్తంభాల కిందకు వేలాడుతున్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తీగలు తగిలి ఒక ఎద్దు మృతి చెందినట్లు బాధితుడు వాపోయాడు.గత వారం రోజుల క్రితం వడ్డీకి అప్పు తెచ్చి టేక్మాల్ పశువుల సంతలో ఒక లక్ష యాభై వేల రూపాయలు వెచ్చించి రెండు ఎడ్లను కొనుగోలు చేశానని. అందులో నుండి ఒక ఎద్దు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిందని కంటతడి పెడుతూ లోనికి గురయ్యాడు.ఒక దిక్కు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారులు ఎలాంటి భద్రత ఏర్పాట్లు చేయకపోవడం.వ్యవసాయ పొలాల వద్ద ప్రమాదకరంగా విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులతో మొరపెట్టుకున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తూ పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు గ్రామస్తులు మండిపడ్డారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

## నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయం.. సుదర్శన్ రెడ్డి అనుచరుల హెచ్చరిక



సత్యమేవ జయతే - హైదరాబాద్‌హైదరాబాద్ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి వరించకపోవడంతో.. ఆయన అనుచరులు, మద్దతుదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే లోపు సుదర్శన్ రెడ్డికి తప్పకుండా మంత్రి పదవి ఇవ్వాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. లేకపోతే నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అవుతుందని హెచ్చరించారు. ఈ క్రమంలో పార్టీ పదవులకు మూకుమ్మడి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సంతకాలతో కూడిన రాజీనామా లేఖలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు పంపారు.

## అక్రమంగా ముందస్తు అరెస్టు చేయించి అగ్రకుల పెత్తందారులకు కొమ్ము కాస్తున్న తాండూర్ డిఎస్పి పై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలి!







### నిందితులను వెంటనే అరెస్టు చేయాలి!!.

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. సోమవారం బెల్కటూర్ నిందితులను అరెస్ట్ చేయాలని తాండూర్ డీస్పీ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ప్రజా సంఘాల నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం దుర్మార్గం అని,నిందితులను వెంటనే అరెస్టు చేయాలని దళిత, ప్రజా సంఘల ఆధ్వర్యంలో తాండూర్ సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప మాట్లాడుతూ.నిందితులు మద్దూరు ప్రవీణ్,మద్దూర్ అశోక్,ఈడికి శివకుమార్, కోడంగంటే చరణ్ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి సొంత గ్రామం బెల్కటూరు దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం,దళితులు పెళ్లి చేసుకొని భారత్ నిర్వహిస్తున్న సమయంలో అగ్రకులాస్తులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమని హెచ్చరించారు.తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సొంత జిల్లాలోనె,కుల వివక్ష అంటరానితనం,దళితులపై దాడులు జరగడం సిగ్గు చేటు అని ఇప్పటికైనా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు జిల్లా కలెక్టర్ గారికి జిల్లా ఎస్పీ గారికి ఆదేశాలు జారీ చేసి నిందితులు వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము.తాండూర్ మండలం,బెల్కటూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ మే నెల 18 న వివాహం చేసుకొని అదే రోజు భారత్ ఊరేగింపు చేస్తున్న సందర్భంలో దళిత పెళ్లి కుమారుని పెండ్లి భరత్ ఊరేగింపులి అడ్డుకొని,దళితులపై దాడి చేసిన,దళిత పెళ్లి కుమారుని పెండ్లి భరత్ ఊరేగింపు అడ్డుకొని,దళితులపై దాడి చేసిన అగ్రకుల కులదూహంకారులు, పెత్తందార్లను వెంటనే అరెస్ట్ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారులి.లిదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సం౹౹ం రాలు అవుతున్న, మెరిసిపోతున్న తెలంగాణ అని రేవంత్ రెడ్డి ఇంకో వైపు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో ప్రత్యేకంగా మన గౌరవ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గడ్డం ప్రసాద్ గారు పుట్టిన సొంత గ్రామంలో దళితులు వివాహం భరత్ ఊరేగింపు చేసుకొని దురదృష్టం ఉంది.దళితులకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14 ప్రకారం,సమానత్వం,17 ప్రకారం కువివక్ష నిషేద్ధాం,21ప్రకారం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కులను అగ్రకుల పెత్తందార్లు కాలారాస్తున్న ప్రభుత్వం,పోలీస్ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డురం అన్నారు.ఘటన జరిగి 12 రోజులు గడుస్తున్నా నేటికీ ఆ గ్రామాన్ని డీఎస్పి సందర్శించక పోవడంపై అధికారులపై పలు అనుమానాలకు తావు ఇస్తుందన్నారు.ఆ గ్రామంలో దళితులకు నేటికీ దేవాలయ ప్రవేశం లేదు.ఆ గ్రామం లో కులవివక్ష,అంటరానితనందళితులపై దాడులు, దౌర్జన్యం నిరంతరం కొనసాగుతున్న ఆ దళితులు ఎన్నిసార్లు సంబందిత అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఎస్పి ఆ గ్రామాన్ని వెంటనే సందర్శించి బాధితులను పరామర్శించి దళితులను దేవాలయం ప్రవేశం కల్పించి,నిందితులను అరెస్ట్ చెయ్యాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశార.ఇప్పటికైనా తాండూర్ డిఎస్పి గారు తక్షణమే అరెస్ట్ చేయకపోతే కేవీపీస్,దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్. మహిపాల్, జిల్లా ఉపధ్యక్షులు బుస్స చందయ్య, %ంఎ,ర్%,బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కే. చంద్రయ్య, కే న్ పి ఎస్ జిల్లా కార్యదర్శి .రత్నం, రైతు సంఘం జిల్లాకార్యదర్శి సుదర్శన్, పూలె,అంబేద్కర్ సంఘం తాండూర్ టౌన్ అధ్యక్షులు రఘుపతి, కేవీపీస్ పెద్దేముల్ మండల అధ్యక్షులు రాజు,గోపాల్,వీరేశం,%ంఎ% వెల్ఫేర్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి జె. వెంకటేష్,బెల్కటూర్ గ్రామ ప్రజలు మాల, అంజిలప్ప, బి.శ్రీనివాస్, పి.మొగులయ్య,ప్రవీణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతోనే రమణారెడ్డి హత్య.. జగిత్యాల డీఎస్పీ రఘు చందర్

- మృతుడు 27 కేసుల్లో నిందితుడు
- రమణారెడ్డి హత్యలో 8 మందికి ప్రత్యక్ష ప్రమేయం
- నిందితుల్లో ఇద్దరు మైనర్లు.. మిగతా ఆరుగురు మేజర్లు
- నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : కొండగట్టులో ఈ నెల 02 వ తేదిన జరిగిన గొడవలో ఒకరిని హత్య చేసి దృష్యం సినిమా తరహాలో ఆనవాళ్లు కనిపించకుండా ఉండేందుకు పూడ్చి వేసిన అంశం బయటకి పొక్కడంతో విచారణ చేపట్టిన మల్యాల సర్కిల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితులను సైతం అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు జగిత్యాల డీఎస్పీ దురుశెట్టి రఘుచందర్ తెలిపారు.

మల్యాల పోలీస్టేషన్లో సీఐ నీలం రవితో కలసి నిందితుల వివరాలను సోమవారం పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. డీఎస్పీ రఘుచందర్ కథనం ప్రకారం.. కొండగట్టుకు చెందిన ఉప్పు రమణారెడ్డికి బండి సిద్దు అలియాస్ సిద్ధార్థ్ మధ్య గతంలో నుండి గొడవలు ఉన్నాయి. జూన్ 2న బండి సిద్ధార్థ వివాహానికి ముందు జరిగే హల్దీ వేడుక ఉన్నందున సిద్ధార్థ ఇంటికి రమణారెడ్డి వెళ్లాడు. సిద్ధార్థను, సిదార్థ స్నేహితులను సైతం చంపివేస్తానని బెదిరించాడు. ఈ క్రమంలో సిద్దార్థ, అతని స్నేహితులు చింతలకోటి వినయ్, పస్థం ఈశ్వర్లు రమణారెడ్డి తమకు ప్రతీ విషయంలో ఆధిపత్ రమణారెడ్డి అడ్డుపడుతున్నాడనే కారణంతో చంపాలని నిశ్చయించుకుంటారు.

జూన్ 2న రాత్రి పది గంటల సమయంలో బండి సిద్ధార్థ, చింతలకోటి వినయ్ కొండగట్టు దిగువన గల బస్టాండ్ వద్ద ఉన్న సమయంలో రమణారెడ్డి అక్కడి చేరుకోగా వారితో గొడవపడ్డాడు. ఈ క్రమంలోనే అక్కడికి పల్సర్ బైక్పై చేరుకున్న పాస్థం ఈశ్వర్ మరియు అతని స్నేహితులు రమణారెడ్డిని తన బండిపై బలవంతంగా కొండ పైకి వెళ్లే మెట్లదారి పక్కన గల నిర్మాణుష్య ప్రాంతానికి తీసుకువెళ్లాడు.

రమణారెడ్డి (30)ని చేతులతో తీవ్రంగా కొట్టి కిందద పడవేసి బండరాళ్లను అతనిపై వేసి హత్య చేశారు. మృతదేహం అక్కడే ఉంటే తమపై అనుమానం వస్థుందనే ఉద్దేశ్యంతో బండి సిద్ధార్థ, పాస్థం ఈశ్వర్లు వెంటనే వారి స్నేహితులైన దాసరి ఆకాష్, మంచినీళ్ల అజయ్ తో మరో ఇద్దరు మైనర్ వ్యక్తులను తీసుకుని పోవడంతో పాటు మట్టి తీసే పారను పంజాల మధును తీసుకుని రమ్మన్నారు.

ఈ క్రమంలోనే పంజాల మధును పారసు తీసుకుని వెళ్లాడు. అప్పటికే అక్కడ ఉన్న బండి సిద్ధార్థ, పాస్థం ఈశ్వర్, దాసరి ఆకాష్, అజయ్, చింతలకోటి వినయ్ తో మరో ఇద్దరు మైనర్ వ్యక్తులు మృతదేహాన్ని మెట్లదారి సమీపంలో గల ఉపాధిహామీ గుంతల వద్దకు ఈడ్చుకు వెళ్లి మృతదేహాన్ని పూడ్చి పెట్టారు. ఆ తదుపరి హత్యలో పాల్గొన్న బండి సిద్దార్థ్ జూన్ 5 వివాహం చేసుకున్నాడన్నారు.

మృతుడు రమణారెడ్డి గత ఐదు రోజులుగా కనిపించకపోవడంతో మృతుడు సోదరుడు నిరంజన్రెడ్డి తమ తమ్ముడు గూర్చి స్థానికులను వాకబు చేయడంతో కొంతమంది యువకులతో కొండగట్టులో తమ తమ్ముడుకి కొంతమంది యువకులకు గొడవ జరిగిందని తెలియడంతో మల్యాల పోలీస్ స్టేషన్ జూన్ 7న ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలోనే కేసు నమోదు చేసుకున్న పోలీసులు మల్యాల సీఐ నీలం రవి, ఎస్ఐ నరేష్ కుమార్ నేతృత్వంలో సాంకేతిక పరిజాణం ఆధారాలు సేకరించడంతో పాటూ పలువురు యువకులను గురించి విచారించగా రమణారెడ్డిని తీవ్రంగా కొట్టి చంపివేసినట్లు పాస్టం ఈశ్వర్ నేరం ఒప్పుకున్నారన్నారు.

ఈ క్రమంలోనే మల్యాల తహసీల్దార్, వైద్యబృందం నేతృత్వంలో పాతిపెట్టిన శవాన్ని వెలికి తీశారు. మృతుడు రమణారెడ్డిగా కుటుంబ సభ్యులు ధృవీకరించారన్నారు. మృతుడు రమణారెడ్డిపై పలు పోలీస్టేషన్లలో ఇప్పటి వరకు 27 కేసులలో నిందితుడని పోలీసులు పేర్కొన్నారు. రమణారెడ్డి హత్య కేసు విషయమై దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటూ నిందితులను గుర్తించడంతో పాటూ అరెస్ట్ చేశామన్నారు.

అరెస్ట్ అయిన వారిలో కొండగట్టుకు చెందిన బండి సిద్ధార్థ, పాస్టం ఈశ్వర్, దాసరి ఆకాష్, మంచినీళ్ల అజయ్, పంజాల మధు వేములవాడ మండలం మర్రిపల్లికి చెందిన చింతలకోటి వినయ్ తో పాటూ ఇతర గ్రామాలకు చెందిన ఆద్దరు మైనర్ బాలురు ఉన్నారని పోలీసులు పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన వారి నుండి పల్సర్ బైక్ తో పాటు 9 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకుని స్వీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల, కోడిమ్యాల, పెగడపల్లి ఎస్సైలు నరేష్ కుమార్, సందీప్, రవీందర్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికలో సమగ్ర విచారణ జరిపించాలి..

సీపీఐ

- ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీపీఐ నాయకుల ధర్నా
- పోలీసులతో వాగ్వివాదం.. తోపులాట, పలువురి అరెస్ట్




సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక, రాజీవ్ యువ వికాస పథకం లబ్ధిదారుల ఎంపికలో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక జరగలేదని అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కుమ్మక్కై అనర్హులను ఎంపిక చేయడం జరిగిందని ఆరోపిస్తూ సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట బైఠాయించి, సీపీఐ నాయకులు సోమవారం ధర్నా చేపట్టారు. 10 గంటలకు కార్యాలయం చేరుకొని కార్యాలయాల తలుపులు తెరవకుండా నాయకులు ముట్టడించారు. చాలా గ్రామాల్లో అర్హులైన నిరుపేదలకు ఇల్లు మంజూరు కాలేదని, కాంగ్రెస్ నాయకులు ఎంపీడీవోతో కలిసి అనర్హులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం లబ్ధిదారుల ఎంపికలో అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరగలేదన్నారు. పలు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, నాయకుల చేతివాటం జరిగిందని ఆరోపణలు ఉన్నాయన్నారు. వీటిపై గ్రామాల్లో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నాయకులతో కుమ్మకైన ఎంపీడీవో పై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సహాయ కార్యదర్శి బూడిద సదాశివ, జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, రైతు సంఘం మండల అధ్యక్షులు గోలి బాపురెడ్డి, నాయకులు జిల్లా నాయకులు యుగంధర్, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, అందే చిన్నస్వామి,మండల నాయకులు బండారీ తిరుపతి, పైడిపల్లి వెంకటేష్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

నాయకులు, పోలీసుల మధ్య తోపులాట

మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడించిన సిపిఐ నాయకులను ధర్నా విరమించాలని ఎస్సై చందబోయిన శ్రీనివాస్ నాయకులకు నచ్చ చెప్పినప్పటికీ సమేమిరా అనడంతో, అధికారుల విధులకు ఆటంకాలు కలిగిస్తున్నారని పోలీసులు ధర్నా విరమించే ప్రయత్నం చేయగా, పోలీసులకు నాయకుల మధ్య వాగ్వివాదం, తోపులాట చోటుచేసుకుంది. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో పాటు సిపిఐ నాయకులందరినీ పోలీసులు స్టేషన్ కు తరలించారు.

- ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం : పంజాల శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యదర్శి

అధికార కాంగ్రెస్ తో స్నేహపూర్వక పొత్తు ఉన్నప్పటికీ, ప్రజా సమస్యల పోరాటాలపై సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక జరగలేదని పూర్తిస్థాయిలో గ్రామాల వారిగా విచారణ జరిపించాలన్నారు. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సైతం లబ్ధిదారులతో కుమ్మక్కయ్యారని ఆరోపణలు ఉన్నాయన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎంపీడీవో పై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

సత్యమేవ జయతే



# ఉపాధ్యాయ హక్కులకోసం ఎస్టీయూ నిరంతర పోరాటం

**- ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ కీలకం**

**- ఘనంగా ఎస్టీయూ 79వ ఆవిర్భావ దినోత్సవం**




సత్యమేవ జయతే - జగిత్యాల జగిత్యాల : గత 78 ఏళ్లుగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ కీలక పాత్ర పోషించి, 79వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చారిత్రకమని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చశంకర్, బైరం హరికిరణ్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక విద్యానగర్లోని ఎస్టీయూ భవన్లో జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ ఆధ్వర్యంలో సంఘ పతాక ఆవిష్కరణ చేసి 79 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

అనంతరం జరిగిన ద్వితీయ కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ నిజాం ప్రభుత్వంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడానికి మగ్దూం మొయినుద్దీన్ ఆధ్వర్యంలో 1947 జూన్ 9న స్టేట్ టీచర్స్ యూనియన్ ఆవిర్భవించిందన్నారు. అప్పటినుండి నిరంతరం ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతూ మొదటగా పీఆర్సీ డీఏ, పెన్షన్లను సాధించి పెట్టిన సంఘం ఎస్టీయూ అని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా, అలాగే భౌతికశాస్త్రం, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ లు ప్రతీ ఉన్నత పాఠశాలలో ఉండాలని మొదటగా చెప్పి దానిని సాధించిన సంఘం ఎస్టీయు అన్నారు. ఉపాధ్యాయులకు అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయించిన ఘనత ఎస్టీయూ దేనని అన్నారు. ఈ విధంగా ఉపాధ్యాయుల హక్కులు, బాధ్యతలు సంక్షేమం, పాఠశాలల బలోపేతం కోసం కృషి చేస్తూ పేద విద్యార్థుల ఉన్నతిని ఆకాంక్షించే సంఘం స్టేట్ టీచర్స్ యూనియన్ అని, ఎస్టీయూ ముందు తరం నాయకులైన కాళోజీ, ప్రో.జయశంకర్ సార్, పూర్వ ఎమ్మెల్సీలైన వి పి రాఘవాచారి, వాణి విజయ రామారావు,శ్యాం సుందర్, రామమూర్తి అలాగే రాష్ట్ర, జిల్లా పూర్వ అధ్యక్ష కార్యదర్శుల బాటలో నడిచి సంఘ బలోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్ర కార్యదర్శులు మాట్లాడుతూ సీర్నాంచ రవీందర్, పాలెపు శివ రామకృష్ణలు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వ్యవస్థతో నేడు సంఘాలు నిర్వీర్యం అవుతున్నాయని, గత ఎమ్మెల్సీలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయ వ్యవస్థను చులకన చేస్తూ ప్రభుత్వ పెద్దలు మాట్లాడడం భావితరానికి గొడ్డలి పెట్టు అని అన్నారు. ఆర్థికేతర అంశాలైన 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని, పెండింగ్ డీఏలను మంజూరు చేసి వెంటనే మంచి పిఆర్సి ప్రకటించాలని, వెంటనే ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని, పాఠ్యపుస్తకాల కరికులం మార్చాల్సిన అవసరం ఉందని వారు ద్వితీయ కార్యవర్గ సమావేశంలో సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు బండి శ్రీనివాస్, మేకల ప్రవీణ్, సిరిపురం రాజేష్, ఊరడి ప్రభాకర్, ఏగ్యారపు వెంకటేష్, గుండెల నరేష్, విద్యామణి కృష్ణ, గుర్రం తిరుపతిరెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా మగ్దూం మొయినుద్దీన్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, జిల్లాలో ఎస్టియు సీనియర్ నాయకులు రిటైర్డ్ హెడ్మాస్టర్ కన్నోజు ఈశ్వరయ్యను శాలువాతో సన్మానించారు.

## సీకేఎం హాస్పిటల్‌ను సందర్శించిన కలెక్టర్.. డైట్ నిర్వహణ తీరుపై ఆగ్రహం







సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : వరంగల్ సీకేఎం హాస్పిటల్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద సందర్శించారు. సోమవారం హాస్పిటల్ నిర్వహిస్తున్న పలు పనులను ఆమె పరిశీలించారు. ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ నిర్మాణ పనులను, శానిటేషన్ నిర్వహణ పనులను త్వరగా పూర్తి చేయాలని వైద్యాధికారులు ఆదేశించారు. అనంతరం ఆపరేషన్ థియేటరు, ఐసీయూ విభాగాలను పరిశీలించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మహిళలకు అందిస్తున్న డైట్ తీరుపై కలెక్టర్ సత్య శారద తీవ్రంగా మండిపడ్డారు. అసలు డైటీషియన్, వైద్యుల సూచనలు లేకుండా ఇష్టారీతిన భోజనం అందించడం పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

డైట్ నిర్వహణకు సంబంధించిన పూర్తి సమాచారం తో సాయంత్రం కలెక్టరేట్ కి రావాలని అధికారులను ఆదేశించారు. నవజాత శిశువుల వార్డు ను పరిశీలించి పిల్లల సంఖ్య, అందుతున్న సేవల వివరాల రికార్డు లను పరిశీలించారు. పారామెడికల్ టెస్టుల కోసం ప్రైవేట్ సెంటర్స్ ను ఆశ్రయించకుండా, వెంటనే పారా మెడికల్ టెస్టులు కొనసాగేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా స్వశక్తి క్యాంటీన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సీకేఎం హాస్పిటల్ ఆర్. ఎం. ఓ డా. మురళి, వైద్యాధికారులు, వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులు ఆయుధాలు వదిలి శాంతిని నెలకొల్పాలి : ఏబీవీపీ కారదర్శి వంశీ గౌడ్



సత్యమేవ జయతే - మహబూబానగర్ మహబూబానగర్ : మావోయిస్టులు ఆయుధాలను వదిలి శాంతిని నెలకొల్పాలని ఏబీవీపీ కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ కోరారు. సోమవారం ఏబీవీపీ కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టులు ఆయుధాలను వదిలి జన ప్రవంతిలో కలవాలని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో హింస ద్వారా దేనిని సాధించలేరని , ఇప్పటివరకు మావోయిజం పేరుతో నక్సలైట్లు సాధించింది శూన్యమని పేర్కొన్నారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన ప్రవంతిలో కలవాలని పేర్కొన్నారు. కొంత మంది వ్యక్తులు యూనివర్సిటీలో చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారికి లేనిపోని మాటలు చెబుతూ అడవుల్లోకి వెళ్లేటట్టు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. మావోయిజం ఉన్న చోట అభివృద్ధి చేపట్టలేని పరిస్థితులు అనేకంగా ఉన్నాయని తెలిపారు. నక్సలైట్ల ఉనికి ప్రమాదంలో పడే పరిస్థితి వచ్చినప్పుడే నక్సలైట్లు శాంతి చర్చాల పేరుతో ప్రభుత్వానికి రాయబారాలు పంపిస్తున్నారని ఆరోపించారు. కగార్ ఆపరేషన్ చేపట్టక ముందు శాంతి చర్చల మాట ఎందుకు మాట్లాడలేకపోయారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి..




సత్యమేవ జయతే - మహబూబానగర్ మహబూబానగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీమ్, మండల కార్యదర్శి కే మల్లేష్, జిల్లా నాయకులు కనక రాయుడు డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతు లేకుండా వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ. 12,000 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు ఇవ్వాల్సిన రూ. 18 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బకాయి డబ్బులను ప్రతికూలి అకౌంట్‌లో జమ చేయాలని, గ్రామ సభలు నిర్వహించి వ్యవసాయ కూలీలను గుర్తించి వారికి ప్రత్యేకంగా ఐడి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు ఎకరాల లోపు భూమి కలిగిన సన్నా, చిన్న కారు రైతులు ఏడాది పొడుగునా వ్యవసాయ కూలీగానే బతుకుతున్నారని, వీరందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అన్ని రకాల జబ్బులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. వ్యవసాయ రంగంలో 60 శాతం వ్యవసాయ పనులన్నీ కూలీల మీదనే ఆధారపడి నడుస్తున్నాయని, తెలంగాణలో 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకు బ్రతకడానికి నెలకు కనీసం రూ. 26 వేల నుండి రూ. 29 వేలు అవసరం అవుతున్నాయని దీని ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు సమగ్రమైన చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి చెన్నప్ప ఆధ్వర్యంలో తాసిల్దార్ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకట్ రెడ్డి, కే.లింగప్ప టీ ఎల్లప్ప, తిప్పయ్య, అమీన్‌పూర్ శంకరప్ప, రాజు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి.. కోటిగిరిలో ఆందోళన



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను పూర్తి గా సీఎం రేవంత్ రెడ్డి విస్మరించారని.. వద్దురా నాయన ఈ కాంగ్రెస్ పాలన అని పలువురు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగిరి బీజేపీ మండల అధ్యక్షుడు ఏముల నవీన్ మాట్లాడుతూ రైతులకు ఇస్తామన్న బోనస్ వెంటనే చెల్లించాలని, రెండు లక్షల పైన ఉన్న రుణం మాపీ చేయాలని డిమాండ్ చేశారు.కౌలు రైతుకు రైతు భరోసా చెల్లించాలని కోరారు. వానాకాలం సీజన్ ప్రారంభం అయినా కూడా ఇంత వరకు రైతు భరోసా ఇవ్వలేదని మండి పడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు మామిడి శ్రీనివాస్, మామిడి సతీష్, సాయి, నాగేలి శ్రీనివాస్, హౌగి రావు దేశాయ్, శ్యామల, జగదీష్ దావులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి.. కోటిగిరిలో ఆందోళన



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను పూర్తి గా సీఎం రేవంత్ రెడ్డి విస్మరించారని.. వద్దురా నాయన ఈ కాంగ్రెస్ పాలన అని పలువురు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగిరి బీజేపీ మండల అధ్యక్షుడు ఏముల నవీన్ మాట్లాడుతూ రైతులకు ఇస్తామన్న బోనస్ వెంటనే చెల్లించాలని, రెండు లక్షల పైన ఉన్న రుణం మాపీ చేయాలని డిమాండ్ చేశారు.

కౌలు రైతుకు రైతు భరోసా చెల్లించాలని కోరారు. వానాకాలం సీజన్ ప్రారంభం అయినా కూడా ఇంత వరకు రైతు భరోసా ఇవ్వలేదని మండి పడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు మామిడి శ్రీనివాస్, మామిడి సతీష్, సాయి, నాగేలి శ్రీనివాస్, హౌగి రావు దేశాయ్, శ్యామల, జగదీష్ దావులయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీకేఎం హాస్పిటల్‌ను సందర్శించిన కలెక్టర్.. డైట్ నిర్వహణ తీరుపై ఆగ్రహం



సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : వరంగల్ సీకేఎం హాస్పిటల్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద సందర్శించారు. సోమవారం హాస్పిటల్ నిర్వహిస్తున్న పలు పనులను ఆమె పరిశీలించారు. ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ నిర్మాణ పనులను, శానిటేషన్ నిర్వహణ పనులను త్వరగా పూర్తి చేయాలని వైద్యాధికారులు ఆదేశించారు. అనంతరం ఆపరేషన్ థియేటరు, ఐసీయూ విభాగాలను పరిశీలించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మహిళలకు అందిస్తున్న డైట్ తీరుపై కలెక్టర్ సత్య శారద తీవ్రంగా మండిపడ్డారు. అసలు డైటీషియన్, వైద్యుల సూచనలు లేకుండా ఇష్టారీతిన భోజనం అందించడం పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

డైట్ నిర్వహణకు సంబంధించిన పూర్తి సమాచారం తో సాయంత్రం కలెక్టరేట్ కి రావాలని అధికారులను ఆదేశించారు. నవజాత శిశువుల వార్డు ను పరిశీలించి పిల్లల సంఖ్య, అందుతున్న సేవల వివరాల రికార్డు లను పరిశీలించారు. పారామెడికల్ టెస్టుల కోసం ప్రైవేట్ సెంటర్స్ ను ఆశ్రయించకుండా, వెంటనే పారా మెడికల్ టెస్టులు కొనసాగేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా స్వశక్తి క్యాంటీన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సీకేఎం హాస్పిటల్ ఆర్. ఎం. ఓ డా. మురళి, వైద్యాధికారులు, వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి : గుండగోని సతీశ్‌గౌడ్




సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని టీపీఎస్‌డీఎఫ్ జిల్లా సెకటరీ గుండగోని సతీశ్ గౌడ్ అన్నారు. రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల జేఏసీ కార్యాచరణలో భాగంగా సోమవారం గురంపోడు మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పి.మంజులకు 15 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శిలతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సతీశ్ గౌడ్ మాట్లాడుతూ.. గత 16 నెలల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి గ్రాంట్ రాకున్నా కూడా పంచాయతీ కార్యదర్శులు తమ జీతాల నుండి ఖర్చు చేస్తూ పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా తమ జీతం నుండి ఖర్చు పెట్టుకోరన్నారు. డబ్బులు పెట్టలేక కార్యదర్శులు అప్పులపాలు అవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైన పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకుని పెండింగ్ బిల్లులు చెల్లించి, గ్రాంట్ విడుదల చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారించకపోతే సమస్త పంచాయతీ కార్యదర్శిలు కూడా సామూహిక సెలవులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు సీహెచ్. నాగరాజు, ఎన్. సైదులు, ఎన్. జగదీశ్, పి. ప్రశాంత్ పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలను పెంచాలి

## డీఈవో రాజేందర్



సత్యమేవ జయతే – వరంగల్ వరంగల్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలను పెంచాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాధికారి రాజేందర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆయా ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి బడిబాట కార్యక్రమం పై దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వసతులు, సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు క్షుణ్ణంగా వివరించి బడేటి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ప్రోత్సహించాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ అందజేస్తున్నారని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు బాధ్యతగా వ్యవహరించి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన మహాదేవపూర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అభిరామ్, బాలుర పాఠశాలలో వైష్ణవి, సూరారంలో అభినేశ్వర్, అంబటిపల్లి,కాళేశ్వరం, ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. మున్ముందు చదువుల్లో మరింత రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం బండం రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్ బిల్లులు చెల్లించాలని వంట కార్మికుల ధర్నా




సత్యమేవ జయతే – ములుగు ములుగు : పాఠశాల వంట కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభానికి రెండు రోజులే సమయం ఉంది. కానీ వంట కార్మికులకు గత సంవత్సరం వంట బిల్లులు, వేతనాలు, కోడి గుడ్ల బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయి. అలాగే 2023 అక్టోబరు నెల నుండి అల్పాహారం బిల్లులు కూడా పెండింగ్ లోనే ఉన్నాయని తెలిపారు.ఇప్పటికే చాలీ చాలని జీతాలతో పని చేస్తున్న వంట సిబ్బందికి పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందిగా మారిందన్నారు. అలాగే రాగి జావ తయారు చేయడానికి అదనంగా ఖర్చు అవుతున్నది.రాగి జావ తయారీ కోసం ప్రభుత్వం ప్రతి విద్యార్థికి రెండు రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రూ 10 వేల వేతనం వెంటనే చెల్లించాలన్నారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ముత్యాల రాజు, సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ, పోరెడ్డి ప్రమీల, గడ్డం భారతి, లక్ష్మి,పి సమ్మక్క, జమున, సుశీల, విజయ, చెంచులక్ష్మి, రమణ, వెంకటలక్ష్మి, రాజ్యలక్ష్మి, రాజకుమారి, పద్మ, షఫియా, జానకి,జే లక్ష్మి,యం సరోజన, సుమతి, నర్సమ్మ, తులసి, కుమారి, వెంకటరమణ, రమాదేవి, ఫైమా, లావణ్య, నాగమణి, భవాని, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

## క్యాబినెట్‌లో వాకిటి శ్రీహరి.. మరికల్‌లో

## కాంగ్రెస్ నాయకుల సంబురాలు



సత్యమేవ జయతే – నారాయణపేట నారాయణపేట : మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల మరికల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తాలో బాణాసంచా కాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా అభివృద్ధిపథంలో ముందుకెళ్తుందన్నారు. మరికల్ మండల అభివృద్ధికి మంత్రి శ్రీహరి తోడ్పాటు అందిస్తారని పేర్కొన్నారు.నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి సహకారంతో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వీరన్న, పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, నాయకులు సూర్య ప్రకాష్, పి. రామకృష్ణ, రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్, గుప చెన్నయ్య, గుప నర్సింలు, జంగిడి రవి, జంగిడి ఆంజనేయులు, తిరుమలయ్య, టైసన్, ఆనంద్ కుమార్, గోవర్ధన్, ఎర్గట్ పల్లి తిరుపతయ్య, గొల్ల రాజు, ఆంజనేయ రెడ్డి, నాగరాజు, పెంట మీద రఘు, కుమ్మరి చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో విద్యార్థుల బస్ పాస్

### ఛార్జీలు పెంచడం సిగ్గుమాలిన చర్య..

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్‌కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభ్యాసం మేనిఫెస్టో బోకస్ తెలంగాణలో విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాడిస్ట్ చర్యలు మానుకోవాలి ప్రస్తుతం 1150 ఉన్న ఆర్డినరీ బస్సు రేట్లు 1400కు పెంచడం 1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600లకు పెంచడం 1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అన్నారు .ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటి విద్యార్థులకు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంవిద్యా భరోసా కార్డు ఐదు లక్షలు ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యంప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని మాట తప్పిన కాంగ్రెస్ అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలుఇంటర్ పాస్ అయిన వారికి 25000 డిగ్రీలు పాస్ 2500 పోస్ట్ గ్రాడ్యుయేట్ ₹1,50,000 వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి పంగనామాలు పెట్టిన కాంగ్రెస్ అన్నారు

## క్యాబినెట్‌లో వాకిటి శ్రీహరి..

## మరికల్‌లో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



సత్యమేవ జయతే – నారాయణపేట నారాయణపేట : మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల మరికల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తాలో బాణాసంచా కాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా అభివృద్ధిపథంలో ముందుకెళ్తుందన్నారు. మరికల్ మండల అభివృద్ధికి మంత్రి శ్రీహరి తోడ్పాటు అందిస్తారని పేర్కొన్నారు.
నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి సహకారంతో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వీరన్న, పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, నాయకులు సూర్య ప్రకాష్, పి. రామకృష్ణ, రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్, గుప చెన్నయ్య, గుప నర్సింలు, జంగిడి రవి, జంగిడి ఆంజనేయులు, తిరుమలయ్య, టైసన్, ఆనంద్ కుమార్, గోవర్ధన్, ఎర్గట్ పల్లి తిరుపతయ్య, గొల్ల రాజు, ఆంజనేయ రెడ్డి, నాగరాజు, పెంట మీద రఘు, కుమ్మరి చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య : ఏసీపీ మధుసూధన్ రెడ్డి





సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తున్నదని ఏసీపీ పి.మధుసూధన్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బడుగు రామస్వామి, కమలమ్మ, పాలకూర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జ్ఞాన దీప్తి పురస్కారాలను అందజేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలో ఉన్న సౌకర్యాలను అనుకూలంగా మలుచుకుని విద్యార్థులు ఎదుగాలన్నారు.

చిన్నతనం నుంచే చదువులపై ఏకాగ్రత సాధించాలన్నారు. తద్వారా భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకోసం ప్రతిఒక్కరూ సమున్నత వ్యక్తిత్వం, సౌశీల్యంను పెంపొందించుకోవాలన్నారు. అంతేకాకుండా మొబైల్ ఫోన్ల వాడకం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీరాములు, పాలకూర్ల మురళీ గౌడ్, దబ్బేటి శేఖర్, అక్షయ, పోలోజు రాజు, వెంకటాచారి పాల్గొన్నారు.

## రైతులు నూతన వ్యవసాయ విధానంపై దృష్టి సారించాలి : డాక్టర్ గోబీనాథ్




సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : రైతులు నూతన వ్యవసాయ విధానంపై దృష్టి సాధించాలని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ గోబీనాథ్, కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ అన్నారు. సోమవారం వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు రాపిడ్ మినీ సాయిల్ టెస్ట్ కిట్ ద్వారా మట్టిని పరీక్షించి పోషక లభ్యతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. రసాయన ఎరువులపై ఖర్చు తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపునకు రైతులు మళ్లాలన్నారు. పంట మార్పిడి అవశ్యకతను వివరించి, వేసవి దుక్కులు వల్ల కలిగే లాభాలు, సమగ్ర వ్యవసాయ విధానాల ద్వారా పొందే అధిక దిగుబడులను వివరించారు.

కేవీకే నందు లభించే వివిధ కూరగాయలు, పండ్ల మొక్కల గురించి వివరించారు. వివిధ రకాల జీవన ఎరువులు వాడటం వల్ల ఉపయోగాలను తెలిపారు. ఎరువుల సమతుల్య వాడకం, చెరువు మట్టి తోలకం ఉపయోగాలు, పచ్చిరొట్టల పంట ఆవశ్యకత, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వివిధ పంటల్లో విత్తనోత్పత్తిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రధానంగా వరి, పత్తి విత్తన ఎంపికలో మెళకువలు, కొనుగోలు సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. వరి సాగులో వెదజల్లే పద్ధతి ద్వారా పెట్టుబడిని తగ్గించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ డి.వెంకటేశ్వర్లు, ఏఈఓలు ప్రియాంక, శైలజ, మానస, వెంకట్ రెడ్డి, రైతులు వెంకన్న, నరసింహ రెడ్డి, విష్ణువర్ధన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి: షాబాద్ ఎంఈవో



సత్యమేవ జయతే – షాబాద్

షాబాద్ : విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి షాబాద్ మండలంలోని బొబ్బిలిగామ గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇంటింటి సర్వేలో ఉపాధ్యాయులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. ప్రభుత్వ బడులలో పాఠాలు బోధించే ఉపాధ్యాయులు ఉన్నత విద్యావంతులై, పోటీ పరీక్షలలో నెగ్గిన నిష్ణాతులైన వాళ్లే బోధిస్తారని, విద్యార్థుల చదువు విషయంలో ఉపాధ్యాయులు బాధ్యతగా ఉంటారని తెలిపారు. తమ పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులను ఏమైనా సందేహాలు ఉంటే అడగవచ్చని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియం బోధిస్తున్నారని, ఉచిత పుస్తకాలు, రెండు జతల యూనిఫాం, నాణ్యమైన మధ్యాహ్న భోజన వంటి సదుపాయాలతో ఎ-వన్ టెక్నాలజీతో కూడిన కంప్యూటర్ విద్యను కూడా ప్రభుత్వం పేద విద్యార్థులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడులకు విద్యార్థులను పంపించాలని సూచించారు. అనంతరం ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న 12 మంది విద్యార్థులను స్థానిక ప్రాథమిక పాఠశాలలో అడ్మిషన్ చేసినట్లు చెప్పారు.

– హైతాబాద్ లో..

ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం షాబాద్ మండలంలోని హైతాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత తో కలిసి బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని సూచించారు.

## బ్యాంక్ అధికారుల తీరుపై వినియోగదారుల ఆగ్రహం

సత్యమేవ జయతే – బంట్వారం బంట్వారం : బ్యాంక్ అధికారుల తీరుపై వినియోగదారులు, రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తొర్మామిడి గ్రామంలోని యూనియన్ బ్యాంక్ అధికారులు సమయపాలన పాటించకపోవడంతో తాము తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని వినియోగదారులు మహిపాల్ రెడ్డి, నర్సింలు తదితరులు మండిపడుతున్నారు. సోమవారం మధ్యాహ్నం సమయంలో బ్యాంకుకు తాళం వేసి వినియోగదారులను బయటకు పంపి భోజనాలకు ఉపక్రమించారు. అసలే వర్షాకాలం కావడంతో బయట చినుకులు పడుతున్న వినియోగదారులు నిలబడేందుకు ఎలాంటి సౌకర్యాలు లేకున్నా వారిని బ్యాంకులోనికి రానివ్వకుండా తాళం వేశారు.దీంతో బ్యాంకు లావాదేవీలు చేసుకోవడానికి వచ్చిన తాము గంటల తరబడి బయట వేచి ఉండాలా అని ప్రశ్నించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు తాళం వేయడంతో వినియోగ దారులంతా రోడ్డుపైనే నిలబడాల్సి వచ్చింది. బ్యాంక్ అధికారులు వినియోదారుల పట్ల ఇలా వ్యవహరించడం సరికాదన్నారు. బ్యాంకులో కూర్చోవడానికి చోటు ఇవ్వకుండా బయటికి గెంటి వేయడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు. దీనిపై బ్యాక్ పై స్థాయి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# లక్ష్యం చేరని ధాన్యం కొనుగోళ్లు..

# ఇప్పటివరకు కొన్నది 3.10 లక్షల మెట్రిక్ టన్నులే



సత్యమేవ జయతే – మెదక్ మెదక్ : ఈ యాసంగి సీజన్‌లో ధాన్యం సేకరణకు 498 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 418 కేంద్రాల ద్వారా 2,49,213 మెట్రిక్ టన్నుల దొడ్డురకం ధాన్యాన్ని సేకరించగా, 80 కేంద్రాల ద్వారా 59,934 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. మొత్తం రూ.717 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించగా రైతులకు రూ.600 కోట్లు చెల్లించారు. సన్నధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున 14,290 మంది రైతులకు రూ.29.97 కోట్ల బోనస్ చెల్లించారు. ఇప్పటి వరకు అన్ని కేంద్రాల్లో సేకరణ ముగియగా 75,371 మంది రైతులు తమ ధాన్యాన్ని విక్రయించారు. ఈ సీజన్‌లో మే నెలలో కురిసిన అకాల వర్షాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని మండలాల్లోని సెంటర్ల వద్ద ధాన్యం మొలకలు వచ్చాయి. దీంతో రైతులు చేసేదేమీలేక ధాన్యం కొనుగోళ్లు కేంద్రాల్లోనే వడ్లను ఆరబెట్టి తూకం వేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు కనీసం టార్ఫాలిన్లు అందుబాటులో ఉంచలేదని పలువురు రైతులు ఆరోపించారు.

– రూ.47.30 కోట్లు బాకీ..

మెదక్ జిల్లాలో 498 కొనుగోలు కేంద్రాల ద్వారా 3.18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం టార్గెట్ కాగా, 3.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాం సేకరించారు. ఇంకా 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉంది. అయితే మొత్తం రూ.648.90 కోట్లు రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు రూ.600 కోట్లు మాత్రమే చెల్లించారు. మిగతా రూ.47.30 కోట్లు బాకీ పడ్డారు. ఇదిలావుండగా 14,290 మంది రైతుల నుంచి సన్నధాన్యాన్ని కొనుగోలు చేశారు. మొత్తం 59,934 మెట్రిక్ టన్నుల సన్నధాన్యం సేకరించారు. ఇందుకు గాను రూ.29.97 కోట్లు బోనస్ చెల్లించారు.

– వానాకాలం సీజన్ ప్రారంభం..

ఓ వైపు వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. జూన్ నెల ప్రారంభంలోనే రైతులు దుక్కులు దున్ని తుకాలు పోస్తుంటారు. ఈ సారి ముందుగానే రుతు పవనాలు రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీంతో విత్తనాలను కొనుగోలు చేసి దుక్కులు సిద్ధం చేస్తున్నారు. అయితే మెదక్ జిల్లాలోని కొన్ని మండలాల్లో ఇప్పటికే విత్తనాలను విత్తారు. ఇదిలావుండగా యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం ఏర్పడడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో మరో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉంది. అంతేకాదు రూ.47.30 కోట్ల డబ్బులు రైతులకు చెల్లించాల్సి ఉంటుంది.

– ఇప్పటికే 3.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాం..

మెదక్ జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో 3.18 లక్షల మెట్రిక్ టన్నులు టార్గెట్ కాగా, ఇప్పటి వరకు 3.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని మెదక్ సివిల్ సప్లయ్ డీఎం జగదీశ్వర్ అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం సేకరణలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నాం. అయినా కొనుగోళ్లు వేగంగా పూర్తి చేశాం. ఇప్పటికే రూ.600 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. మరో రూ.47.30 కోట్లు రావాల్సి ఉందని చెప్పారు.

## మాగంటి గోపీనాథ్ మృతి చాలా బాధాకరం : ఎమ్మెల్యే తలసాని



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చాలా బాధాకరం అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం మాదాపూర్‌లోని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ నివాసానికి మాజీ హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి వెళ్ళి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోపీనాథ్ సతీమణి, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. 1992 నుండి మాగంటి గోపీనాథ్, తాను ఒక సోదరుడిగా, మంచి మిత్రులుగా కలిసి రాజకీయాలలో ఉన్నామని గుర్తు చేసుకున్నారు. గత నెల 26వ తేదీన తాను కుటుంబ సభ్యులతో కలిసి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్ళామని, వెళ్ళే ముందు కూడా తాము కలుసుకున్నామని వివరించారు. ఇంతలోనే ఇలా జరిగిందని పేర్కొన్నారు. గోపీనాథ్ మృతివార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని చెప్పారు. భౌతికంగా గోపీనాథ్ దూరమైనప్పటికీ మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు కూడా ధైర్యంగా ఉండాలని కోరారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ వెంట మలక్‌పేట నియోజకవర్గ ఇంచార్జి ఆజాం, అమీర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు నామన సంతోష్ కుమార్, అశోక్ యాదవ్, శ్రీహరి, ఆరీఫ్, హరిసింగ్, నారాయణ రాజు తదితరులు ఉన్నారు.

మాగంటి గోపీనాథ్ మృతి చాలా బాధాకరం : ఎమ్మెల్యే తలసాని
సత్యమేవ జయతే – హైదరాబాద్
హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చాలా బాధాకరం అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం మాదాపూర్‌లోని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ నివాసానికి మాజీ హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి వెళ్ళి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోపీనాథ్ సతీమణి, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. 1992 నుండి మాగంటి గోపీనాథ్, తాను ఒక సోదరుడిగా, మంచి మిత్రులుగా కలిసి రాజకీయాలలో ఉన్నామని గుర్తు చేసుకున్నారు. గత నెల 26వ తేదీన తాను కుటుంబ సభ్యులతో కలిసి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్ళామని, వెళ్ళే ముందు కూడా తాము కలుసుకున్నామని వివరించారు. ఇంతలోనే ఇలా జరిగిందని పేర్కొన్నారు. గోపీనాథ్ మృతివార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని చెప్పారు. భౌతికంగా గోపీనాథ్ దూరమైనప్పటికీ మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు కూడా ధైర్యంగా ఉండాలని కోరారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ వెంట మలక్‌పేట నియోజకవర్గ ఇంచార్జి ఆజాం, అమీర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు నామన సంతోష్ కుమార్, అశోక్ యాదవ్, శ్రీహరి, ఆరీఫ్, హరిసింగ్, నారాయణ రాజు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా అధికారులు చూడాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్



సత్యమేవ జయతే – వికారాబాద్ వికారాబాద్ : ప్రభుత్వం ప్రవేశపెట్టినఅభివృద్ధి, సంక్షేమపథకాలు ప్రజలకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా ఆదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్రతో కలసి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు.

మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, బడిబాట, ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ పై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని, అదేవిధంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లను గ్రౌండింగ్ చేసి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణిలో (84) దరఖాస్తులు రాగా రెవెన్యూ సమస్యలతో పాటు వ్యవసాయ, భూముల సర్వే, పెన్షన్లు, ఆర్టీసీ, ఇండ్ల, రేషన్ కార్డు లు మంజూరి తదితర అంశాలపై విజ్ఞప్తులు వచ్చాయి.

## బస్‌పాస్ ఛార్జీలు పెంచిన ఆర్టీసీ.. నేటి నుంచే అమల్లోకి

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రకాల బస్‌పాస్ ఛార్జీలు పెరిగాయి. సాధారణ ప్రజలతో పాటు స్టూడెంట్ బస్ పాస్ ధరలను పెంచింది టీజీఎస్ ఆర్టీసీ. పెంచిన బస్ పాస్ ధరలు నేటి నుంచి అమల్లోకి రానున్నాయి. 20 శాతానికి పైగా బస్ పాస్ రేట్లు పెరిగాయి. రూ. 1150 ఉన్న ఆర్డినరీ పాస్ ధర రూ. 1400కు పెంపు, రూ. 1300 ఉన్న మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్ రూ. 1600, రూ. 1450 ఉన్న మెట్రో డీలక్స్ పాస్ రూ. 1800కు పెంచారు. గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ పాస్ ధరలను పెంచారు. సాధారణ ఛార్జీలతో పాటు బస్ పాస్ ఛార్జీలను పెంచడంతో ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పురుష ప్రయాణికులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. మహిళలకు ఫ్రీ జర్నీ సౌకర్యం కల్పించి, మగాళ్లపై ఛార్జీల బాదుడు ఏంటని ప్రశ్నిస్తున్నారు. రేవంత్ సర్కార్‌కు నూకలు చెల్లినట్లే అని ప్రయాణికులు మండిపడుతున్నారు.

సాధారణ ఛార్జీలతో పాటు బస్ పాస్ ఛార్జీలను పెంచడంతో ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పురుష ప్రయాణికులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. మహిళలకు ఫ్రీ జర్నీ సౌకర్యం కల్పించి, మగాళ్లపై ఛార్జీల బాదుడు ఏంటని ప్రశ్నిస్తున్నారు. రేవంత్ సర్కార్‌కు నూకలు చెల్లినట్లే అని ప్రయాణికులు మండిపడుతున్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి : గుండగోని సతీశ్‌గౌడ్



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని టీపీఎస్‌డీఎఫ్ జిల్లా సెక్రటరీ గుండగోని సతీశ్ గౌడ్ అన్నారు. రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల జేఏసీ కార్యాచరణలో భాగంగా సోమవారం గుర్రంపోడు మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పి.మంజులకు 15 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శిలతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సతీశ్ గౌడ్ మాట్లాడుతూ.. గత 16 నెలల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి గ్రాంట్ రాకున్నా కూడా పంచాయతీ కార్యదర్శులు తమ జీతాల నుండి ఖర్చు చేస్తూ పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా తమ జీతం నుండి ఖర్చు పెట్టుకోరన్నారు. డబ్బులు పెట్టలేక కార్యదర్శులు అప్పులపాలు అవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైన పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్యం పట్టించుకుని పెండింగ్ బిల్లులు చెల్లించి, గ్రాంట్ విడుదల చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారించకపోతే సమస్త పంచాయతీ కార్యదర్శిలు కూడా సామూహిక సెలవులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు సీహెచ్. నాగరాజు, ఎన్.సైదులు, ఎన్.జగదీశ్, పి.ప్రశాంత్ పాల్గొన్నారు.

## 'ప్రయాణికులకు అనుకూలంగా రైళ్ల రాకపోకలు సాగించాలి'




సత్యమేవ జయతే – రంగారెడ్డి రంగారెడ్డి : తుంగభద్ర ఎక్స్ ప్రెస్‌ను కాచిగూడ నుండి కాకుండా మేడ్చల్ నుండి ప్రారంభిస్తే బొల్లారం, మల్కాజిగిరి ప్రాంత వాసులకు ఉపయోగపడుతుందని సబర్బన్ ట్రైన్ అండ్ బస్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నూర్, భరద్వాజ్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి తెలిపారు.

తుంగభద్ర ఎక్స్ ప్రెస్‌ను కాచిగూడ నుండి కాకుండా మేడ్చల్ నుండి ప్రారంభిస్తే బొల్లారం, మల్కాజిగిరి ప్రాంత వాసులకు ఉపయోగపడుతుందని, విశాఖ–మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్‌ను అటు కర్నూల్ వరకు కానీ లేదా రాయచూరు మీదుగా మంత్రాలయం వరకు పొడిగిస్తే శ్రీ రాఘవేంద్ర స్వామి భక్తులకు సౌకర్యంగా ఉంటుందని, మల్కాజిగిరి స్టేషన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలపాలని కొరారు.

కృష్ణ ఎక్స్‌ప్రెస్‌ను ఆర్‌కే నగర్‌లో నిలపాలని, చర్లపల్లి నుండి పలు దిక్కుల ఎంఎంటీఎస్ రైళ్లు నడిపేలా చూడాలని కోరారు. సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ద్వారా రైల్వే బోర్డు అనుమతులు పొందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ డివిజన్ అభివృద్ధికి తోడ్పడిన భారత ప్రభుత్వ, రైల్వే మంత్రిత్వ శాఖ సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఈ సందర్భంగా నగర ప్రయాణికుల తరుపున జెడ్‌ఆర్ యూసీసీ మెంబర్ నూర్ అభినందనలు తెలిపారు.

## అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి: పటాన్‌చెరు ఎమ్మెల్యే



సత్యమేవ జయతే – పటాన్‌చెరు పటాన్‌చెరు : అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. గుమ్మడిదల మండలం, మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి వీరభద్రస్వామి దేవాలయం నుంచి గుమ్మడిదల వరకు రూ.2.90 కోట్ల నిధుల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు, అన్నారం నుంచి ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ వరకు రూ.1.10 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు, కొత్తపల్లి నుంచి నాగిరెడ్డి గూడ మీదుగా శివాయిగూడ వరకు రూ.1.80 కోట్ల నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డుకు, గుమ్మడిదల నుంచి నాగిరెడ్డిగూడ మీదుగా కొత్తపల్లి వరకు రూ.2.05 కోట్ల నిధులతో బీటీ రోడ్డు పనులకు, రామిరెడ్డి బావి నుంచి కానుకుంట వయా వీరారెడ్డిపల్లి–మొల్లగూడ వరకు రూ.2.40 కోట్ల నిధుల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్సీ అంజిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం జాతీయ రహదారి నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు రూ.45 లక్షల నిధుల వ్యయంత నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు.

అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వంతో చర్చించి పెద్ద ఎత్తున నిధులు కేటాయించామన్నారు. ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు అయినప్పుడే సత్ఫలితాలు వస్తాయని చెప్పారు. రహదారుల నిర్మాణంలో నాణ్యతలోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులకు సూచించారు. నిర్దేశించిన గడువలోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఆత్మకమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ డీ సురేశ్, షేక్‌హుస్సేన్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీప్రజాప్రతినిధులు విజయభాస్కర్‌రెడ్డి, వీరారెడ్డి,పుట్ట నర్సింగ్‌రావు, కావలి ఐలయ్య, మహ్మద్‌హుస్సేన్, నాగేందర్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నబోయిన వేణు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ అభివృద్ధే మా లక్ష్యం: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



సత్యమేవ జయతే – రాజేంద్రనగర్ రాజేంద్రనగర్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే తమ లక్షమని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. సోమవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో రూ.5.81 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. తెలంగాణ పోలీస్ అకాడమీ వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులు, సన్ సిటీ బాలాజీ పాపాలల్ స్వీట్ హౌస్ వద్ద నిర్మాణ పనులు,తిరుమల హిల్స్, శ్రీనివాస నగర్, ఇంద్రారెడ్డి కాలనీలో, విఘ్నేశ్వరా కాలనీ, కేకే నగర్ ఫేస్–2, వెంకటేశ్వర కాలనీ, శివసాయి నగర్, విష్ణుప్రియ కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, రోడ్డు వెడల్పు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. వచ్చే నాలుగేళ్లలో మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామన్నారు.

# కూనంనేనికి ఊరట.. అనర్హత వేటు పిటిషన్ కొట్టివేత - కునమనేని సంభాశివరావు

సత్యమేవ జయతే - కొత్తగూడెం
కొత్తగూడెం : కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు ఊరట లభించింది. ఆయనపై అనర్హత వేటు వేయాలని నందూలాల్ అగర్వాల్ అనే వ్యక్తి వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.
2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూనంనేని కనిబంధనల మేరకు అఫిడవిట్‌ను దాఖలు చేయలేదని కొత్తగూడెం పట్టణానికి చెందిన నందూలాల్ హైకోర్టును ఆశ్రయించారు. కూనంనేనిపై అనర్హత వేటు వేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, నందూలాల్ వేసిన పిటిషన్‌ను కొట్టివేయాలంటూ కూనంనేని హైకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు.. పిటిషన్‌ను క్వాష్ చేయడానికి నిరాకరించింది. ఈ అంశంపై సమగ్రంగా విచారణ జరగాల్సి ఉందని తెలిపింది. దీంతో ఈ తీర్పును సవాలు చేస్తూ కూనంనేని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే తనపై దాఖలు అయిన పిటిషన్‌ను కొట్టివేయాలంటూ కూనంనేని వేసిన క్వాష్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ క్రమంలో తాజాగా ఈ కేసులో వాదనలు విన్న ధర్మాసనం.. సరైన ఆధారాలు లేవంటూ నందూలాల్ అగర్వాల్ వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ తుదితీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై కూనంనేని సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ప్రజాక్షేత్రంలో గెలుపొందడం ద్వారా




ప్రజా విజయం సాధించామని.. తాజాగా తన ఎన్నిక చెల్లందంటూ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడం ద్వారా న్యాయం గెలిచిందని వ్యాఖ్యానించారు. ఈ తీర్పుతో న్యాయ వ్యవస్థ పట్ల మరింత విశ్వాసం, గౌరవం ప్రజలలో పెరిగిందని అన్నారు. లక్షలాది మంది ఓట్లు వేసి గెలిపించినప్పటికీ, వారి మనోభావాలకు భిన్నంగా అడ్డదారుల్లో ప్రయోజనం పొందాలని అనుకునేవారికి ఈ తీర్పు చక్కటి గుణపాఠం అని చెప్పారు. ఈ తీర్పు ద్వారా ప్రజా సేవలో ద్విగుణీకృతమైన ఉత్సహంతో పనిచేసేందుకు మరింత స్ఫూర్తిని కలిగించిందని సాంబశివరావు తెలిపారు.

## పాఠశాలలు ప్రారంభమయ్యే లోపు యూనిఫాంలను అందించేందుకు సిద్ధం







### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్.

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ జిల్లాలో పాఠశాలలు ప్రారంభంలోపు యూనిఫాంలను అందించేందుకు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.
సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి బడిబాట, పాఠశాలలో యూనిఫాంలు, పాఠ్య పుస్తకాల అందుబాటు, ఇందిరా మహిళా శక్తి భవనాలు, సౌర విద్యుత్తు ప్లాంట్ల గ్రౌండింగ్, పెట్రోల్ పంపులు ఏర్పాటు, అర్హత ఉన్న మహిళలందరిని స్వయం సహాయక సంఘాల్లోకి చేర్చుకోవడంతో పాటు కొత్తగా ఎంపికైన గ్రూప్ నాయకులకు జిల్లా స్థాయిలో శిక్షణ, అంగవైకల్యం కలిగిన వారి నిర్ధారణ నిమిత్తం సదరం/యుడిఐ కింద మూల్యాంకనం తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క లు ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన విధివిధానాలపై పలు సూచనలు , సలహాలు ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలు, మహిళా శక్తి భవన నిర్మాణం, పెట్రోల్ బంకుల ఏర్పాటుపై కలెక్టర్ వివరిస్తూ...జిల్లాలోని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు అందించేందుకు 65 వేల యూనిఫాంలు అవసరం ఉందని ఇప్పటికే 61 వేల యూనిఫాంలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. మిగతావి పాఠశాల పునఃప్రారంభం లోపు పూర్తి చేసి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ మహిళా శక్తి భవనాన్ని కలెక్టరేట్ ఆవరణలో నిర్మించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మహిళా సాధికారత కోసం మహిళలను ప్రోత్సహించే దిశగా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థలాల కేటాయింపుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఇఓ రేణుకా దేవి, వయోజన విద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆటోడ్రైవర్ షైక్ ఖదీర్.

**ఆటో లో మరిచిపోయిన 12.5 తులాల బంగారం, నగదు తిరిగి ప్రయాణికునికి అందజేత..**

**ఆటోడ్రైవర్ షైక్ ఖదీర్ ను అభినందించి, రివార్డ్ అందజేసిన. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



సత్యమేవ జయతే :సంగారెడ్డి జూన్ 09: మిస్సయిన బ్యాగును అందజేసిన పోలీసులు వివరాలలోని వెళ్లితే.. సంఘగోని శ్రీనివాస్ గౌడ్ తండ్రి సత్యగౌడ్, నివాసం కల్హేర్ గ్రామం, మండలం. శుభకార్యానికై సంగారెడ్డి మల్కాపూర్ చౌరస్తాలో నివాసం ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చి తిరిగి కుటుంబ సభ్యులతో కలిసి కల్హేర్ వెళ్ళుటకు గాను ఈ రోజు తేది: 09.06.2025 నాడు ఉదయం అందాజ 8:00 గంటల సమయంలో మల్కాపూర్ చౌరస్తాలో ఆటో ఎక్కి సంగారెడ్డి కొత్తబస్ స్టాండ్ కు వచ్చి, బంగారు ఆభరణాలు, నగదు కలిగిన బ్యాగ్ ను ఆటో లో మరిచి వెళ్లిపోగా, కొంత సమయం తరువాత అదిగమనించిన ఆటో డ్రైవర్ షైక్ ఖదీర్ అట్టి బ్యాగ్ ను సంగారెడ్డి టౌన్ పోలీసు స్టేషన్ లో పోలీసులకు అందజేశాడు. తమ బ్యాగ్ మిస్ అయిందని గుర్తించిన సంఘగోని శ్రీనివాస్ గౌడ్ నేరుగా పోలీసు స్టేషన్ కు రాగా.., మిస్ అయిందనుకున్న బ్యాగ్ ను చూసి సంతోషించారు. ఆటో డ్రైవర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.
ప్రయాణికులు మరిచిపోయిన పోగొట్టుకున్న తమ విలువైన బంగారం, నగదు కలిగిన బ్యాగ్ ను తిరిగి ప్రయాణికులకు అందించడంలో ఆటో డ్రైవర్ షైక్ ఖదీర్ తండ్రి లతీఫ్, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం నాలసాబ్ గడ్డ, సంగారెడ్డి టౌన్. మానవత్వాన్ని చాటుకున్నాడాని. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఆటో డ్రైవర్ షైక్ ఖదీర్ ను అభినందించి, నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ ప్రయాణిడు సంఘగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**ప్రజావాణికి 84 ఫిర్యాదులు**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్.**







సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... :ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా ఆదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలసి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వర పరిష్కారానికి అధికారులకు కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, బడిబాట, వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ పై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అదేవిధంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ చేసి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణిలో (84) దరఖాస్తులు రాగా రెవెన్యూ సమస్యలతో పాటు వ్యవసాయ, భూముల సర్వే, పెన్షన్లు, ఆర్టీసీ, ఇండ్ల, రేషన్ కార్డు లు మంజూరి తదితర అంశాలపై విజ్ఞప్తులు వచ్చాయి.

## వికారాబాద్ మండలంలో 141 భూ భారతి దరఖాస్తులు





వికారాబాద్. తహసీల్దార్ వికారాబాద్. లక్ష్మీనారాయణ....సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ మండలం మాదారం మద్గుల్ చిట్టెంపల్లి గోటిముక్కుల గ్రామాలు కలిపి 141 రెవిన్యూ దరఖాస్తులు వచ్చినట్టు తహసీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వికారాబాద్ మండలంలో భూ భారతి దరఖాస్తులు వస్తున్నట్లు ఆయన అన్నారు.భూ భారతి లో భాగంగా ఈనెల 20వ తేదీ వరకు రెవెన్యూసదస్సు లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు రెవిన్యూ సదస్సుల ను వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డిప్యూటీ తహసీల్దార్ అనిత సీనియర్ సురేష్ ఆర్ ఐ లు నరేష్ సంజయ్ సిబ్బంది కృష్ణ సరోజ ప్రవీణ్ సుదర్శన్ సంగమేష్ హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్ మెంట్ జూలై 15 వరకు పొడిగించడంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ , పిఆర్టీయు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృషి అమోఘం




సత్యమేవజయతేబినాగల్ గిద్ద ఈనెల జూన్ 12 లోపే చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులను పిఆర్టియు టిఎస్ రాష్ట్ర సంఘం అభ్యర్థన మేరకు రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు జూలై 15 వరకు పొడిగించడంలో ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీ పాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ గుండు లక్ష్మణ్ కి శ్రీ పులగం దామోదర్ రెడ్డి యొక్క కృషి చేసినందుకు నాగల్గిద్ద మండల పిఆర్టీయు తరపున హృదయపూర్వక ధన్యవాదములు అప్పటి వరకు మా మండలంలో ఉన్నటువంటి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కలిసి ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యను గణనీయంగా పెంచి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని మా నాగలిగిద్ద మండల పిఆర్టియు టీఎస్ కార్యవర్గం ప్రభుత్వ బడులను పరిరక్షించడంలో మా వంతు పాత్రను కృషి చేస్తామని తెలియజేస్తూ రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలుపుతున్నాం అని పిఆర్టియు టిఎస్ నాగల్గిద్ద మండల అధ్యక్షులు శేరికార్ రమేష్, ప్రధాన కార్యదర్శి నాగనాథ్ ,జిల్లా సహాధ్యక్షులు శేరి విజయేందర్ రెడ్డి తదితరులు ఓ ప్రకటనలో తెలిపారు.న అన్నారు.భూ భారతి లో భాగంగా ఈనెల 20వ తేదీ వరకు రెవెన్యూసదస్సు లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు రెవిన్యూ సదస్సుల ను వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డిప్యూటీ తహసీల్దార్ అనిత సీనియర్ సురేష్ ఆర్ ఐ లు నరేష్ సంజయ్ సిబ్బంది కృష్ణ సరోజ ప్రవీణ్ సుదర్శన్ సంగమేష్ హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచడం సిగ్గుమాలిన చర్య.. వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగాల అశోక్...




సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్‌కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభ్యాసం మేనిఫెస్టో బోకస్ తెలంగాణలో విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాడిస్ట్ చర్యలు మానుకోవాలి ప్రస్తుతం 1150 ఉన్న ఆర్డినరీ బస్సు రేట్లు 1400కు పెంచడం 1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600లకు పెంచడం 1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అన్నారు .ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటి విద్యార్థులకు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంవిద్యా భరోసా కార్డు ఐదు లక్షలు ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యంప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని మాట తప్పిన కాంగ్రెస్ అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలుఇంటర్ పాస్ అయిన వారికి 25000 డిగ్రీలు పాస్ 2500 పోస్ట్ గ్రాడ్యుయేట్ 1,50,000 వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి పంగనామాలు పెట్టిన కాంగ్రెస్ అన్నారు

## పురుషుల్లో లైంగిక సామర్థ్యాన్ని పెంచే ఆకు ఇది.. కనిపిస్తే విడిచిపెట్టకండి..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
మన ఆరోగ్యానికి ఆకుకూరలు ఎంతో మేలు చేస్తాయి. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. కనుకనే వైద్యులు సైతం రోజూ ఒక ఆకుకూరను కచ్చితంగా తినాలని సూచిస్తుంటారు. ఈ క్రమంలోనే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఆకుకూరల్లో పొన్నగంటి కూర కూడా ఒకటి. ఈ ఆకుకూరలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ ఆకుకూరను తింటే పురుషులకు ఎంతగానో మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. పొన్నగంటి ఆకులో విటమిన్లు బి6, సి, విటమిన్ ఎ తోపాటు రైబో ఫ్లేవిన్, ఫోలేట్, మెగ్నిషియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.

రోగ నిరోధక శక్తికి..

పొన్నగంటి ఆకులను తింటే శరీర రోగనిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే ఈ ఆకు కూరను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. బ్రాంకైటిస్, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు ఈ ఆకులను తింటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా పొన్నగంటి ఆకుల రసంలో తేనె కలిపి తీసుకుంటే ఆయా శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎముకల పెరుగుదలకు కూడా ఈ ఆకుకూర ఎంతగానో దోహదం చేస్తుంది. ఈ ఆకుల్లో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులు ఉన్నవారు ఈ ఆకులను తింటే ఎంతో మేలు జరుగుతుంది.

పురుషుల లైంగిక శక్తికి..

పొన్నగంటి ఆకులను తింటే శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు. ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వు కరుగుతుంది. అలాగే కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. క్యాన్సర్ కణాలను నాశనం చేసే శక్తి ఈ ఆకులకు ఉంటుంది. పొన్నగంటి ఆకులను తరచూ తింటుంటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. అలాగే ఈ ఆకులను తినడం వల్ల పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. పురుషులకు కావల్సినంత శక్తిని అందించడంలో ఈ ఆకులు ఎంతో పనిచేస్తాయి. పొన్నగంటి కూరను పురుషులు తరచూ తింటుంటే లైంగి సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. అలాగే పురుషుల్లో ఏర్పడే జీవక్రియా లోపాలు కూడా సవరించబడతాయి. దీంతో మెటబాలిజం మెరుగు పడుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు.

బరువు తగ్గేందుకు, పెరిగేందుకు..

పొన్నగంటి ఆకు సన్నగా ఉండే వారిని లావుగా చేస్తుంది. లావుగా ఉండే వారు బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. ఈ ఆకులను నేరుగా తింటే బరువును తగ్గించుకోవచ్చు. అదే నెయ్యి, కందిపప్పుతో కలిపి తింటే బరువు పెరుగుతారు. ఇలా రెండు రకాలుగా ఈ ఆకులు పనిచేస్తాయి. శరీరంలోని కొవ్వును ఈ ఆకులు నియంత్రిస్తాయి. పొన్నగంటి ఆకులను తినడం వల్ల దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. కంటి కలకలు, కురుపులతో బాధపడేవారు ఈ ఆకులను బాగా కడిగి కళ్ల మీద పెట్టుకుంటే ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా పొన్నగంటి ఆకులతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## ఉలవలను తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా..? తెలిస్తే ఆశ్చర్యపోతారు..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
ప్రాచీన కాలం నుంచి ఉలవలను మనం ఆహారంగా ఉపయోగిస్తున్నాం. ఉత్తర భారత దేశంలోనూ చాలా మంది ఉలవలను తింటుంటారు. దీంతో పలు రకాల వంటకాలను చేయవచ్చు. ఉలవలతో చేసే చారు ఎంతో రుచిగా ఉంటుంది. ఉలవల్లో ప్రోటీన్లు, ఐరన్, కార్బొహైడ్రేట్లు, క్యాల్షియం, ఫాస్ఫరస్, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఉలవలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. శరీరంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతాయి. షుగర్ ఉన్నవారికి ఉలవలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఉలవలను తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడి బీపీ కూడా తగ్గుతుంది.

మూత్రాశయ సమస్యలకు..

ఉలవలు మనకు పలు రకాల రంగుల్లో లభిస్తాయి. అయితే ఎరుపు రంగులో ఉండే ఉలవలను చాలా మంది వాడుతుంటారు. నవ ధాన్యాల్లో ఉలవలు కూడా ఒకటిగా పేరుగాంచాయి. ఉలవలతో కషాయం లేదా చారు చేసి తాగుతుంటే మూల వ్యాధి తగ్గుతుంది. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. మూత్రాశయ సమస్యలు తగ్గుతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది. శరీరంలో ఉన్న కఫం అంతా కరిగిపోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి హితకరంగా ఉంటుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. స్త్రీలకు నెలసరి సక్రమంగా వస్తుంది. ఆ సమయంలో వచ్చే నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఉలవలతో నీళ్లను లేదా చారును తయారు చేసి తింటుంటే గాల్ స్టోన్స్, కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. ఇవి ఆకలిని పుట్టిస్తాయి. అజీర్తి సమస్యను తగ్గిస్తాయి.

కంటి చూపు పెరుగుతుంది..

ఉలవలను తింటుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల సమస్యలు ఉండవు. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. ఉలవల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక ఎదిగే పిల్లలకు ఇవి చక్కని ఆహారంగా పనిచేస్తాయి. ఉలవల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. రక్తం తయారయ్యేలా చేస్తుంది. ఉలవల్లో మాలిబ్డినం అనే ఖనిజం కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది రోగాల నుంచి మనల్ని రక్షిస్తుంది. ఉలవలను ఉడకబెట్టి లేదా మరిగించి నీళ్లను లేదా కషాయం వంటివి చేసుకుని తాగాల్సి ఉంటుంది. ఉలవలను పొట్టు తీయకూడదు, వేయించకూడదు. అలా చేస్తే వాటిల్లో ఉండే పోషక విలువలు నశిస్తాయి..

ఉలవలను మొలకెత్తించి తింటే వాటిల్లో ఉండే పోషకాలు గణనీయంగా పెరుగుతాయి. ఉలవలను తింటే ఆకలి పెరుగుతుంది. ఏ ఆహారం కూడా తినాలనిపించని వారు ఉలవలను తింటుంటే నాలుకకు రుచి తెలుస్తుంది. వీటిని తింటే కఫం పలుచగా మారి బయటకు వస్తుంది. దీంతో దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తులు, గొంతులో ఉండే కఫం పోతుంది. కళ్లు నీరు కారడం తగ్గుతుంది. కళ్లలో వచ్చే పుసులు తగ్గుతాయి. మూత్రాశయంలో తయారయ్యే రాళ్లను కూడా ఉలవలు బయటకు పంపిస్తాయి. తరచూ వెక్కిళ్లు వస్తుంటే ఉలవలను తింటే తగ్గిపోతాయి. ఉలవలను తింటే మల విసర్జన సాఫీగా జరుగుతుంది. ఉలవలు సహజంగానే శరీరంలో వేడిని పుట్టిస్తాయి. కనుక వేడి శరీరం ఉన్నవారు వేసవిలో వీటిని తింటే వీటికి తోడుగా మజ్జిగను కూడా తీసుకోవాలి. దీంతో శరీరం అతి వేడి చేయకుండా ఉంటుంది.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# పొట్ట చెత్తబుట్ట కాదు







సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
మీ పొట్ట చెత్తబుట్ట కాదు. అడ్డమైన చెత్త పదార్థాలతో దాన్ని నింపేయకండి. అది ఒక దేవాలయం లాంటిది. బతుకు చక్రం నడవడానికి కావాల్సిన శక్తి అక్కడ ఉత్పత్తి అవుతుంది. ఆ రహస్యాన్ని అర్థం చేసుకోండి. దాని ప్రయోజనాలను గుర్తించండి. ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేశారంటే వ్యాధులు దాడిచేస్తాయి. అప్పుడు మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుర్గతి పడుతుంది. అందుకే.. 'ఏం తింటున్నాం? ఎంత తింటున్నాం' అన్న స్పృహతో ఉండాలి. మన పెద్దలు చెప్పిన ఆహార నియమాలను పాటించాలి. పౌష్టికాహార నిపుణుల సూచనలతో ముందుకు సాగాలి. జీవిత రథయాత్ర సాఫీగా సాగిపోవడానికి అనుసరించాల్సిన ఆహార నియమాల గురించి అవగాహన ఉండాలి. దీపూ, ఎలా ఉన్నావు?"

"బానే ఉన్నాను డాక్టర్".

"నేను చెప్పినట్టు చేశావా? ఉదయం నాలుగు చపాతీలు, సాయంత్రం నాలుగు చపాతీలు తీసుకోమన్నాను. తీసుకున్నావా? అలాగే తాజా పండ్ల రసం ఒక గ్లాసు తీసుకోమన్నాను. దాంతోపాటు రోజుకు కనీసం నాలుగు లీటర్లు నీళ్లు మరిచిపోకుండా తాగమన్నాను. నేను చెప్పిన ఆరోగ్యసూత్రాలను పాటించావా?"

" ఆ.. పాటించాను డాక్టర్..".

"వారం దాటిందనుకుంటాను. నువ్వు ఏమైనా బరువు తగ్గావా?"

" లేదు డాక్టర్.."

"అదేంటి?"

"లేదు డాక్టర్. మరి కాస్త పెరిగాను. ఇప్పుడు నేను.." తను పెరిగిన బరువు గురించి చెప్పింది దీపు.

" అదెలా? చాలామందికి ఇదే సిఫారసు చేశాను. మంచి రిజల్ట్‌తో తిరిగి వచ్చారు. ఇంతకూ నేను చెప్పిన ప్రణాళికను అమలుచేశావా?"

"ఆ డాక్టర్%ౄ% ఉదయం నాలుగు చపాతీలు, రాత్రి నాలుగు చపాతీలు తీసుకోమన్నారు. దానితో లంచ్‌కి ముందు ఒకసారి, డిన్నర్ తర్వాత ఇంకోసారి తీసుకున్నాను. స్విగ్గీలో ఆర్డర్ పెట్టాను. టైమ్‌కి వచ్చేసేవి".

ఈ మాటలకు స్పృహ తప్పి పడిపోవటం డాక్టర్ వంతయ్యింది.

ఇది సరదాకు అల్లిన కథయినా చాలామంది వ్యక్తులు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. తగిన ఆహార నియమాలను పాటించటం లేదు. శరీరాన్ని క్రమబద్ధంగా ఉంచుకోవటం లేదు. డైటింగ్‌లు, ఉపవాసాలు అంటున్నారు. అవైనా సరిగ్గా చేస్తున్నారా అంటే సంతృప్తికరమైన సమాధానం కనిపించదు.

ప్రజలు తమ వ్యక్తిగత అభిరుచుల మేరకు వివిధ ఆహారాలను ఇష్టపడతారు. కొంతమంది రోజువారీ ఆహారాన్ని ఎక్కువ తీసుకుంటే, మరికొంతమంది ఆహారం తక్కువ తీసుకుని చిరుతిళ్లు ఎక్కువ తింటారు. బరువు పెరిగిపోతామన్న భయంతో ముద్ద ముద్ద లెక్కపెట్టుకుని తినే వాళ్లూ ఉంటారు. కొంతమంది గిర్నీలో మాదిరిగా నోట్లో ఏదో ఒకటి వేసుకుని ఎప్పుడూ నములుతూ కనిపిస్తారు. తినే పదార్థం ఏమిటనే అంశంపైన వాళ్లకు పెద్దగా పట్టింపు ఉండదు.

కానీ, ఎవరైనా తాము తినే పదార్థాన్ని ఎంచుకోవటంలోనూ, దాన్ని సరిగ్గా తినటంలోనూ ఓ పద్ధతిని, మర్యాదని పాటిస్తే ఆరోగ్యానికి పూచీ లభిస్తుంది.

ఎంత తింటున్నామనే కంటే ఏం తింటున్నామనేది ముఖ్యం. ఇది నిపుణులు మనకు చేస్తున్న సూచన కాదు. హెచ్చరిక! కొంతమంది జీవించటానికి తింటే, తినటం కోసమే జీవించే వాళ్లు ఉన్నారు. కొంతమంది ఏది తిన్నా బాగా ఇష్టంగా తింటారు. దాంతో అది వారికి బాగా వంటపడుతుంది. రకరకాల హెూటళ్లు, రెస్టారెంట్‌లతో మార్కెట్లో కొత్త కొత్త రుచులు ప్రవేశిస్తున్నాయి. ఇందులో ఆరోగ్యానికి మేలుచేసే వాటికంటే రకరకాల మసాలాలతో కూడి ఆరోగ్యానికి చేటు చేసేవే ఎక్కువ. ఈ మధ్య కాలంలో యూట్యూబర్లు రకరకాల ఆహార పదార్థాలపై విశ్లేషణలు చేస్తూ ప్రజల జిహ్వాకు సవాలు విసురుతున్నారు.

చిన్న చిన్న భోజనాలు

శరీరం సమతుల్యంగా ఉండటానికి అందులో కార్బొహైడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు, మినరల్స్, లవణాలు, విటమిన్లు అనే ఐదు భాగాలు సరైన మొత్తంలో ఉండాలి. ఒక వ్యక్తి ఎంత ఆహారం తీసుకోవాలనేది ఆ వ్యక్తి బరువు, ఎత్తు, జెండర్, అతను చేసే పనిపైన ఆధారపడి ఉంటుంది. శారీరక శ్రమ చేసేవాళ్లు కొంచెం అధికంగా ఆహారం తీసుకుంటారు. సాధారణమైన అంచనాల ప్రకారం రోజూ పురుషులు 2,500 క్యాలరీలు, స్త్రీలు 2,000 క్యాలరీలు, పిల్లలు 1200 నుంచి 1400 క్యాలరీల ఆహారం తీసుకోవాలి. ఒకేసారి భారీగా తినటం కంటే చిన్న చిన్న భోజనాలు రోజులో ఎక్కువసార్లు తినటం వల్ల శరీరంలో కొవ్వు పెరగకుండా ఉంటుంది. అలాగే మధ్యాహ్నం, రాత్రి భోజనాల మధ్య ఆరుగంటల విరామం ఉండేలా చూసుకోవాలి. ఇలా చేయటం వల్ల ఆహారం జీర్ణం కావటానికి తగినంత సమయం దొరుకుతుంది.

సంప్రదాయ విధానాలు

గతంలో ఆహారం తినటానికి అరటి ఆకులను, తామర ఆకులను, మోదుగు ఆకులను వాడేవాళ్లు. ఈ ఆకుల్లో తినటం వల్ల అవి పరోక్షంగా లాలాజాలాన్ని ఉత్పత్తి చేసేవి. ఫలితంగా జీర్ణక్రియ వృద్ధి అయ్యేది. అలాగే ఇప్పటి మాదిరిగా డైనింగ్ టేబుల్ మీద కూర్చుని భోజనం చేయటం ఉండేది కాదు. అందరూ హాయిగా నేల మీద కూర్చుని భోజనం చేసేవాళ్లు. దీనివల్ల పొట్టలో మూడింట రెండు వంతుల భాగం వంగుతుంది. ఫలితంగా మన ఉదరం నాలుగు లీటర్ల నీటిని తనలో ఇముడ్చుకోగలుగుతుంది. ఉష్ణగతికశాస్త్రం.. అంటే లా ఆఫ్ థెర్మోడైనమిక్స్ ఇక్కడ పనిచేస్తుంది. అది అద్భుతాలను చేస్తుంది. దానివల్ల కొవ్వు దూరమవుతుంది. ఊబకాయం తగ్గుతుంది. కాబట్టి, పద్మాసనం వేసుకుని భోజనం చేయాలి.

ఏడు తెల్లటి పదార్థాలకు దూరం

రకరకాల కాయగూరలతో ఆహారాన్ని రంగుల మయంగా చేసుకోవాలి. అన్నట్టు ఏడు రకాలైన తెల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మనం దూరం పెట్టాల్సిన ఆ ఏడు తెల్లటి పదార్థాలు ఏవంటే.. చక్కెర, ఉప్పు, పాస్తా, మైదా, చక్కెరలు జోడించిన పాల పదార్థాలు, బాగా మరపట్టిన బియ్యం, ఆలుగడ్డ చిప్స్. ప్రముఖ క్రీడాకారులు, సినిమా నటులు, ఇతర సెలెబ్రిటీలు ఎక్కువ కార్బొహైడ్రేట్లు కలిగిన పాలిష్డ్ బియ్యానికి దూరంగా ఉంటారు. ఉదాహరణకు ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఎక్కువగా కూరగాయలు, కినోవా, పాలకూర ఉన్న ఆహారం తింటాడు. ఉడికించి, ఆవిరిలో వండిన మిరియాలపొడి, ఉప్పు, నిమ్మరసంతో కూడిన ఆహారం ఎక్కువగా తింటాడు.

మొలకలు మంచివేనా?

గోధుమలు, మక్కజొన్న, రాగి, ఇతర రకాల పప్పులు, తృణధాన్యాలు, బార్లీ, పెసర, శనగ, పల్లీ, బటానీ, సోయాబీన్ వంటి వాటిని మొలకలుగా ఉపయోగించుకోవచ్చు. ఆల్ఫాల్ఫాను మొలకలన్నిటిలో రారాజుగా చెప్పుకోవచ్చు. ఇందులో అత్యధికస్థాయిలో ఖనిజాలు, ఎ, బి, సి, ఇ, కె విటమిన్లు, అమైనో ఆమ్లాలు ఉంటాయి. మొలకలు తయారు చేసుకోవడం చాలా సులువైన ప్రక్రియ. మనం ఎంచుకున్న గింజలను శుభ్రమైన నీరున్న పాత్రలో నానబెట్టాలి. తగినంత గాలి పోయే విధంగా ఏర్పాటుచేసి మూతపెట్టాలి. దాదాపు 8 నుంచి 12 గంటల తర్వాత, నీటిని మొత్తం తొలగించాలి. అంతే మొలకలు సిద్ధం. పోషక విలువలు యథాతథంగా అందాలంటే మొలకలను పచ్చిగానే తీసుకోవాలి.

రోజుల్లో కిలోలు కరుగుతాయా?

పదిహేను రోజుల్లో 2 నుంచి 5 కిలోల బరువు తగ్గే చిట్కా ఉంది. 'ఇది శాస్త్రీయమా? ఆయుర్వేదం లేదా అలోపతి వైద్యవిధానాలు సిఫారసు చేశాయా?' అనే ప్రశ్నలు తలెత్తడం సహజం. అయితే, దీని వెనక ప్రాచీన భారతీయ సంప్రదాయ రుజువులు ఉన్నాయి. కొన్ని తరాల వారు దాన్ని ఆచరించి మంచి ఫలితాలను అందుకున్నారు. అవసరమైన వాళ్లు ప్రయత్నించి చూడొచ్చు. ప్రకృతి మనకు 32 దంతాల అమరికను ఊరకే ఇవ్వలేదు. కానీ, మనం దాని ప్రయోజనాన్ని విస్మరిస్తున్నాం. జంతువులా ఆహారాన్ని గబుక్కున మింగేస్తున్నాం. దానివల్ల అది అరగటానికి ఎక్కువ శక్తిని వెచ్చిస్తున్నాం. జంతువులకు నెమరువేసుకునే వెసులుబాటు ఉంది. మనుషులకు ఆ సౌలభ్యం లేదు. కానీ ఆహారాన్ని బాగా నమిలి తింటే అది బరువు తగ్గటానికి ఉపకరించే ప్రక్రియగా మారుతుంది. మీరు నోట్లో పెట్టుకునే ప్రతి ముద్దనూ దవడలకు రెండు వైపులకీ తీసికెళ్లి 32 సార్లు నమలాలి. ఆ తర్వాతే ఆహారాన్ని ఒక్క గుటకలో మింగేయాలి

.

ఊబకాయం తగ్గించుకోవచ్చా?

మనం తినే ఆహారంపైన పరిమితి విధించుకునే సందర్భంలో మన మనసు దానికి అంగీకరించదు. అయితే, మన బుద్ధి పూర్తిగా సహకరించకపోతే మనం పనీ చేయలేం. అందుకే చాలామంది బరువు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతారు. కొన్ని సందర్భాల్లో మునుపటి కంటే ఎక్కువ కొవ్వు వాళ్లలో చేరుతుంది. అందుకే మనస్ఫూర్తిగా ఆహార నియంత్రణ పాటించటానికి సిద్ధం కావాలి. డైటింగ్ చేస్తున్న సమయంలో మనసులో ఆయా ఆహారపదార్థాల గురించిన చింతనను పక్కన పెట్టాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని గుర్తించాలి.

ఎలాంటివి తినాలి?

గతంలో అతిథులను ఇంటికి ఆహ్వానించినప్పుడు వారికి షడ్రసోపేతమైన విందు ఇచ్చామని చెప్పుకొనేవారు. అంటే, షడ్రుచులతో కూడిన భోజనం వారికి అందించారని దీని అర్థం. అసలు షడ్రుచులు అంటే ఏమిటి? తీపి (మధురం), పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటువు), చేదు (తిక్తం), వగరు (కషాయం). తరతరాలుగా ఆయుర్వేద నిపుణులు పోషకవిలువలను కాపాడుకునేలా ఆహారపదార్థాలను స్వీకరించాలని, జీర్ణప్రక్రియని ఉత్తేజపరిచేలా శిక్షణ ఇవ్వాలని చెబుతూ వస్తున్నారు. అందుకు వారంలో కనీసం ఒక రోజైనా మీ భోజనంలో ఈ ఆరు రుచులు ఉండేలా చూసుకోవాలి.

ఈ ఆరు రుచులు అదనంగా ఉండే వాత, కఫ, పిత్తాలను తొలగించటానికి పరిష్కారం చూపుతాయి. ప్రతి మనిషి శరీరం వాత, కఫ, పిత్తాల సమాహారం. కాబట్టి, మీ శరీర తత్త్వానికి అనుగుణంగా ఆహారంలో మార్పులు చేసుకోవాలి.

32 సార్లు నమిలితే%ౄ

%దవడలు రెండు వైపులా ఆహారాన్ని నములుతున్నప్పుడు, ఎడమ భాగం మెదడులో కుడివైపుని, కుడి భాగం మెదడులో ఎడమవైపుని చైతన్యపరుస్తాయి. అంటే.. మెదడు రెండు వైపులా చైతన్యానికి గురవుతుంది. మరే సందర్భంలోనూ ఇది సాధ్యం కాదు. 32 సార్లు నమలకుండా ఏ ఒక్క చిన్న భాగం లోపలకు వెళ్లకూడదన్న విధానం వల్ల మొత్తం ఆహారం అంతా గుజ్జు మాదిరిగా తయారవుతుంది. దానికి లాలాజలం కూడా జత కూడుతుంది. లాలాజలంలో జీర్ణశక్తిని పెంచే 'టయలిన్' అనే ఎంజైమ్ ఉంటుంది. ఇలా చేయడం వల్ల మనకు తెలియకుండానే తిన్న ఆహారం 30 శాతానికి వచ్చేస్తుంది. దాంతోపాటు 200 మిల్లీ లీటర్ల లాలాజలంతో కూడి ఆహారం పొట్టలోకి వెళుతుంది. జీర్ణప్రక్రియ తేలికగా, తక్కువ శక్తితో పూర్తవుతుంది. దీనివల్ల మలబద్ధకం అన్న సమస్య ఉత్పన్నం కాదు.

మొబైళ్లు, టీవీలకు దూరంగా%ౄ

%భోజనం చేసే సమయంలో దిక్కులు చూడటం, ఇతరులతో మాట్లాడటం, చదవటం, వినటం లాంటివి చేయకూడదు. వీడియోలు, ఆడియోల ద్వారా వినోదం పొందాలని చూడొద్దు. భోజనం చేయటానికి ముందు మనసును పూర్తిగా దానిపైనే లగ్నం చేయాలి. లక్షలాది మంది తినటానికి తిండి లేక పస్తులు ఉంటున్న పరిస్థితిలో మనకు ఆహారం వండి, వడ్డించిన వ్యక్తులకు కృతజ్ఞత చూపాలి. భారతీయ సంస్కృతి కూడా 'అన్నదాతా సుఖీభవ' అని దీవిస్తుంది. అలాగే తినేటప్పుడు మంచినీళ్లు తాగే అలవాటును పూర్తిగా పక్కన పెట్టాలి. భోజనం అయ్యాక ఓ అరగంట తర్వాత నీరు సేవించండి. అప్పుడే మన శరీరం ఆహారాన్ని వేగంగా శోషించుకుంటుంది.

ఉపవాసం ప్రయోజనం

జంక్ ఫుడ్ విపరీతంగా తినడం, వేళాపాళా లేని ఆహారపు అలవాట్లు అనారోగ్య కారకాలు. వారానికి ఓసారి ఉపవాసం ఉండటం మంచిదే. అప్పుడప్పుడు కడుపును ఖాళీ చేయటానికి మన పెద్దవాళు ఉపవాసాన్ని సిఫారసు చేసేవారు. పాత రోజుల్లో చంటి పిల్లలతో ఆముదం తాగించటం ఇందులో భాగమే. ఉపవాసం పేరుతో భోజనం చేయకుండా ఇష్టమైన ఫలహారాలను దండిగా లాగించటం మంచి పద్ధతి కాదు. ఉపవాసం.. అంటే దైవానికి సమీపంగా ఉండటం. తక్కువ తిని మనసును భగవంతునిపైన లగ్నం చేయటానికి ఇదో మార్గం.

పండ్లరసాల చికిత్స

జ్యూస్ థెరపీగా పిలిచే ఈ విధానంలో వారానికి ఓసారి ఆయా వ్యక్తులకు అనుకూలంగా ఉండే విధంగా, ఆహారం స్వీకరించకుండా పొట్టకు పూర్తి విశ్రాంతి ఇవ్వాలి. అది దాని శక్తిని కోల్పోకుండా పండ్లరసాలను అందించాలి. 24 గంటల జ్యూస్ థెరపీలో, నిద్రపోయే సమయాన్ని పక్కన పెట్టి.. ప్రతి రెండు గంటలకోసారి వివిధ రకాల పండ్లరసాలను స్వీకరించాలి. ఎవరికి వారు స్వయంగా దీనిపైన నిర్ణయాలు తీసుకోవటం కాకుండా, వారివారి ఆరోగ్య పరిస్థితి ప్రకారం తగిన వైద్య సలహాలను పొందిన తర్వాతే జ్యూస్ థెరపీ ఆచరించటానికి సిద్ధం కావాలి.

పోషకాల సలాడ్

సంపూర్ణ పోషకాలతో ఉండే సలాడ్‌లు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆహార నిపుణుల మాట. ఇందుకు సంబంధించిన వివరాలు మీకు ఆన్‌లైన్‌లో ఎక్కడైనా లభిస్తాయి. సలాడ్ తయారీకి అవసరమైన పదార్థాలు%ౄ% మిరియాలు, పల్లీలు, తురిమిన క్యాబేజీ ఆకులు, కొత్తిమీర, కరివేపాకు, దానిమ్మ, నిమ్మ, తేనె, ఎండుద్రాక్ష, శొంఠి, పచ్చిమిర్చి, పిస్తాపప్పు, ఖర్జూరం, తురిమిన కొబ్బరి, వాల్‌నట్, బాదం మొదలైనవి. మరో రకం సలాడ్‌కి అవసరమైన పదార్థాలు%ౄ% తాజా కీరదోసకాయ, పెద్ద ఉల్లిపాయ, పల్లీలు, మొలకెత్తిన పెసలు, శొంఠి, కాప్సికం (ఎరుపు/ఆకుపచ్చ), ఆలివ్ ఆయిల్.

తినే ఆహారాన్ని ఔషధంలా భావించాలి. సరైన పోషక విలువలతో కూడిన పదార్థాలను స్వీకరించాలి. అప్పుడే మనకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది. మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుస్థితి నుంచి బయట పడతాం. ఆ సత్యాన్ని గ్రహించి ఆహారంలో తగిన మార్పులు చేర్పులు చేసుకోవాలి.

పెద్దలు చెప్పిన ఆహార సూత్రాలు

1 సరైన సమయంలో తినాలి. ఎక్కువగా పండ్లు, తాజా కూరగాయలు తీసుకోవాలి. చిరుతిండ్లు వద్దు.

2 ఆకలి వేసినప్పుడే భోజనం చేయాలి. అలాగని తప్పనిసరి తంతుగా ఏదో మొక్కుబడిగా మెక్కకూడదు.

3 ఆహారాన్ని దుర్వినియోగం చేయొద్దు. అవసరమైన మేరకే తినాలి. అదనపు ఆహారాన్ని పొట్టలోకి నెట్టకండి.

4 వారంలో ఒక్క రోజైనా తప్పనిసరిగా ఉపవాసం ఉండాలనే నియమాన్ని ఆచరించాలి.

5 డైటింగ్‌ను పాటించాలని అనుకుంటే పౌష్టికాహార నిపుణుడిని, వైద్యుడిని సంప్రదించాలి.

6 ప్రతిరోజూ ఉదయం నిద్ర లేచిన వెంటనే కాలకృత్యాలు తీర్చుకుని అర లీటరు నీళ్లు, లేదా నిమ్మరసం కలిపిన నీటిని తాగాలి.

7 భోజనం సమయంలో మీ ఆలోచనలన్నీ తినటంపైనే కేంద్రీకరించాలి.

8 రోజూ భోజనం పూర్తయ్యాక కనీసం ఒక పండైనా తినటానికి ప్రయత్నించాలి.

9 పడుకోవటానికి కనీసం రెండు గంటల ముందే భోజనం ముగించాలి.

10 తినే సమయంలో మీ ఒత్తిళ్లను, విచారాలను దూరంగా పెట్టాలి. అవి తిండిపైన ప్రభావం చూపకూడదు.

11 రాత్రి సమయంలో మాంసాహారానికి దూరంగా ఉండాలి.

మొలకలు చేసే మేలు ఎంత?

శక్తి తగ్గుదల 5 %
కార్బొహైడ్రేట్ల తగ్గుదల 5 %
ప్రొటీన్ల పెరుగుదల 30 %
క్యాల్షియం పెరుగుదల 35%
పొటాషియం పెరుగుదల 80 %
సోడియం పెరుగుదల 700%
ఐరన్ పెరుగుదల 40%
ఫాస్ఫరస్ పెరుగుదల 55 %
విటమిన్-ఎ పెరుగుదల 300 %
థయమిన్ (విటమిన్-బి1) పెరుగుదల 200 %
రిబోఫ్లోవిన్ (విటమిన్- బి2) పెరుగుదల 500 %
నియాసిన్ (విటమిన్ -బి3) పెరుగుదల 250 %
ఎస్కార్బిక్ యాసిడ్ (విటమిన్- సి) పెరుగుదల చాలా ఎక్కువ

ఊబకాయం- శాకాహారం

ప్రపంచ చరిత్రలో ప్రసిద్ధ వ్యక్తులైన పైథాగరస్, సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్, లియానార్డో డా విన్సీ, ఐజాక్ న్యూటన్, వోల్టేర్, హెన్రీ డేవిడ్ థోరో, జార్జి బెర్నార్డ్ షా, బెంజమిన్ ఫ్రాంక్లిన్, థామస్ ఆల్వా ఎడిసన్, డాక్టర్ ఆల్బర్ట్ ష్వైట్జర్, మహాత్మాగాంధీ వీళ్లందరిలో ఉమ్మడిగా కనిపించే లక్షణం ఒకటి ఉంది. వాళ్లంతా శాకాహారులు. వాళ్లందరినీ ప్రపంచం ఆదర్శవ్యక్తులుగా కొలుస్తుంది. ఊబకాయం తగ్గాలనుకునే వారు శాకాహారం తినడం వల్ల కొంతమేరకు ప్రయోజనం పొందుతారు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

సత్యమేవ జయతే



# రిటైర్ అయ్యి ఇంటి దగ్గర ఉంటున్న వాళ్ల కోసమే ఈ స్పెషల్ సర్వీస్!





మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బందిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు. మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బందిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు.సీనియర్ సిటిజన్లకు పెన్షన్లు వస్తుంటాయి. ఎంతోకొంత పొదుపు సొమ్మూ ఉంటుంది. లేనిదల్లా.. ఉత్సాహమే. ఆ ఒక్కటి అందించగలిగితే.. అరవైలలో ఇరవై వచ్చేస్తుంది. బాక్సర్ వేసుకుని, బ్యాక్‌ప్యాక్ తగిలించుకుని టూర్లకు సిద్ధం అవుతారు. ఢిల్లీకి చెందిన 'సీనియర్ వరల్డ్' అనే సంస్థ ఆ వయోధిక యాత్రికులకు టూర్ ఆపరేటర్‌గా వ్యవహరిస్తుంది. రంగురంగుల చేపలు, పగడాల దిబ్బలతో కనువిందు చేసే సముద్ర గర్భంలో ఈదులాడటం అంటే కలల ప్రపంచంలో అడుగుపెట్టడమే. కాకపోతే.. సాహస విన్యాసాలు చేయడం, పర్వతాలను అధిరోహించడం పెద్దలకు తలకుమించిన పనిలా అనిపిస్తుంది. అంతరిస్కే ఎందుకని.. ఏ కాశీయాత్రకో పరిమితం అవుతారు. ఇప్పుడు అదంతా గతం. వృద్ధులను సుదూర పర్యటనలకు తీసుకెళ్లడానికి, వారికి సాహసకృత్యాలను పరిచయం చేయడానికి కొన్ని సంస్థలు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించాయి. వాటిలో ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌కు చెందిన'సీనియర్ వరల్డ్' ప్రముఖమైంది.

దీన్ని రాహుల్ గుప్తా, ఎంపీ దీపు అనే జంట ఆంత్రప్రెన్యూర్స్ ప్రారంభించారు.మొదట్లో సంస్థ సేవలు ఆన్‌లైన్‌లో వృద్ధులకు జీవనశైలి చిట్కాలు అందించడానికి, అవసరమైన వస్తువులు సరఫరా చేయడానికే పరిమితం. క్రమంగా యాత్రలకూ విస్తరించారు. తొలి ప్రయాణికులు ఢిల్లీ వాస్తవ్యులైన.. కెకె రిఖీ, ఆయన భార్య సుధ. ఇద్దరూ 70లలో ఉన్నవాళ్లే. రిఖీ ఆర్మీ ఉద్యోగి కావడంతో క్షణం కూడా తీరిక ఉండేది కాదు. దీంతో ఆ దంపతులు తరచూ తమ పర్యటనలను వాయిదా వేసుకునేవారు. ఆ వెలితిని తీర్చుకునేందుకు రిఖీ రిటైర్మెంట్ తర్వాత.. సీనియర్ వరల్డ్‌ను ఆశ్రయించారు. గడచిన రెండేండ్లలో మూడుసార్లు ప్రపంచాన్ని చుట్టొచ్చారు ఇద్దరూ. సీనియర్ వరల్డ్ ఇప్పటివరకు 200కు పైగా ట్రిప్పులు వేసింది. వీటిలో భూటాన్, ఇండోనేసియా, సింగపూర్, కెన్యా సహా పాతిక విదేశాలు ఉన్నాయి.సుదూర ప్రయాణాలు పెద్దలకు సవాలే.

ఓ వయసుకు వచ్చాక ఏదో ఒక ఆరోగ్య సమస్య వారిని ఇబ్బందిపెడుతూ ఉంటుంది. అందుకే, పర్యాటక బృందం బాగోగులు చూసుకోవడానికి ఓ నిపుణుడైన కేర్ మేనేజర్ ఉంటాడు. 'ఎన్నో ఏండ్ల నుంచీ కలలుగా మిగిలిపోయిన యాత్రా స్వప్నాలను నిజం చేయడమే మా లక్ష్యం. ప్రయాణికుల భద్రత మా తొలి ప్రాధాన్యం' అంటారు సీనియర్ వరల్డ్ సహ-వ్యవస్థాపకురాలు దీపు. ఇటీవలి పర్యటనలో ఒక యాత్రికుడికి కౌలాలంపూర్‌లో గుండెపోటు వచ్చింది. టూర్ మేనేజర్ అతని సంరక్షణ బాధ్యతలు తీసుకున్నాడు. ప్రాణాలనూ కాపాడాడు. ఇప్పటివరకు 5,000 మంది పెద్దలు 'సీనియర్ వరల్డ్' సేవలను వినియోగించుకున్నారు. చార్జీలు.. ఐదు రాత్రులకు ఒక్కరికి 50,000 రూపాయల నుంచి చార్జీలు మొదలవుతాయి.గురుగ్రామ్‌లో 2006లో ఓ టెలికాం కంపెనీలో పనిచేస్తున్నప్పుడు.. దీపు, గుప్తా తొలిసారి కలుసుకున్నారు. ఇద్దరివీ ఒకే రకం ఆలోచనలు. పెద్దలు తమ జీవితాన్ని తమకు నచ్చినట్టు, ఎవ్వరి మీదా ఆధారపడకుండా గడిపేట్టు ఓ ప్రాజెక్ట్ డిజైన్ చేయాలని భావించారు. తమ కార్పొరేట్ బాధ్యతలను సమన్వయం చేసుకుంటూనే పెద్దల కోసం పనిచేసే దిశగా అడుగులు వేశారు. సాధారణంగా వయసు మీద పడుతున్న కొద్దీ శారీరక, మానసిక సమస్యలు చుట్టుముడతాయి. ఇట్టే కుంగుబాటుకు లోనవుతారు. కాబట్టి, పెద్దలు వృద్ధాప్యాన్ని భారంగా భావించకుండా, దాన్నో సానుకూలమైన మార్పుగా భావించేలా.. తమ సేవలను అందుబాటులోకి తెచ్చారు. వారికి నమ్మకమైన సేవలను అందిస్తూ మన్ననలను చూరగొన్నారు. అలా సీనియర్ వరల్డ్‌ను ఫేస్‌బుక్‌లో అనుసరించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ వచ్చింది. ఇప్పుడు దాదాపు మూడు లక్షలకు చేరుకుంది.దీపు, గుప్తా తమ సంస్థను ఎక్స్‌ప్రెస్, ఎంగేజ్, ఎక్స్‌ప్లోర్, ఎంజాయ్ అనే నాలుగు 'ఈ'ల చుట్టూ నిర్మించుకున్నారు. అన్నట్టు వీరికి 'సిల్వర్ వింగ్స్' అనే యాప్ కూడా ఉంది. దీని ద్వారా వివిధ ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నారు. ఇందులో పజిల్స్, క్విజ్‌లు, ఫిట్‌నెస్ చిట్కాలు, ధ్యానం, ఆరోగ్యానికి సంబంధించిన వీడియోలు ఉంటాయి. అలా వృద్ధులుమానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా తమవంతు ప్రయత్నిస్తున్నారు. సామాజికంగా చురుగ్గా ఉండేందుకు సాయపడుతున్నారు. మలిసంధ్యలో ఉన్నవారికి.. ప్రపంచం ఎంతో అందమైందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. 'ఇలాంటి సంస్థలు అందుబాటులో ఉంటే మన సంశయాలన్నీ పక్కన పెట్టేసి ప్రతి క్షణాన్నీ పరిపూర్ణంగా ఆస్వాదించవచ్చు' అంటారు గురుగ్రామ్‌కు చెందిన 70 ఏండ్ల పరమ్‌జీత్ ఖరల్. ప్రయాణాలు మనిషికి కొత్త గాలిని పరిచయం చేస్తాయి. కొత్త జ్ఞాపకాలను మూటగట్టి ఇస్తాయి. ఈ దశలో వయోధికులకు కావలసింది కూడా ఆ కొద్దిపాటి మార్పే.

# ఈ రహదారి ప్రపంచపు ఎనిమిదో వింత'



తెల్లటి కొండల నడుమ మలుపులు తిరుగుతూ పోతున్న 1300 కిలోమీటర్ల పొడవున్న కారకోరం రహదారి... కేవలం రవాణాకు మాత్రమే కాదు. సాహసాలు చేయాలనుకునే వారికి, ప్రకృతిలోకి పరుగులు తీయాలనుకునే వాళ్లకు స్వాగతం పలుకుతోంది.పర్వతాల మీదుగా వచ్చే చల్లటి గాలి కారు విండోలో నుంచి దూసుకొచ్చి మొహాన్ని తాకుతోంది.పర్వతాల సమూహం మధ్య నుంచి కారు వెళుతోంది. నడి వేసవిలోనూ భూమికి 7వేల మీటర్ల ఎత్తులో ఉన్న కొండ అంచుల మీద మంచు దట్టంగా అల్లుకుంది.హిమానీనదాల నుంచి వస్తున్న నీరు నదిలోని జలచరాలకు కొత్త శక్తిని అందిస్తోంది. పాకిస్తాన్‌లో అత్యంత ఎత్తైన హుంజా లోయకు షాంగ్రిలా అని బ్రిటిష్ నవలా రచయిత జేమ్స్ హిల్టన్ మంచి పేరే పెట్టారు.



నేను కారకోరం హైవే మీదుగా ప్రయాణిస్తున్నాను. ప్రపంచంలోని అద్భుతమైన రాతి ఫలకాల మధ్య నుంచి వెళుతుందీ రహదారి. దీన్ని ప్రపంచ ఎనిమిదో వింతగా భావిస్తుంటారు. ఈ రోడ్‌మీద ప్రయాణించాలనేది చాలా మంది కల.ఇది ఒకప్పుడు సిల్క్‌రోడ్డులో బాగం. ఈ మార్గానికి శతాబ్ధాల క్రితమే పూర్వీకులు పునాదులు వేశారు.అయితే 1978 వరకూ అంతగా అస్థిత్వంలో లేదు. 1978లో 24వేల మంది పాకిస్తానీ, చైనా కార్మికులు 20 ఏళ్ల పాటు ఈ మార్గాన్ని నిర్మించారు. అప్పటి నుంచి వాహనాల రాకపోకల కోసం అధికారికంగా ప్రారంభించారు. దీంతో ఈ మారుమూల ప్రాంతంలో వాణిజ్యం, పర్యటకం, ప్రయాణాలు పెరిగాయి.1300 కిలోమీటర్ల పొడవున్న ఈ రహదారి పాకిస్తాన్ రాజధాని ఇస్లామబాద్ సమీపంలో ఉన్న చిన్న పట్టణం హసన్ అబ్దల్ నుంచి కుంజేరబ్ మీదుగా చైనాలోని షిన్జియాంగ్ ప్రాంతంలో ఉన్న కష్గర్ వరకూ వెళుతుంది. ఒక దేశం నుంచి మరో దేశంలోకి అది కూడా సముద్ర మట్టానికి 4700 మీటర్ల ఎత్తులో నిర్మించిన అతి పెద్ద రహదారి ఇది. ఈ మార్గంలో 194వ కిలోమీటర్ వద్ద హంజా లోయలోకి వెళ్లేందుకు ఈ హైవే దిగి పక్కనున్న మరో రోడ్డులోకి వెళ్లాలి. లోయ చుట్టూ ఉన్న కొండలనే కారకోరం పర్వత శ్రేణిగా పిలుస్తారు. వీటి వల్లనే ఈ రహదారికి ఆ పేరు వచ్చింది. హిమానీ నదాల నుంచి వచ్చే స్వచ్ఛమైనజలాలు, ఆ నీటిని నింపుకున్న సరస్సులు, చుట్టూ మంచు అల్లుకున్న శిఖరాల మధ్య ఉన్న ఈ ప్రాంతం అసాధారణ ప్రకృతి రమణీయతతో మన ప్రయాణాన్ని మరింత ఆహ్లాదకరంగా మారుస్తుంది. ప్రయాణం ముందుకు సాగే కొద్దీ లోయలోని ప్రజల జీవన విధానం, వారి సంప్రదాయాలు ఈ ప్రాంతాన్ని మరింత ప్రత్యేకంగా మారుస్తున్నాయి.

షిన్జియాంగ్- అఫ్ఘనిస్తాన్‌లోని వఖాన్ కారిడార్ మధ్య గిల్గిత్ బాల్టిస్తాన్ ప్రాంతంలో పొదలా అల్లుకుపోయినట్లు కనిపించే హంజావ్యాలీ భౌగోళిక కారణాల వల్ల 20వ శతాబ్ధం వరకూ ప్రపంచానికి దూరంగా ఉంది. మొదట్లో బురుషో, వాఖి తెగలకు ఆవాసంగా ఉన్న ఈ ప్రాంతానికే ప్రత్యేకమైన భాష, సంగీతం, సంస్కృతి, సంప్రదాయం ఉన్నాయి. అవి ఇక్కడే తప్ప పాకిస్తాన్ కానీ, ప్రపంచంలో మరే ప్రాంతంలోనూ కనిపించవు.కారకోరం హైవే ప్రారంభించిన తర్వాత ఈ ప్రాంతం మీద ప్రతికూల ప్రభావం మొదలై, ఇక్కడి పర్యావరణాన్ని ధ్వంసం చేసింది. అంతే కాకుండా ఇక్కడున్న తెగల్లో నుంచి అనేకమంది తమ సంప్రదాయ జీవితాన్ని వదిలేసి కొత్తరకమైన వాటిని అలవాటు చేసుకున్నారు. వసంత కాలానికి స్వాగతం పలుకుతూ స్థానికులు కొన్ని రోజుల పాటు చేసుకునే గియానీ పండగలో బాగంగా సంప్రదాయబద్దమైన దుస్తులు ధరించడం తగ్గిపోయింది.

అయినప్పటికీ కొంతమంది మాత్రం హంజావ్యాలీ సంప్రదాయాన్ని కాపాడేందుకు గట్టిగా కృషి చేస్తున్నారు.విజయనగర సామ్రాజ్యం: దక్షిణ భారతంలో చిట్టచివరి హిందూ సామ్రాజ్యం ఎలా పతనమైంది? తళ్లికోట యుద్ధంలో నలుగురు సుల్తానులు ఏకమై ఎలా ఓడించారు

నా ప్రయాణంలో మొదటి మజిలీ అల్టిట్ గ్రామం. ఈ ఊరిలో 11 వందల ఏళ్ల పైబడిన చరిత్ర ఉన్న కోట నాటి సంస్కృతిని చాటి చెబుతూ సగర్వంగా నిలబడి ఉంది. ఇక్కడున్న ఓ కెఫేలో సంగీత కళాకారుడు ముజిబ్ రుజిక్‌ను కలిశాను. కారకోరం పర్వత శ్రేణిలో 7788 మీటర్ల ఎత్తున్న రకపోషి, 7266 మీటర్ల ఎత్తున్న డిరన్.. మంచు కప్పుకున్న ఈ శిఖరాల మధ్య కెఫే ఉంది. కెఫేకు కొంచెం దూరంలో లెయిఫ్ లార్సన్ మ్యూజిక్ సెంటర్ ఉంది. హంజా వ్యాలీలో తరతరాలుగా వస్తున్న సంప్రదాయ సంగీతాన్ని తర్వాతి తరానికి నేర్పిస్తోంది.మేము సంగీతం మీద ఆధారపడ్డాం, ఎందుకంటే జీవితంలోని ప్రతీ అంశంలోనూ సంగీతం ముడిపడి ఉంది. మీరు వ్యవసాయం చేస్తున్నా లేక గోధుమ పంట కోస్తున్నా మేము సంప్రదాయ పాటలు పాడుతూ ఆ పని చేస్తామని రుజిక్ చెప్పారు. అయితే ఈ తరం వాళ్లకు వాటి గురించి తెలియడం లేదని సంగీతం నేర్పించడంమొదలు పెట్టిన తర్వాత వాళ్లిప్పుడు తమ సంస్కృతి ఎంత ముఖ్యమో తెలుసుకుంటున్నారని ఆయన నాతో అన్నారు.

ఈ మ్యూజిక్ సెంటర్‌ను 2016లో ప్రారంభించారు. అయితే జియా అల్ కరీమ్ పిల్లలకు సంగీతం నేర్పడం మొదలు పెట్టాకనే ఇది పని చేయడం మొదలైందని రుజిక్ వివరించారు. జానపద సంగీతాన్ని హాబీగా ఎంజాయ్ చేస్తున్న అల్టిట్ గ్రామంలో ఇక్కడే పుట్టి పెరిగిన ఉల్ కరీమ్ సంగీతంలో డిగ్రీ సాధించడంతో పాటు అనేక రకాల సంగీత వాద్య పరికరాలను వాయించడంలో నైపుణ్యం సంపాదించారు.

ఇక్కడ ఈ ఘనత సాధించింది ఆయనొక్కరే. 2022లో ఓ మోటార్ సైకిల్ ప్రమాదంలో మరణించే వరకు వందమందికిపైగా విద్యార్థులకు ఆయన సంగీతం నేర్పించారు.విద్యార్థులు సంగీతం నేర్చుకునే గదిలోకి రుజిక్ నన్ను తీసుకెళ్లారు. అదొక ఇల్లులాగే ఉంది. ఆ గదిలో నాలుగు గోడలకు దుషెక్ అని పిలిచే దిండు గలీబులు, దిరోస్ అని పిలిచే దిండ్లు వారగా వేసి ఉన్నాయి. అక్కడ దాదాపు 12 మంది విద్యార్థులు ఉన్నారు. పాకిస్తాన్ జాతీయ అతివాద దేశమైనా హంజా లోయలో ఉదారవాదం, స్వేచ్ఛ ఎక్కువ. ఇస్లాం ఆధిపత్యం ఎక్కువగా ఉన్నా.. ఇస్లాంలోని ఆధునిక తరం సహనం, మహిళల హక్కుల్ని ప్రోత్సహిస్తోంది. ఆడపిల్లలు స్వేచ్ఛగా ఆడుకోవచ్చు, చదువుకోవచ్చు, మహిళలు చాలా మంది యూనివర్సిటీలకు వెళ్లి చదువుకుంటున్నారు. లింగ వివక్ష లేకుండా అన్ని రంగాల్లో అందరికీ అవకాశాలు కల్పించడం అభినందించాల్సిన అంశం. సంగీతం నేర్చుకునేందుకు గదిలో కూర్చున్న వారిలో రుబాబ్ అని పిలిచే వీణ లాంటి వాయిద్యాన్ని పట్టుకున్న బాలికలు కూడా ఉన్నారు.



ముగ్గురు విద్యార్థులు "హరీప్" మ్యూజిక్ గురించి వివరించే క్రమంలో( హంజా ట్యూన్స్‌ని పిలిచే స్థానిక సంప్రదాయ పదం). పొడవాటి, సన్నటి వీణ లాంటి పరికరాన్ని వాయిస్తున్నారు. దానికి సపోర్టివ్‌గా ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో గీతలతో ఉండి డడాంగ్ అని పిలిచే పెద్ద డ్రమ్ము కూడా ఉంది. హంజా లోయలో ఏళ్ల తరబడి వారసత్వంగా వస్తున్న ఆ జానపద ధ్వనులు గాలినంతా ఆవరించి నన్ను మైమరిపించాయి. మరో లోకానికి తీసుకెళ్లాయి. మాటల్లో వివరించలేని అనుభూతిని మిగిల్చాయి.పాత అల్టిట్‌లో రాళ్లు పరిచి ఉన్న బాట మీదుగా మళ్లీ కారకోరం హైవే మీదకు వచ్చాను. అక్కడ నుంచి స్థానికంగా గొజాల్ అని పిలిచే అప్పర్ హంజాలోకి అడుగు పెట్టాను.సెంట్రల్ హంజాలో ఉన్న సంస్కృతి సంప్రదాయాలే పాటిస్తున్నప్పటికీ గొజాలీలు వాఖి భాష ఎక్కువగా మాట్లాడుతున్నారు. వీరు వందల ఏళ్ల క్రితం పక్కనే ఉన్న వఖాన్ కారిడార్ నుంచి ఇక్కడకు వలస వచ్చి ఉండవచ్చు. రహదారి ప్రారంభించకముందు హంజాలోని ఈ రెండు ప్రాంతాల్లో ఒక దాని నుంచి మరొక దానికి చేరుకోవడానికి రోజులు పట్టేది. అయితే ఇప్పుడు గంటలోపే చేరుకోవచ్చు. ఈ ప్రాంతంలోకి అడుగు పెట్టగానే దట్టమైన నీలి రంగులో ఉన్న అట్టాబాద్ సరస్సు నాకు స్వాగతం పలికింది.అట్టాబాద్ సరస్సు సహజంగా ఏర్పడింది కాదు. దాని వెనుక ఓ విషాదం ఉంది. ఈ సరస్సు ప్రకతి శోభతో కళకళలాడుతోంది. 2010 జనవరి 4న పెద్ద కొండ చరియ విరిగిపడటంతో కొన్ని రాళ్లు హంజా నది ప్రవాహానికి అడ్డుగా పడిపోయాయి. అది అట్టాబాద్ సరస్సుని సృష్టించింది. ఇప్పుడా సరస్సు చుట్టూ ఖరీదైన హొటళ్లు ఏర్పడ్డాయి. కొండచరియలతో ధ్వంసమైన గ్రామం పేరే సరస్సుకు పెట్టారు. ఇప్పుడా గ్రామం హంజా లోయ ఆధునికతకు, మార్పుకు పోస్టర్ బాయ్‌లా కనిపిస్తోంది. కారకోరం హైవే చైనా- పాకిస్తాన్ ఫ్రెండ్‌షిప్ టన్నెల్స్ పేరుతో ఐదు సొరంగ మార్గాలను 2015లో నిర్మించారు. అవి ఈ మారుమూల ప్రాంతంలో కాకుండా... ఏదో ఒక అత్యాధునిక నగరంలో నిర్మించిన వాటిలా ఉన్నాయి. రోడ్డు విడిచి కొన్ని కిలోమీటర్లు వెళ్లిన తర్వాత నాకు బాజ్‌లాంజ్ కెఫే కనిపించింది. స్థానిక మహిళలే ప్రారంభించి, నిర్వహిస్తూ, స్థానిక వంటకాలు వడ్డిస్తున్న ఇలాంటి రెస్టారెంట్ కోసమే నేను వెదుకుతున్నాను. పాకిస్తానీ వంటకాల్లో మసాలా ఘాటు ఎక్కువగా ఉంటుంది. అయితే హంజా వంటకాల్లో మాత్రం అది పుదీనా వాసనను దాటి బయటకు రాదు. పైగా చాలా రుచికరంగా ఉంటుంది. కొన్ని వంటల్లో ఆలివ్ నూనె జడల బర్రె మాంసం ఉంటాయి. నేను మూల్ ( పాలతో చేసిన చీజ్, చక్కెర, యాపిల్ వెనిగర్‌తో చేసిన వంటకం), గిల్మండి( పల్చటి రొట్టె ముక్కల మధ్య వెన్న, కొన్ని గింజలు పెట్టి చేసే శాండ్ విచ్ లాంటిది) కోసం ఆర్డర్ చేశాను. "సంప్రదాయ వంటలు దాదాపు అంతరించే దశలో ఉన్నాయి. ఎందుకంటే మా పిల్లలు ఈ వంటలను ఇష్టపడటం లేదు. వాటినెవరూ చెయ్యడం లేదు. దాంతో మేము వాటిని వండటం మొదలు పెట్టాము. మాతో మరి కొంతమంది మహిళలు కలిశారు. సంప్రదాయ వంటకాలను రుచి చూడటానికి స్థానికులు బాగానే వస్తున్నారు" అని సుల్తానా నాతో చెప్పారు. ఈ ప్రాంతంలో ప్రాచీనమైన అడవి పువ్వు బాజ్‌లంజ్ పేరు మీద స్థాపించిన ఈ రస్టాంట్‌లో ఇదే పేరుతో తయారు చేసిన టీ కూడా తాగాను.గొజల్‌లో ప్రత్యేకించి గుల్మిట్‌లో ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్య ఎక్కువని నాకు అప్పుడే తెలిసింది. పాకిస్తాన్‌లో కార్మికశక్తిలో మహిళల వాటా 20 శాతం మాత్రమే. ఇది ప్రపంచంలనే అతి తక్కువ. అయితే హంజావ్యాలీలో మాత్రం మహిళలు రెస్టారెంట్లు, షాపులు నిర్వహించడమే కాకుండా కార్పెంటర్లుగా కూడా పని చేస్తున్నారు. సుల్తానా, బేగం రెస్టారెంట్‌కు కొంచెం దూరంలో చర్చ్ ముందు వైపున పైబాగంలో కనిపించే కోన్ లాంటి లాంటి నిర్మాణం మహిళా సాధికారతకు మరో ఉదాహరణ. 400 ఏళ్ల నాటి ఇంట్లో కోర్గాహ్ అనే కార్పెట్ ఫ్యాక్టరీని మహిళలే నడుపుతున్నారు.

నేను ఆ ఇంట్లోకి అడుగు పెట్టగానే ఐదుగురు మహిళలు విశాలమైన గదిలో కూర్చుని పని చేస్తున్నారు. వారి చుట్టూ అల్లిన రగ్గులు గోడకు వేలాడ దీసి ఉన్నాయి. వాళ్లు అంతర్జాతీయ అవార్డులు గెలుచుకున్న సమయంలో తీసిన ఫోటోలు కూడా గోడకు వేలాడుతున్నాయి."మేము 1998లో మొదలు పెట్టాం, అప్పట్లో కారకోరం ప్రాంత అభివృద్ధి సంస్థ 30 మంది మహిళలకు శిక్షణ ఇచ్చిందని షమినా బానో నాతో చెప్పారు. ఈ గ్రామంలోనే పుట్టి పెరిగిన ఆమె కోర్గాహ్‌ను నడిపిస్తున్నారు. గుల్మిట్‌లో, మొత్తంగా చెప్పాలంటే ఈ ప్రాంతంలోనే రగ్గుల తయారీలో శిక్షణ తీసుకున్న తొలి మహిళ ఆమె. వందల మందితో కలిసి పని చేశారు. కారకోరం హైవే మీద ప్రస్తుతం ఈ రగ్గుల ఫ్యాక్టరీ సుప్రసిద్ధ పర్యటక ప్రాంతం. అంటే దీనర్థం అంతరించిపోతున్న రగ్గులు, కార్పెట్ల అల్లకాన్ని కాపాడటంతో పాటు ఈ మహిళలు తమ కుటుంబాల పోషణ బాధ్యతంతా తమ భుజాల మీద మోస్తున్నారు.సంప్రదాయ రగ్గులను వాఖి భాషలో షర్మా లేదా ప్లాస్ అని పిలుస్తారు. వీటిని జడల బర్రె లేదా మేక వెంట్రుకలతో తయారు చేస్తారు. ఇవి వందల ఏళ్లుగా మా సంస్కృతిలో భాగం. మేము శిక్షణ తీసుకోవడానికి ముందే ఉన్నాయని బానో చెప్పారు. పర్వత ప్రాంతాల్లో పెరిగే ఐబెక్స్ అనే మేకను పోలిన డిజైన్‌తో ఆమె ఓ రగ్గును తయారు చేస్తున్నారు.ఒక గంట తర్వాత సెంట్రల్ హంజాకు వెళ్లేందుకు బయల్దేరాను. పస్సు కోన్స్ ఇల్లు క్రమేపీ నా కంటి చూపు నుంచి దూరమైంది. వంపులు తిరిగిన రోడ్డు పొడవునా ఆవులు, మేకలు కనిపిస్తూనే ఉన్నాయి. కొంతమంది పెద్దవాళ్లు తమ వీపుపై ఉన్న చెక్క అరల్లో గడ్డి మోపుల్ని మోసుకెళుతున్నారు. ఆధునికత సృష్టిస్తున్న అలజడికి దూరంగా హంజా వ్యాలీ ప్రజల సంప్రదాయ జీవితంలో మరో కోణం ఇది.నిర్మాణపరంగా అద్భుతంగా ఉండే కారకోరం హైవే హంజా వ్యాలీ ప్రజలు లేకపోతే కళా విహీనంగా కనిపిస్తుంది. అత్యాధునికంగా నిర్మించిన ఆ సొరంగాలలో నుంచి తిరిగి వెళుతున్నప్పుడు రుజిక్ చెప్పిన ఓ మాట గుర్తుకొచ్చింది. మేము మా సంస్కృతిని 60 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల నుంచి రక్షించుకుంటూ వస్తున్నాం.... అదే ఆ మాట.అత్యాధునికంగా నిర్మించిన ఆ సొరంగాల గుండా తిరిగి వెళుతున్నప్పుడు అనేక మంది సంస్కృతి పరిరక్షకుల గురించి ఆలోచించాను. హంజా వ్యాలీలో వాళ్లను నేను కలుసుకున్నాను. సంగీత కళాకారుల నుంచి స్థానిక వంటవాళ్లు, కళాకారులు ఇలా ఎంతో మంది. భవిష్యత్‌లో ఇక్కడికొచ్చే పర్యటకులు కూడా ఈ కారకోరం హైవేను ప్రత్యేకంగా మారుస్తున్న వాళ్లను కలిసి, వారి అనుభవాలను పంచుకుంటారనే ఆశతో ఉన్నాను.ఈ విశాలమైన రహదారి ప్రపంచంలోని అనేక హైవేలలో ప్రముఖమైనది. వాహనాల్లో వెళ్లే వారికి సాహసాలు చేసే ప్రయాణికులకు మంచి జ్ఞాపకాల్ని అందిస్తుంది.

## ఎడిటోరియల్

# దక్షిణాదిన భాషా వివాదం, బిజెపి పాచిక

కమల్‌హాసన్, మణిరత్నం కాంబినేషన్లో దశాబ్దాల తర్వాత వచ్చిన సినిమా 'థగ్ లైఫ్' సరిగ్గా ఆడకపోయినా ఆ నేపథ్యంలో అనుకోకుండా వచ్చిన ఒక వివాదాన్ని మాత్రం బిజెపి బాగా పెద్దది చేస్తున్నది. కర్ణాటక తప్ప మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లో తనకంటూ పెద్ద పునాది లేని బిజెపి ఆ ఒక్కచోట మళ్లీ పుంజుకోవడానికి ఈ వివాదాన్ని సాధనంగా చూస్తున్నదా అని సందేహం కలుగుతుంది. అదే సమయంలో%తమిళ, కన్నడ భాషల అనుబంధం గురించి కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యల నిజానిజాలు కూడా ప్రజలు ఆలోచిస్తున్నారు. ఆ అంశంలో మరింత స్పష్టత కోసం ప్రయత్నించవచ్చు. విమర్శించుకోవచ్చు. అంతేకానీ ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య విభేదాలు, వివాదాలు పెంచాలని చూడటం మటుకు వాంఛనీయం కాదు. నటుడు ప్రకాష్‌రాజ్ లాగే కమల్‌హాసన్ కూడా- ప్రధానంగా తమిళనాడులో బిజెపి కూటమికి, దాని మత రాజకీయాలకు వ్యతిరేకంగా నిలబడుతున్న వ్యక్తి. మొదటి లోక్‌సభ ఎన్నికల్లో డిఎంకె కూటమిని బలపరిచి తన మక్కల్ నీది మయ్యం పార్టీని పోటీకి దూరంగా ఉంచారు. ప్రస్తుతం ఆయన తమిళనాడు ఇండియా వేదిక రాజ్యసభకు పంపిస్తున్నది. ఆయన మాటలపై మంట పెట్టడంలో బిజెపికి ఆ కడుపు మంట కూడా ఉంటుందనేది స్పష్టం. ప్రకాష్‌రాజ్ విషయంలోనైతే ఎప్పటికప్పుడు దాడి చూస్తూనే ఉంటాం. ఇంటింటికి సింధూరం తీసుకువెళ్తామని ఈ మధ్య మోడీ చేసిన వ్యాఖ్యపై ఆయన స్పందిస్తూ 'ఈ వృద్ధుడు కుంకుమ తీసుకుపోతే ఎవరు తీసుకుంటారని' ప్రశ్నించారు. భాషా పరంగా గాని, సంప్రదాయ కోణంలో కానీ ఈ మాటల్లో పెద్ద తప్పేమీ లేదు. అయినా అదేదో భారతీయ మహిళలను కించపరిచినట్టుగా రభస చేయడానికి విఫల యత్నం చేసింది.ప్రేమ పూర్వకంగానే%తన సినిమా ప్రమోషన్‌లో భాగంగా మీడియా షో నిర్వహించిన కమల్‌హాసన్ వాస్తవానికి బహు భాషా నటుడు. దక్షిణాదిన అన్ని భాషల్లోనూ ఆయన చిత్రాలు విజయవంతం కావడమే కాదు, 50 ఏళ్ల కిందటే హిందీలోనూ సత్తా చూపిన ప్రతిభావంతుడు. ఆ మాటకొస్తే ఆయన సమకాలికుడైన రజనీకాంత్ అసలు కన్నడ సీమ నుంచే వచ్చినవారు. కన్నడం, తమిళం ఒకటేనంటూ అనుబంధం చాటడానికి కమల్‌హాసన్ ఉత్సాహంలో తమిళం నుంచి కన్నడం పుట్టిందని భాషావేత్తలు చెప్పారని అన్నారు. ఆయన ఈ మాటలు అన్నప్పుడు పక్కన ప్రఖ్యాత కన్నడ హీరో రాజ్‌కుమార్ పుత్రుడైన శివరాజ్ కుమార్ కూడా ఉన్నారని గుర్తుంచుకోవాలి. కావేరి జలాలతో సహా రెండు రాష్ట్రాల మధ్య కొన్ని సమస్యలు ఉన్న మాట నిజమైనా అనుబంధం కూడా చాలా ఎక్కువ. తాను ఆ స్నేహభావాన్ని చాటడానికే మాట్లాడానని కమల్ పదే పదే వివరించారు. అయినా ఆయన కన్నడాన్ని అవమానించారని, క్షమాపణలు చెప్తే తప్ప సినిమా విడుదల కానీయబోమని ఈ వర్గాలు రభస సృష్టించాయి. ప్రధాన ప్రతిపక్షమైన బిజెపి ఈ వైఖరి తీసుకున్నప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా కొంతవరకూ అదే తరహాలో మాట్లాడారు. వీటన్నిటి తర్వాత%కమల్‌హాసన్ ఆ మాటలు వెనక్కు తీసుకుంటేనే ఆయన సినిమా కన్నడ వెర్షన్ విడుదలకు ఒప్పుకుంటామని కర్ణాటక ఫిలిం ఛాంబర్ షరతు పెట్టింది. తాను ప్రేమతో ఆ మాట అన్నాను తప్ప మరో విధంగా కాదని, ప్రేమ క్షమాపణలు చెప్పదని కమల్ స్పష్టీకరించారు. ఆశ్చర్యం ఏమంటే కర్ణాటక హైకోర్టు కూడా దీనిపై అవసరాన్ని మించి స్పందించడమే కాక క్షమాపణలు చెప్పి తీరాలని సూచించింది. మీరు ఏమైనా చరిత్రకారులా భాషానిపుణులా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. సంస్కృతి, మతం పేరుతో కీలక పదవుల్లో ఉన్న నాయకులు రకరకాలుగా మాట్లాడినప్పుడు మిన్నకుండిపోయిన ఉన్నత న్యాయస్థానాలు సమస్య లేని చోట వివాదం పెంచే వ్యాఖ్యలు చేయడం ఇక్కడ గమనించవచ్చు. అయితే ఆయన తన చిత్రాన్ని కన్నడలో విడుదల చేయరాదని క్షమాపణల ప్రసక్తి లేదని ప్రకటించారు. అదే సమయంలో తన స్నేహపూర్వక వ్యాఖ్యలను వివరిస్తూ చాంబర్‌కు లేఖ కూడా రాశారు. ఈ లోగా ఇతర రాష్ట్రాలలో ఆ చిత్రం విడుదల, విఫలం కూడా సంభవించాయి.ఇంతకూ మనం ఆ వ్యాఖ్యలను ఎలా చూడాలి? దక్షిణాది భాషలైన తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, తుళు ఒకే కుదురు నుంచి వచ్చాయని భాషావేత్తలు మొదటి నుంచీ భావిస్తున్నారు. అదే ఆది ద్రావిడ భాష. ఈ క్రమంలో ముందు తమిళ భాష విడిపోయిందని ఒక బలమైన అభిప్రాయం ఉంది. తమిళ భాషా సాహిత్య ఆధారాలు మిగిలిన వాటికంటే ప్రాచీన కాలం నుంచి లభ్యం కావడం ఇందుకు ప్రధాన కారణం. క్రీస్తుపూర్వం సంగం సాహిత్యం అనేది తమిళంలో తొలి వారసత్వంగా పరిగణిస్తారు. ఇందులో బౌద్ధ, జైన కథలు కూడా అనేకం ఉంటాయి. కన్నడంలో 8వ శతాబ్ది నుంచి సాహిత్యం లభిస్తున్నది. తెలుగుకు వస్తే 11వ శతాబ్ది నాటి నన్నయ్య భారతాన్ని ఆదికావ్యమంటూ ఇటీవల వరకు గొప్పగా చెప్పేవారు. 1000 ఏళ్ల తెలుగు సాహిత్యం అన్న మాట అలా పుట్టిందే. ఈ మూడు భాషలు ఒకదాని నుంచి ఒకటి వచ్చాయని చెప్పడానికి ఆధారాలు లేకపోయినా అన్ని ఒకే కుదురు అన్నది మాత్రం దాదాపు కచ్చితంగా ఒప్పుకున్నదే. భారతదేశంలోనే ప్రఖ్యాతిగాంచిన భాషావేత్త డాక్టర్ భద్రిరాజు కృష్ణమూర్తి దగ్గర నుంచి పాశ్చాత్య పరిశోధకుల వరకు ఈ అంశాన్ని ధ్రువీకరించారు. బహుశా కమల్ ఉద్దేశం కూడా ఇదే అయి ఉండవచ్చు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల దోపిడీ



విద్యుత్ నేడు నిత్యవసరంగా, అత్యవసరంగా మారిపోయింది. అందుకే ప్రతి రోజు, ప్రతి గంట, ప్రతి మనిషిని, ప్రతి పనిలోనూ దోపిడీ చేయడానికి వీలుండే విద్యుత్‌పై పాలకులు, కార్పొరేట్ల చూపు పడింది. అందులో భాగంగానే ప్రభుత్వ అండతో అదానీ సంస్థ సిబ్బంది మీ ఇంటికి విద్యుత్ స్మార్ట్ మీటర్ బిగించడానికి వస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త! బాగున్న డిజిటల్ మీటర్లను తొలగించి ప్రజల కళ్ళుగప్పి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. ముందు ప్రభుత్వ కార్యాలయాలకు, ఆ తదుపరి షాపులు, పరిశ్రమలు, సంస్థలకు బిగించారు. ఇప్పుడు నివాస గృహాలకు పెడుతున్నారు. వినియోగదారుల ముందస్తు అనుమతి లేకుండా, మోసపూరిత మాటలతో, బెదిరింపులతో మీటర్లు బిగిస్తున్నారు. అదానీ కంపెనీకి మీటర్ల ఏర్పాటు, పదేళ్ల పాటు నిర్వహణ డి.బి.ఎఫ్.ఒ.ఒ.టి (డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) పద్ధతిలో కాంట్రాక్టును కట్టబెట్టారు. తొలి దశలో 41 లక్షల కనెక్షన్లకు మీటర్లు పెడుతున్నారు. దశలవారీగా రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు మీటర్లు బిగిస్తారు. ఇది మీటర్ మార్పు మాత్రమే కాదు. విధానం మార్చే కుట్ర ఇందులో ఇమిడి ఉంది. విద్యుత్ రంగాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రైవేటీకరణకు ఇది ఒక మెట్టు. దీని పేరే ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్. సెల్‌ఫోన్ తరహాలో ముందుగానే డబ్బు చెల్లించి చార్జింగ్ చేయించుకోవాలి. అప్పుడే కరెంటు వస్తుంది. ముందు రూ.500 తగ్గకుండా బ్యాలెన్స్ వేయించుకోవాలి. బ్యాలెన్స్ అయిపోగానే మళ్ళీ డబ్బు చెల్లించి రీచార్జి చేయించుకోవాలి. లేనియెడల కరెంటు నిలిచిపోతుంది. చీకటే గతి. ప్రస్తుతం నెల తర్వాత రీడింగ్ తీస్తారు. బిల్లు ఇస్తారు. 15 లేదా నెల రోజుల లోపు బిల్లు కట్టవచ్చు. ఇప్పుడు ముందే బిల్లు కట్టాలి. పెట్టుబడి పెట్టాలి. అందరికీ ఇది భారమే. ఇక ఇంటికి వచ్చి రీడింగ్ తీయరు. బిల్లు ఇవ్వరు. కంపెనీవారే ఆన్‌లైన్‌లో బిల్లు పంపుతారు. తప్పులు వచ్చినా సమాధానం చెప్పే నాథుడు ఉండరు. జవాబుదారీతనం ఉండదు. ఎప్పుడు, ఎంత రేటు వసూలు చేస్తారో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ ప్రీపెయిడ్ పద్ధతితో దేశంలో రూ.23 లక్షల కోట్ల ముందుగానే జనం నుండి బడా కంపెనీలు వసూలు చేస్తాయని ఒక అంచనా.
ఈ మీటర్ ద్వారా గంట, గంటకు రీడింగ్ తీయవచ్చు. ఈ టెక్నాలజీని మన జేబులు ఖాళీ చేయటానికి వినియోగిస్తారు. ఏనాడూ మనం చూడని విధంగా.. పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటు, వేసవి కాలం ఒక రేటు, చలికాలం మరొక రేటు వసూలు చేయటం దుర్మార్గం కాదా? "టైం ఆఫ్ ది డే" విధానం పేరుతో ఒక రోజుని 4 భాగాలుగా విడగొడతారు. ప్రతి సమయానికి ఒక రేటు నిర్ణయిస్తారు. సాయంత్రం 6 గంటల నుండి 10 గంటల మధ్య ఎక్కువ కరెంటు వినియోగిస్తారు కాబట్టి, ఆ సమయంలో మరింత ఎక్కువ చార్జీలు గుంజుతారు. వేసవి కాలంలో అందరూ ఎక్కువ కరెంటు వినియోగించక తప్పదు. అందుకే ఆ సమయంలో అడ్డగోలుగా రేట్లు వసూలు చేస్తారు. ప్రతిరోజు మన బ్యాలెన్స్‌లో వారు నిర్ణయించిన రేటు ప్రకారం డబ్బు కట్ అయిపోతూ ఉంటుంది.సింగిల్ ఫేజ్ మీటర్‌కు రూ.8,927 త్రీ ఫేజ్ మీటర్‌కు రూ.17,286 అదానీ కంపెనీకి జనం చెల్లించాలి. జిల్లాలను బట్టి రేట్లు తేడాలు ఉంటాయి. మళ్లీ నిర్వహణ ఖర్చులు, అదనపు పరికరాల ఖర్చులు కూడా కలపవచ్చు. ప్రజల కళ్ళు కప్పి 93 నెలలలో వాయిదాల పద్ధతిలో నుండి వసూలు చేస్తారు. రాష్ట్రంలోని రెండు కోట్ల మీటర్లకు దాదాపు రూ.25 వేల కోట్ల భారం జనం నెత్తిన పడుతుంది. బాగున్న పాత మీటర్లు వృథాగా పడేస్తారు. మీటర్లు తయారు చేసేది, బిగించేది, నిర్వహించేది సర్వం అదానీ కంపెనీదే. వారిని బాగు చేయటానికి మన ఇళ్లల్లో మీటర్లు పెట్టడానికి అంగీకరించాలా?ఈ స్మార్ట్ మీటర్లు ఎ.ఎం.ఐ (అడ్వాన్స్‌డ్ మీటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), ఎ.ఎం.ఆర్ (ఆటోమేటిక్ మీటర్ రీడింగ్) టెక్నాలజీ తో ఉంటాయి. మన ఇంటిలోని స్మార్ట్‌మీటర్‌కు, అదానీ కంపెనీకి వైర్‌లెస్ ద్వారా అనుసంధానం చేస్తారు. కంట్రోల్ మొత్తం ప్రైవేటు సంస్థ చేతిలో ఉంటుంది. విద్యుత్ వినియోగాన్ని, డబ్బు వసూళ్లను వారే నియంత్రిస్తారు. పెత్తనం మొత్తం వారిదే. రిమోట్ ద్వారా ఆపరేట్ చేయవచ్చు. ఏ అక్రమానికైనా పాల్పడవచ్చు. మన బిల్లు ఎంతైనా పెంచేయవచ్చు. మన రీడింగ్‌ను అడ్డగోలుగా మార్చవచ్చు. మనం చేయగలిగేదేమీ ఉండదు. ఇప్పటికే టెలి సంస్థలు రిలయన్స్, ఎయిర్‌టెల్ తదితర కంపెనీలు రకరకాల ప్యాకేజీలతో ఇష్టారాజ్యంగా రేట్లు పెంచేస్తున్నాయి. ఫిర్యాదులపై స్పందన ఉండదు. రేపు కరెంటు గతీ అంతే.
ఇంతే కాదు విద్యుత్ ఉత్పత్తి ఇప్పటికే సగభాగం బడా కంపెనీల చేతుల్లోకి వెళ్ళిపోయింది. ఇప్పుడు పంపిణీ కూడా అదానీ వంటి బడా కంపెనీలు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, నిర్వహణ ద్వారా ప్రవేశిస్తాయి.మన సొమ్ముతో ప్రభుత్వం వేసిన విద్యుత్ లైన్లు, స్తంభాల నుండి ప్రైవేట్ కంపెనీలు మనకు విద్యుత్ సరఫరా చేస్తాయి. స్మార్ట్ మీటర్లు బిగిస్తాయి. బిల్లులు వసూలు చేసుకుంటాయి. వినియోగదారులకే కాదు, ఉద్యోగులకు కూడా భద్రత, రక్షణ ఉండవు.కేంద్రంలోని బిజెపి, మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు దోచిపెడుతోంది. ప్రభుత్వ సంస్థలను తెగనమ్ముతోంది. అందులో భాగంగానే విద్యుత్ రంగంలోనూ సంస్కరణలను ప్రవేశపెట్టింది. కరోనా వంటి కష్ట కాలంలోనూ ఈ సంస్కరణల అమలుకు కర్కశంగా పూనుకున్నది. కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలు చేయడానికి పూనుకుంటున్నది. చట్టం మార్పులు చేయక ముందే నిబంధనలను అడ్డగోలుగా మార్చేసింది. ఆత్మ నిర్భర్ భారత్ పేరుతో అప్పులు, నిధులు ఎరచూపి రాష్ట్ర ప్రభుత్వాలను లొంగదీసుకున్నది. నాటి వైసిపి, జగన్ ప్రభుత్వం ప్రమాదకర సంస్కరణలను గుడ్డిగా ఆమోదించింది. నేడున్న టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం.. గత వైసిపి ప్రభుత్వ బాటలోనే మోడీ కనుసన్నల్లో సాగుతోంది. దేశంలోని వినియోగదారులందరికీ స్మార్ట్ మీటర్లు మూడు సంవత్సరాల్లో బిగించాలని 2021 ఆగస్టు 17న కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీచేసింది. విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణ, ఉచిత విద్యుత్ పథకాల తొలగింపు, పేదలకు తక్కువ రేటుకి విద్యుత్ అందించే క్రాస్ సబ్సిడీ విధానం రద్దు, అందరికీ ఒకటే స్లాబ్, స్మార్ట్ మీటర్లు బిగించాలని కేంద్రం తాఖీదులు ఇచ్చింది. అందుకు ఆర్డిఎస్ఎస్ (రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్) పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పాపాలకు ప్రధాన బాధ్యత కేంద్రం, బిజెపి, మోడీదే. నాటి వైసిపి, బిజెపి ప్రభుత్వాలు కుమ్మక్కు అయ్యి రాష్ట్రంలోని 18 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగింపుకు రంగం సిద్ధం చేశారు. ఒక్కొక్క మీటరు ఖర్చు, నిర్వహణ కలిపి రూ.35 వేల రేటు నిర్ణయించారు. ఇదొక భారీ కుంభకోణం. అదానీకి, తమ బినామీ కంపెనీ షిరిడి సాయి ఎలక్ట్రికల్ సంస్థలకు రూ.13,252 కోట్ల కాంట్రాక్టులు కట్టబెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆగ్రహించారు. ఇక గత్యంతరం లేని స్థితిలో పంపు సెట్లకు మీటర్లబిగింపు తాత్కాలికంగా ఆగింది. దొడ్డి దారిన మరో రూపంలో ఉచిత విద్యుత్ కు ఎసరు పెట్టటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వ్యవసాయానికే కాకుండా నివాస గృహాలకు, షాపులకు, సంస్థలకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించడానికి వైసిపి పాలనలోనే గుట్టు చప్పుడు కాకుండా టెండర్లు పిలిచారు. తొలి దశలో 41 లక్షల మీటర్లు బిగించడానికి అదానీకి కాంట్రాక్టులు కట్టబెట్టారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని నాడు లోకేష్ యువ గళం పాదయాత్రలో పిలుపునిచ్చారు. టిడిపి నేతలు హైకోర్టులో కేసులు వేశారు. నేడు అదే టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం మీటర్లను బిగించడం మోసపూరితం, నమ్మకద్రోహం.స్మార్ట్ మీటర్లపై పాలకులు, అధికారులు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. ముందు కార్యాలయాలకే అన్నారు. ఆ తర్వాత షాపులతో ఆగుతుందన్నారు. ఇప్పుడు ప్రతి ఇంటికి బిగిస్తున్నారు. అయితే ప్రజలను మోసం చేయటానికి ముందుగా అమృత్ పథకం అమలు జరుగుతున్న నగరాలకే పరిమితం అని, కొన్ని జిల్లాలలో 200 యూనిట్ల పైన వినియోగించే ఇళ్ళకే బిగిస్తామని, మరికొన్ని చోట్ల అపార్ట్‌మెంట్ల వరకే పెడతామని%ఇలా పలు రకాల మాటలతో వంచిస్తున్నారు. గతంలో 18 లక్షల వ్యవసాయ పంపుసెట్ల మీటర్లకు, నేడు 41 లక్షల నివాసాల మీటర్లకు కాంట్రాక్టులు ఇచ్చారు. తరువాత దశలవారీగా ప్రతి ఇంటికి మీటర్ బిగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు ఇచ్చాయి. నాడు వైసిపి, నేడున్న కూటమి ప్రభుత్వాల విజ్ఞప్తి మేరకు విద్యుత్ నియంత్రణ మండలి నిబంధనలు, రెగ్యులేషన్‌లకు సవరణలు చేసింది (గెజిట్ నంబర్ 921, 923, 924 తేదీ.25-2-2025). అందులో ప్రతి ఇంటికి మీటర్ బిగించాలని పేర్కొన్నారు. మీటర్ బిగించి తొలుత పాత పద్ధతిలోనే బిల్లులు వసూలు చేస్తారు. అన్ని ఇళ్లకు బిగించిన తర్వాత ప్రీపెయిడ్ పద్ధతి అమల్లోకి వస్తుంది. మీటర్ ఉచితమని నమ్మబలుకుతున్నారు. కానీ 93 వాయిదాలలో నెలవారీ బిల్లులలో వసూలు చేసుకునే ఒప్పందాలు అయిపోయాయి. మీటర్ ఖర్చు వినియోగదారుడే భరించాలని లేదా అద్దె రూపంలో వసూలు చేయాలని సవరించిన నిబంధనలలో స్పష్టంగా పేర్కొన్నారు.
స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ చోరీ ఆగుతుందని, విద్యుత్ నష్టాలు తగ్గుతాయని, బిల్లుల ఎగవేత ఆగుతుందని చెప్పే మాటలన్నీ బూటకమే. బడా సంస్థలకు, కొత్తగా పెట్టే కంపెనీలకు విద్యుత్ రాయితీలు ప్రభుత్వాలు ప్రకటించాయి. తక్కువ రేటుకు వీరికి విద్యుత్ ఇస్తారు. స్మార్ట్ మీటర్ల వలన ఆదాయం పెరిగేది అదానీకి, కార్పొరేట్లకు మాత్రమే. నష్టపోయేది మాత్రం ప్రజలే.ఇప్పటికే పెరిగిన విద్యుత్ బిల్లులతో సామాన్య జనం గగ్గోలు పెడుతున్నారు. కరెంటు చార్జీలు పెంచేది లేదని, బాదుడు ఆపుతామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. 9 నెలల్లోనే రూ.15,485 కోట్ల సర్దుబాటు చార్జీల భారం మోపింది. 4 రకాల అదనపు సర్దుబాటు చార్జీలు, 2019, 22, 23, సంవత్సరాల్లో వినియోగించిన కరెంటుపై మళ్లీ అదనంగా బాదుతున్నారు. ఈ బాదుడుకి స్మార్ట్ మీటర్ల దోపిడీ తోడయ్యింది. విద్యుత్ రంగం ప్రభుత్వం చేతిలో ఉంటే అడగటానికైనా అవకాశం ఉంటుంది. అదాని వంటి బడా కంపెనీల చేతిలోకి వెళితే మనం ప్రశ్నించే అవకాశం కోల్పోతాం.ఈ భారాలకు కారణం మీరంటే, మీరని వైసిపి, తెలుగుదేశం పార్టీలు ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నాయి. ఈ భారాలకు, స్మార్ట్ మీటర్ల బాగోతానికి, అదాని, కార్పొరేట్ల దోపిడీకి బాధ్యత..బిజెపి, టిడిపి, జనసేన, వైసిపి అందరిది. వీరందరూ దోషులే. 7 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని ఆదానీ సంస్థకు "సెకి" సంస్థ ద్వారా కట్టబెట్టారు. రూ.1750 కోట్ల జగన్ ప్రభుత్వం లంచాలు తీసుకుని ఈ ఒప్పందం చేసిందని అమెరికా కోర్టులో సాక్ష్యాధారాలతో విచారణ జరుగుతున్నది. అయినా చంద్రబాబు ప్రభుత్వం జగన్, అదానీ పైన కనీసం కేసు కూడా పెట్టలేదు. చర్యలు తీసుకోలేదు. ఈ ఒప్పందం వలన రాబోయే 25 ఏళ్లలో రూ.లక్షా 20 వేల కోట్ల భారం ప్రజలపై పడుతుందని చెప్పిన చంద్రబాబు ఈ అక్రమ ఒప్పందాన్ని కొనసాగించటం సిగ్గుచేటు. టిడిపి, జనసేన, వైసిపి, బిజెపి కుమ్మక్కయ్యాయి. తమ అవినీతిని కాపాడుకుంటున్నారు. అదానీని రక్షిస్తున్నారు. ప్రజలను పీడించుకు తింటున్నారు. వీరందరిదీ ఒకటే దారి.ఇలా భరించాల్సిందేనా? మరో మార్గం లేదా? కచ్చితంగా మార్గం ఉంది. ప్రజలందరూ చైతన్యవంతులు అవ్వాలి. స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే ఉమ్మడిగా ఎదుర్కోవాలి. తిప్పి కొట్టాలి. రైతులు తిరగబడితే పంపు సెట్లకు మీటర్లు ఆగాయి. ఢిల్లీలో రైతులు పోరాడితే కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలు ఆగాయి. పలు రాష్ట్రాలలో విద్యుత్ ఉద్యోగులు పంపిణీ ప్రైవేటీకరణపై సమ్మెలు, ఆందోళనలు చేయగా ప్రభుత్వాలు వెనకంజ వేశాయి. రాష్ట్రంలో పోరాడితే చెత్త పన్ను రద్దయింది. ముందే మేలుకుందాం. స్మార్ట్ మీటర్లను అడ్డుకుందాం. ఇళ్లకు స్మార్ట్ మీటర్లను ప్రభుత్వం ఆపాలి. షాపులకు, సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలి. సర్దుబాటు చార్జీల భారం రద్దు చేయాలి. విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలి. ప్రజా వ్యతిరేక సంస్కరణలు ఆపాలి. విద్యుత్ ప్రమాదాలపై తొలి నుండి సిపిఎం, వామపక్షాలు పోరాడుతున్నాయి.

# అమెరికన్ అణు రియాక్టర్లు -ప్రమాదంలో ప్రజా ప్రయోజనాలు

అణు ఇంధన రంగంలో అమెరికన్ ప్రైవేటు పెట్టుబడులకు మార్గం సుగమం చెయ్యడానికి వీలుగా మోడీ ప్రభుత్వం మన చట్టాలను సవరించేందుకు సిద్ధపడుతున్నదని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (మే 19), తదితర వార్తా పత్రికలు వెల్లడిచేశాయి. అణు ఇంధన ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన యంత్ర సాధనాల దిగుమతులతో పాటు ప్రతిపాదిత ప్లాంట్ల యాజమాన్య హక్కుల విషయమై కూడా చట్టాలలో మార్పులు తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని వార్తా మాధ్యమాలు వివరించాయి. అణు ప్రమాదాలు సంభవిస్తే పౌర నష్టాలను భరించడానికి ఉద్దేశించిన 2010 నాటి చట్టం, అణు ఇంధన శక్తి చట్టం-1962లో సర్కారు వారు సవరణలు తీసుకు రానున్నారని ఆ వార్తా కథనాలు సూచిస్తున్నాయి. పార్లమెంట్‌ను ఉద్దేశించి నిర్మలా సీతారామన్ చేసిన బడ్జెట్ ప్రసంగంలో ఉదహరించినట్లు అణు ఇంధన రంగంలో ప్రైవేటు పెట్టుబడులు అవసరం అయ్యాయని, కొత్తగా నెలకొల్పనున్న చిన్న తరహా అణు రియాక్టర్ల కేంద్రాల (యస్.యం.ఆర్) యాజమాన్య హక్కులు ప్రైవేట్ సంస్థలకు దఖలు పరచడానికి అనువుగా 1962 నాటి అణు ఇంధన శక్తి చట్టాన్ని కూడా మోడీ సర్కారు సవరించే అవకాశం ఉన్నదని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక నివేదించింది.అణు ఇంధనానికి సంబంధించిన రెండు చట్టాలలో తీసుకురానున్న సవరణలు ఎవరికి ప్రయోజనం కలిగిస్తాయన్న ప్రశ్నతో పాటు అణుశక్తి కేంద్రాల స్థాపనలో మన దేశానికి లేని, అమెరికా దగ్గర ఉన్న ప్రత్యేకమైన నైపుణ్యం ఏమిటని కూడా మనం ప్రశ్నించాలి. అణుశక్తి ఉత్పత్తిలో అమెరికన్ ప్రైవేటు కంపెనీలు ఈ మధ్య కాలంలో సాధించిన మనం ఎరుగని ప్రత్యేక ప్రగతి ఏమన్నా ఉన్నదా? ఉంటే తప్పకుండా మనం అలాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి మన పౌర నష్టాల పరిహార చట్టాన్ని పలుచన చేస్తున్నాం అన్నా%దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఈ నాటి వరకు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అణు ఇంధన రంగాన్ని ప్రైవేటు యాజమాన్యానికి అప్పగిస్తున్నాం అన్నా అర్థం ఉండేదేమో. అలాంటి అవకాశాలు ఏమీ లేకుండానే మనం అమెరికన్ ప్రైవేటు వ్యాపార ప్రయోజనాల కోసం ఇంత ఉదారంగా మినహాయింపులు ఇవ్వడానికి దేనికి తహతహలాడుతున్నాం? ప్రజా ప్రయోజనాలకు, భద్రతకు నికరమైన రక్షణ కల్పించే చర్యలు చేపట్టకుండా హానికరమైన ఉత్పత్తుల తయారీకి ప్రైవేటు పరిశ్రమలకు అనుమతి ఇచ్చిన మూలంగా చవిచూసిన దారుణ పర్యవసానాలు ఏమిటో భోపాల్ విష వాయువుల ప్రమాదానంతరం మనం అనుభవించాం. చెర్నోబిల్ (రష్యా), ఫుకుషిమా (జపాన్) అణు కేంద్రాలలో ప్రమాదాలు సంభవించినప్పుడు, ఆ ప్రమాద తీవ్రత భోపాల్ విష వాయు ఉదంతం మాదిరి స్థానికానికే పరిమితం కాకుండా జాతీయంగా, అంతర్జాతీయంగా కూడా పెను ప్రభావం చూపిస్తాయి. ఆ ప్రభావాలు సుదీర్ఘ కాలంపాటు వెంటాడతాయి.ఇప్పుడు ఒక్కో ప్రశ్నకు తగిన జవాబు ఏమిటో పరిశీలిద్దాం. ప్రస్తుతం అమెరికన్ ప్రైవేటు అణు పరిశ్రమలు మన దేశానికి ఆధునిక సాంకేతిక ఉత్పత్తి పరిజ్ఞానాన్ని అందివ్వనున్నాయా? మన దగ్గర లేని ఏ సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవడానికి మనం రూపొందించుకున్న పౌర నష్ట పరిహారాల చట్టాన్ని సడలించాలనుకుంటున్నాం? మనం ఉదారంగా ఏ అమెరికన్ కంపెనీలకు ఇంత భారీ రాయితీలు ఇవ్వడానికి సిద్ధపడుతున్నాం? అమెరికా గత 25 సంవత్సరాలలో కేవలం మూడంటే మూడు, అణు కేంద్రాలను నెలకొల్పి వినియోగంలోకి తెచ్చుకున్నది. టెన్నిస్ వ్యాలీ అధారిటీ ఆధ్వర్యంలో వాట్స్ బార్ యూనిట్-2ను 2016లో వినియోగంలోకి తీసుకు వచ్చింది. తదనంతరం జార్జియాలో ఓగ్‌టెల్ యూనిట్1, యూనిట్2 పేరిట మరో రెండు అణు కేంద్రాలను వరుసగా 2023, 2024 సంవత్సరాలలో వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ మూడు అణు కేంద్రాలను 'వెస్టింగ్ హౌస్' అనే ప్రైవేటు అమెరికన్ కంపెనీ నెలకొల్పింది. 2023లో వినియోగంలోకి వచ్చిన ఓగ్ టెల్ యూనిట్ 1 నిర్మాణం పూర్తి చెయ్యడానికి 'వెస్టింగ్ హౌస్' కంపెనీకి పదిహేనేళ్ళ సమయం పట్టింది. నిర్మాణ వ్యయం తొలి అంచనాల కన్నా రెట్టింపయి 37 బిలియన్ డాలర్లు ఖర్చు చేయాల్సి వచ్చింది.దక్షిణ కరోలినా రాష్ట్ర ఎలక్ట్రిక్ అండ్ గ్యాస్ అధారిటీ కూడా ఇదే 'వెస్టింగ్ హౌస్' కంపెనీకి రెండు ఎ.పి 1000 యూనిట్ల అణు కేంద్రాల నిర్మాణానికి కాంట్రాక్ట్ ఇచ్చింది. ఈ రెండు కేంద్రాలు 2020 నాటికి వినియోగంలోకి రావాలి. కానీ వెస్టింగ్ హౌస్ కంపెనీ ఈ అణు కేంద్రాల నిర్మాణానికి 9 బిలియన్ డాలర్లు ఖర్చు చేశాక ఇక తమ వల్ల కాదని చేతులు ఎత్తేసింది. ఆర్థిక సమస్యల రీత్యా దివాళా తీసి తిరిగి దివాళా చట్టం చాప్టర్ 11 కింద రక్షణ పొంది 2018లో మరలా ఉనికిలోకి వచ్చింది. అణు కేంద్రాల నిర్మాణంలో పక్కా డిజైన్లు, పటిష్టమైన ప్రణాళిక, పరిమిత వ్యయం, నిర్ధారిత సమయంలో ప్రాజెక్టులు పూర్తి చేయడం అమెరికన్ కంపెనీలకు పెట్టింది పేరనేది కేవలం ప్రచార పటాటోపం అని వెస్టింగ్ హౌస్ రుజువు చేసింది.అణు కేంద్రాల నిర్మాణంలో బాగా పేరు మోసిన రెండు అమెరికన్ ప్రైవేటు కంపెనీలైన జి.ఇ, వెస్టింగ్ హౌస్‌లు దివాళా తీసిన కంపెనీలే. జి.ఇ కంపెనీ అణు విభాగాన్ని జపాన్‌కు చెందిన హిటాచీ కంపెనీ స్వాధీనం చేసుకుంటే, ఉత్తర అమెరికాలో అతి పెద్ద ఇంధన వ్యాపార సంస్థ అయిన కెనడాకు చెందిన బ్రూక్‌ఫీల్డ్ కంపెనీ వెస్టింగ్ హౌస్ అణు విభాగాన్ని స్వాధీనం చేసుకున్నది.

# దయాపరుడు

విక్రమార్క చక్రవర్తి అనంతరం ఆయన కుమారుడు కీర్తికేతుడు రాజ్యానికి వచ్చాడు. తండ్రిలా కాకుండా దయాహీనుడై ప్రజలపై ఎన్నో పన్నులు విధించాడు. తన కొడుకైన విజయ భాస్కరుడు పేదలకు దానధర్మాలు చేయడం తట్టుకోలేక కొడుకుతోపాటు భార్యకు కూడా మరణశిక్ష విధించాడు కీర్తికేతుడు. అదృష్టవశాత్తూ మరణం నుంచి తప్పించుకున్న విజయభాస్కరుడు.. దొంగలు ఓ ఆడపిల్లను కాళికాదేవికి బలివ్వడానికి తీసుకురావడం చూశాడు. వెంటనే, ఆ విగ్రహాన్ని నరికేయడానికి కత్తి ఎత్తాడు. "మాతా! నువ్వు మూడులోకాలకూ పూజ్యురాలవు. అటువంటి నిన్ను నేను రక్షించడమేమిటి? నువ్వే మమ్మల్ని చల్లగా చూడాలి. ఇకనుంచి బలులు స్వీకరించనని మాటిచ్చావు. నాకంతే చాలు" అంటూ అమ్మవారికి నమస్కరించాడు విజయభాస్కరుడు. పక్కనే కట్టిపడేసి ఉన్న అమ్మాయిని తీసుకుని అక్కడినుంచి బయటికి వచ్చేశాడు. కొడుకు తీసుకువచ్చిన అమ్మాయితో అనునయంగా మాట్లాడి వివరాలు రాబట్టింది మహారాణి చారుమతీదేవి. ఆ అమ్మాయి పేరు కలభాషిణి. చంద్రగుప్త మహారాజు కూతురు. వాళ్లది చంద్రప్రస్థ నగరం అని తెలుసుకుని, ఆమెను తన తల్లిదండ్రులకు అప్పగించాలనే సంకల్పంతో.. తల్లీ కొడుకులిద్దరూ చంద్రప్రస్థానికి బయల్దేరారు. కొద్దిరోజుల ప్రయాణం తరువాత ఒకనాటి సాయంత్రం వేళకు నగరానికి కొద్దిదూరంలోని ఒక గ్రామానికి చేరుకున్నారు.



అక్కడ ఒక నిరుపేద బ్రాహ్మణుని ఇంట్లో ఆ రాత్రికి వాళ్లు ముగ్గురూ బస చేశారు. భోజనాలయ్యాక మాటలమధ్యలో ఆ బ్రాహ్మణ దంపతుల దీనగాథ విని, విజయభాస్కరుడు నిలువునా కరిగిపోయాడు. కానీ, వాళ్లకు ఎలా సాయం చేయాలో తోచలేదు.
మరునాడు వీధి అరుగుమీద కూర్చుని ఉండగా విజయభాస్కరునికి ఒక దండోరా వినిపించింది.
"అందరూ వినండహో.. పదిరోజుల కిందట కోటలో దొంగలు పడ్డారు. సొమ్ముతోపాటు యువరాణి వారిని కూడా ఎత్తుకుపోయారు. యువరాణిని తెచ్చి అప్పగించిన వారికి అర్ధరాజ్యంతోపాటుగా, ఆమెనిచ్చి పెళ్లి చేస్తామని రాజుగారు ప్రకటించారహో!"..
అది విన్న విజయభాస్కరుడు ఓ నిర్ణయానికి వచ్చి.. "చాటింపు విన్నారు కదా! ఆ అమ్మాయే యువరాణి కలభాషిణి. ఆమెను తీసుకువెళ్లి రాజుగారికి అప్పగించమని మీ అబ్బాయితో చెప్పండి. మీకు అర్ధరాజ్యం దక్కుతుంది. మీ దారిద్ర్యం తొలగిపోతుంది" అన్నాడు విజయభాస్కరుడు.. ఆ ఇంటి యజమానితో. అతడి మంచిమనసుకు తన కృతజ్ఞత ఎలా చెప్పాలో తెలియక రెండు చేతులూ జోడించాడు బ్రాహ్మణుడు. తన కుమారుడైన నిగమశర్మను పిలిచి, సంగతి సందర్భాలు వివరించి చెప్పాడు. విజయభాస్కరుడు ఇచ్చిన కత్తిని చేతబట్టుకుని, యువరాణిని తీసుకుని కోటకు వెళ్లాడు నిగమశర్మ.
మహారాజుకు యువరాణిని అప్పగించాడు. ఆయన ఆనందం పట్టలేక నిగమశర్మను కౌగిలించుకుని..
"అయ్యా! మీరెవరు? మా అమ్మాయిని మీరెక్కడ చూశారు?! దొంగలేమయ్యారు?! వాళ్లు దోచుకున్న సొమ్ములు దొరికాయా?" అని ప్రశ్నించాడు. "మహారాజా! మాది ఈ పట్టణమే! ఇటీవల నేను ఉత్తరదేశ యాత్రలు చేసి, అడవి మార్గం నుంచి తిరిగి వస్తున్నాను. ఓ పదిమంది దొంగలు ఈ అమ్మాయిని ఎత్తుకుని వెళుతుంటే నా కత్తితో ఎదిరించాను. దెబ్బకు వాళ్లు పారిపోయారు" అని సమాధానం ఇచ్చాడు నిగమశర్మ.
"బ్రాహ్మణుల్లా ఉన్నారు. మీకు సాము చేయడం తెలుసా? కదురు తిప్పగలరా?!" అడిగాడు మహారాజు.
"జంధ్యాలు వడుకుతాను కనుక, కదురు తిప్పగలను. సాము గరిడీలు తెలియవు" అని అమాయకంగా చెప్పాడు నిగమశర్మ.
అతడివంక జాలిగా చూసి.. "జంధ్యాలు వడికే కదురు కాదు స్వామీ! కత్తితో కదురు తిప్పగలరా!? ఏదీ ఆ కత్తి ఓసారిలా ఇవ్వండి" అని అడిగి తీసుకున్నాడు చంద్రగుప్తుడు.
దానిపై 'విక్రమార్క చక్రవర్తి' అన్న పేరు చూసిన తరువాత, ఏదో మోసం జరుగుతున్నదనే అనుమానం అతనిలో బలపడింది. ఆలోచనలో పడ్డాడు.
ఇంతలో నిగమశర్మ కొద్దిగా హడావుడి చేస్తూ.. "మీ కుమార్తెను తెచ్చి ఇచ్చినవారికి అర్ధరాజ్యం, ఆమెనిచ్చి వివాహం జరిపిస్తామన్నారు. తొందరగా పెళ్లి ముహూర్తం పెట్టించండి" అన్నాడు దర్పంగా.
మహారాజు అతడి తీరుకు చిరాకుపడ్డాడు.
"ప్రస్తుతానికి ఈ వెయ్యి వరహాలూ పట్టుకుపో! పెళ్లి సంగతి తరువాత చూద్దాం" అని అతణ్ని పంపించి వేశాడు. కుమార్తె వద్దకు వెళ్లి..
"నిన్ను కాపాడిన వాళ్లెవరమ్మా? ఇప్పుడు వచ్చిన అబ్బాయేనా?!" అని ఆరా తీశాడు. "కాదు నాన్నగారూ!" అంటూ ఆమె జరిగినదంతా పూసగుచ్చినట్లు వివరించింది. వెంటనే సైన్యాన్ని వెంటబెట్టుకుని నిగమశర్మ ఇంటికి వెళ్లాడు చంద్రగుప్తుడు. అక్కడ విజయభాస్కరుణ్ని చూస్తూనే.. 'నా కూతురు చెప్పిన వీరుడు ఇతడే అయి ఉంటాడు' అని ఊహించగలిగాడు. కానీ, నిగమశర్మ కుటుంబానికి సాయం చేయాలని తీర్మానించుకున్నందువల్ల, విజయ భాస్కరుడు తన ఉనికిని దాచిపెట్టాడు. తానో బాటసారిని మాత్రమేనని చెప్పాడు. చేసేది లేక చంద్రగుప్తుడు తిరిగి వెళ్లిపోయాడు. విజయభాస్కరుడు వెంటనే తల్లిని తీసుకుని అక్కడినుంచి నిష్క్రమించాడు. కొన్నిరోజుల ప్రయాణం తరువాత చిత్రకూటమనే అగ్రహారానికి చేరుకున్నాడు. అక్కడ ధనవంతుల ఇళ్లన్నీ విడిచిపెట్టి ఒకానొక పేదగృహాన్ని ఎంపిక చేసుకున్నాడు. గుమ్మం ముందు నిలబడి ఇంట్లో వారిని పిలిచాడు.
యజమానురాలు బయటికి వచ్చింది.
"అమ్మా! మేము పరదేశీయులం. ఈమె మా తల్లి. చాలాదూరం నడిచి రావడం వల్ల అలిసిపోయింది. ఈ పూటకు మీ ఇంట్లో ఆతిథ్యం ఇవ్వగలరా?" అని అడిగాడు విజయభాస్కరుడు.
అందుకామె.. "ఎంతమాట.. రండినాయనా!" అని ఆహ్వానించింది.
చారుమతి లోపలికి వెళ్లింది. విజయభాస్కరుడు స్నానానికి బయల్దేరుతుండగా.. ఆ ఇల్లాలు తన ఆఖరు కొడుకైన గుణసాగరుడిని తోడు పంపించింది. స్నానం చేస్తున్నంతసేపూ గుణసాగరుడు చెప్పిన మాటల్లో విజయ భాస్కరునికి కొన్ని సంగతులు తెలిశాయి.
ఒకప్పుడు విక్రమార్క మహారాజు దేశాటన చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఒక విప్రుని ఇంట్లో బసచేశాడు. ఆయన చేసిన ఉపచారాలకు సంతోషించి, ఈ అగ్రహారాన్ని రాసిచ్చాడు. క్రమంగా అగ్రహారం పెరిగి పెద్దదైంది. ఇక్కడివారంతా మహాపండితులు, ధనవంతులయ్యారు. ఒక్క గుణసాగరుని కుటుంబమే ఆర్థికంగా వెనుకబడింది. అతనికి ఏడుగురు అన్నలున్నారు. వారంతా కొద్దోగొప్పో చదువుకున్నారు. సంపాదన కోసం దేశాటన చేస్తున్నారు. ఇతనికి మాత్రం చదువు అబ్బలేదు.. ఇంతవరకూ విషయాలన్నీ చెప్పిన తరువాత.. "అన్నా! నన్నూ మీతోపాటు రానివ్వండి. ఏదో పని చేసుకుని బతుకుతాను" అని కోరాడు గుణసాగరుడు.
ఆ మాటలు విని విజయభాస్కరునికి చాలా జాలివేసింది. కానీ, తనకే ఏ దిక్కూ లేనప్పుడు మరొకరిని ఎలా పోషించగలడు?! అందుకనే మిన్నకుండిపోయాడు. భోజనాదికాలు పూర్తయిన చాలాసేపటికి ఆ ఇంటి యజమాని దేవభట్టు వచ్చాడు. ఆయన్ని చూస్తూనే..
"ఇంత ఆలస్యం చేశారేం?!" అని అడిగిది భార్య.
అందుకు దేవభట్టు.. "ఈవేళ ఒక విశేషం చూశాను. నేను రాజవీధిలో ఒక అంగడిలో కూర్చుని ఉండగా భటులు కొందరు ఒక బంగారు విగ్రహాన్ని బండిపై పెట్టి చాటింపు వేసుకుంటూ తీసుకువెళ్లారు. ఆ వింత పూర్తిగా చూసి వచ్చేసరికి ఆలస్యం అయింది" అని ఆగాడు దేవభట్టు. "బంగారు విగ్రహాన్ని ఊరేగిస్తూ చాటింపు వేశారా.. ఏమని?!" ఆసక్తికొద్దీ అడిగింది ఇల్లాలు.
అందుకు దేవశర్మ.. "ఆ సంగతి చెప్పాలంటే నీకు మొదటినుంచి కథంతా వివరంగా చెప్పాలి" అంటూ చెప్పడం మొదలు పెట్టాడు. అక్కడికి కొద్దిదూరంలో రత్నకూటమనే నగరం ఉంది. దానిని చంద్రావలోకుడనే రాజు పాలిస్తున్నాడు. ఆయనకు అనేకమంది భార్యలున్నారు. కానీ, వాళ్లలో ఏ ఒక్కరూ ఆయన మనసును గెలుచుకోలేదు. దాంతో చింతాక్రాంతుడై ఉన్న రాజు ఒకరోజు వేటకు వెళ్లారు. అడవి పందిని వేటాడుతూ దారితప్పి తన సైన్యం నుంచి దూరంగా విడిపోయాడు. ఆ కారడవిలో ఒక సుందర తటాకం ఒడ్డున వనకన్యలాంటి ఒక సుందరీమణిని చూశాడు. ఆమె దేవలోక అప్సరస అయిన మేనక కూతురు. పేరు ఇందీవరప్రభ. ఆమెను చూడగానే చంద్రావలోకుడు ప్రేమలో పడ్డాడు. కానీ, ఆమె అభ్యంతరం చెప్పింది. తన పెంపుడు తండ్రి అయిన దేవవ్రతుని అనుమతి లేనిదే పెళ్లాడలేనని చెప్పింది. అప్పుడు చంద్రావలోకుడు ఆ సిద్ధుణ్ని వెతుక్కుంటూ వెళ్లాడు. రాజులోని వినయగుణాన్ని చూసి, సిద్ధుడు మెచ్చుకున్నాడు. "రాజా! క్షత్రియులకు ఆయుధం పట్టడం ధర్మమే! కానీ వాటితో మూగజీవాలను హింసించకూడదు. ఇకనుంచి వేటాడటాన్ని విడిచిపెట్టు" అన్నాడు సిద్ధుడు. రాజు అందుకు అంగీకరించాడు. సిద్ధుడు ఏం కావాలో కోరుకోమనగా, ఇందీవర ప్రభను కోరుకున్నాడు రాజు. అలా వాళ్లిద్దరికీ పాణిగ్రహణం జరిగింది. కొత్తభార్యతో కలిసి రాజధానికి తిరిగివస్తూ చంద్రావలోకుడు అడవిమార్గంలోని ఓ మర్రిచెట్టుకింద తన తొలిరేయిని గడిపాడు. ఆ మర్రిచెట్టు జ్వాలాముఖుడనే బ్రహ్మరాక్షసుడిది. రాత్రంతా ఎక్కడెక్కడో సంచరించి, తెల్లవారబోతున్నదనగా తన నివాసానికి చేరుకున్న జ్వాలాముఖుడు.. ఆ జంటను చూసి ఆగ్రహోదగ్రుడయ్యాడు. "ఎవడురా నువ్వు? నా చెట్టుకిందికి రావడానికి దేవతలు సైతం భయపడతారు. అటువంటి చోటికి నువ్వు రావడమే కాకుండా, స్త్రీతో రమించి నా ప్రదేశాన్ని అపవిత్రం చేశావు. ఇప్పుడే నిన్ను కబళిస్తాను" అని హుంకరిస్తూ ముందుకు రాబోయాడు. చంద్రావలోకుడు గజగజ వణుకుతూ.. "మహాత్మా! నీ ఇంటికి అతిథులుగా వచ్చినవారిని నువ్వే భక్షించడం ధర్మం కాదు. నేను నీ శరణుజొచ్చుతున్నాను. నన్ను రక్షించు" అని వేడుకున్నాడు. దాంతో బ్రహ్మరాక్షసుడి మనసు కరిగింది. "సరే.. నిన్ను విడిచిపెట్టేస్తాను. కానీ, ఒక పక్షం రోజులలోపు నాకో పదహారేళ్ల బ్రాహ్మణ కుమారుణ్ని బలిగా సమర్పించాలి. అతడి కాళ్లను తల్లి, చేతులను తండ్రి పట్టుకుని ఉండగా నువ్వు నీ కత్తితో తల నరికి నాకు రక్తతర్పణం చేయాలి. చెప్పిన గడువు లోపల ఈ షరతు పూర్తి చేయలేకపోయావో ఎక్కడ దాక్కున్నా నిన్ను పట్టి నీ రక్తం పీల్చి తీరుతాను" అని హెచ్చరించాడు. చంద్రావలోకుడు బతుకుజీవుడా అనుకుంటూ రాజధానికి తిరిగి వచ్చాడు. జరిగింది మంత్రులకు చెప్పాడు. "నా ప్రాణాలకోసం వేరొకరిని బలిపెట్టడమా?! అయినా కన్నకొడుకుని చంపుతుంటే దగ్గరుండి సహకరించే కఠినాత్ములు ఎక్కడైనా ఉంటారా?!" అన్నాడు చంద్రావలోకుడు విచారంగా. అందుకు మంత్రులు బాగా ఆలోచించి అతనికో ఉపాయం చెప్పారు. దానిప్రకారం చంద్రావలోకుని ఎత్తుకు సరిపడే బంగారు విగ్రహాన్ని పోతపోయించారు. దాని చేతిలో ఒక దానపత్రాన్ని ఉంచారు. 'బ్రహ్మరాక్షసునికి ఎవరైతే తమ కుమారుణ్ని బలివ్వడానికి సహకరిస్తారో, వారికి ఆ బంగారు విగ్రహం కానుకగా ఇవ్వబడుతుంది' అని అందులో రాసి ఉంచారు. అని కథంతా చెప్పిన తరువాత.. "ఈవేళ ఆ విగ్రహం మన ఊరు వచ్చింది. దాన్ని చూస్తే నాకో మంచి ఊహ తోచింది. మనింట్లో పనికిమాలిన వాడొకడున్నాడు కదా! వాణ్ని బలిచ్చి, బంగారు విగ్రహం పొందితే మన దరిద్రం అంతా వదిలిపోతుంది" అన్నాడు దేవభట్టు.
"ఎవరా పనికిమాలినవాడు?!" అని అడిగిందామె.
"ఇంకెవరూ.. గుణసాగరుడే!" అన్నాడు దేవభట్టు.
ఆ మాట వింటూనే అరుగుమీద విజయభాస్కరునితోపాటు కూర్చుని అంతసేపూ తల్లిదండ్రుల మాటలు వింటున్న గుణసాగరుని గుండెలు అదిరిపోయాయి.

## శెంబు లింగాన్ని శెంబు ఏదిరా అని అడిగితే దాచిపెట్టిన బంగారాన్ని దొంగోళ్లకు సూపెట్టిండు



ఎన్కట ఒక ఊర్లె శెంబులింగం అనే ఎడ్డోడు ఉంటుండె. ఆనికేం దెల్వది. అంత పిసపిస.. నసనస. ఊర్లె అందరికి ఆడు టైంపాస్. ఈళ్ల ఊరు అడివికి పక్కన్నే ఉంటుండె.
ఎప్పటికి దొంగల భయం ఉంటుండె. అట్లనే ఒకపారి బందిపోటోల్లు ఊరు మీద వడుతండ్లని మత్లావు దెలిశింది. ఊరోల్లంత ఆల్లతాన ఉన్న బంగారం, నగలు, నాణాలు అన్ని ముల్లెలు గట్టి సావిడి కాడున్న గడ్డివాము కింద పొక్క దవ్వి అండ్ల దాశివెట్టిండ్లు. ఓనాడు రాత్రి అనుకున్నట్టె దొంగల గుంపచ్చి ఊరుమీద వడ్డది. ఇల్లిల్లు దేవులాడిండ్లు. ఏద్దొరికితె అది ముల్లె గట్టుకున్నరు.
ఎవ్వల దగ్గర ఎండి బంగారం గనవడకుంటె.. ముచ్చట ముందే దెలిశిందేమోనని ఒక్కొక్కన్ని గొట్టుకుంట అడుగవట్టిండ్లు.
శెంబులింగం దగ్గరికి రాంగనే ఆడెట్లనో అనిపిచ్చిండు. ఆని పిసపిస సూపులు, బట్టలు జూశి జరంత గమ్మతి జేద్దామని.. "నీ పేరేంది?" అంట అడిగిండొకడు. ఎంటనే.. "శెంబులింగం" అంట గట్టిగ జెప్పిండు.. ఇనంగనే అందరు పుసుక్కున నవ్విండ్లు. ఇంకింత మజాక్ జేద్దామని ఇంకోడు.. "శెంబులింగం.. గిలాసలింగం ఏందిరా?! నువ్వు శెంబులింగమైతే మరి నీ శెంబు ఏదిరా?" అంట అడిగిండు.
పేరువెట్టి 'శెంబు.. గింబు' అనంగనే మనోనికి మస్తు రేషమచ్చింది. ఎంటనే.. "నా శెంబా..! అందరు ఆల్ల బంగారం ఏడ దాశిపెట్టిండ్లో నేను గూడ నా శెంబును ఆన్నే దాశివెట్టిన" అంట జెప్పిండు. అసలు ముచ్చట ఎరుకయ్యేటాలకు, దొంగలు గడ్డివామి కింద దాశివెట్టిన ముల్లేమూటా అంత సదుర్కవోయిండ్లు. ఊరోల్లంత నెత్తినోరు గొట్టుకుంట.. "ఓరి పిస్సోడా! నువ్వు జెయ్యవట్టే మా ముల్లెలన్ని వోయినయ్" అంట తిట్టవట్టిండ్లు.
మనోడు తక్వ తిన్నడా.. "మీ ముల్లెలే వేయినట్టు ఏడుత్తాండ్లు.. నా శెంబు గూడ వోయింది" అంట లబోదిబోమన్నడు.

## బాబోయ్.. బొంబాయి టైలర్!

మా పాతింటి నుంచి ఊరి పెద్ద చెరువుకు వెళ్లే దారిలో వరమ్మ ఇల్లు ఉండేది. వరమ్మ నడివయసు దాటిన ఇల్లాలు. ఎవరి కులం ఏమిటో తెలుసుకోవాలన్న ఆసక్తీ, తెలుసుకునేనైపుణ్యమూ మాకు అప్పటికీ, ఇప్పటికీ లేవు.
అప్పట్లో ఎవరినైనా కులం పేరుతోనే గుర్తించేవారు, పిలిచేవారు. అదికూడా వాళ్ల వృత్తిని బట్టే ఉండేదనుకుంటా. ఉదాహరణకు అవుసలోళ్లు, శాలోళ్లు, చాకలోళ్లు, కుమ్మరోళ్లు, కమ్మరోళ్లు, వడ్లోళ్లు, కోమట్లు, బామండ్లు.. ఇలా బాహాటంగానే మాట్లాడుకునేవారు. మా ఇంటికి కూడా.. 'గా కర్ణాల ఇంటికి బొయ్యి కల్యమాకు అడుక్కరాపో!' అనో.. 'సల్ల పొయ్యిమను పో!' అనో తమ పిల్లల్ని పంపేవారు. ఆ విధంగానే వరమ్మను ఎప్పుడూ మేర వరమ్మ అనేవాళ్లందరూ. వరమ్మ వాళ్లింట్లో ఓ పాత కుట్టుమిషిన్ ఉండేది. దాని ముందు ఓ చెక్క స్టూల్ మీద కూర్చుని బట్టలు కుడుతూ ఉండేది. పాత తెలుపు – నలుపు సినిమాల్లో తల్లులందరూ అలా కుట్టుమిషిన్లు తొక్కి.. బట్టలు కుట్టి.. తమ కొడుకుల్ని డాక్టర్ లేదా ఐఏఎస్ చదివించడమూ, కూతుళ్ల పెళ్లి చేయడమూ చూశాను. కొన్నిసార్లయితే చెట్టంత కొడుకు వచ్చి.. 'అమ్మా! నేను బియ్యే ప్యాసయ్యానమ్మా!' అని తల్లి నోట్లో స్వీట్ పెట్టబోతుంటే ఆ తల్లి వద్దని గుక్కెడు రక్తం కక్కుకుని చనిపోవడం.. 'ఎంత పని చేశావమ్మా!' అంటూ ఆ కొడుకు నోట్లో పిడికిలి కుక్కుకుని ఏడవడం కూడా చూశాను. ఆ చివరి విషయం నాకు నచ్చకపోయినా.. కుట్టుమిషిన్ అంటే నాకు చాలా క్రేజ్, గౌరవం ఉండేవి. అంత గొప్పదైన ఆ మిషిన్ ఎప్పుడైనా ఓసారి తొక్కాలని అనుకునేదాన్ని. కానీ, ఆ అవకాశం దొరికేది కాదు. మా నానమ్మ ఏ టైలర్నీ మెచ్చేది కాదు. ఎవరు కుట్టినా ఆ బ్లౌజ్‌కి రిపేర్ ఉండాల్సిందే! కొన్నిసార్లు తనే మళ్లీ రిపేర్ చేసుకునేది. లేకపోతే వరమ్మకు ఇచ్చేది. అలా ఇచ్చినవి తీసుకురమ్మని మమ్మల్ని పంపేది.
అదేమిటో గానీ మేము ఎప్పుడు వరమ్మ ఇంటికి వెళ్లినా.. ఆ మిషిన్ రిపేర్‌లోనే ఉండేది. బెల్ట్ తెగిపోవడమో, బాబిన్‌లో దారం చిక్కుపడటమో లేదా మిషన్ హార్డ్‌గా తిరుగుతున్నదని నూనె వేసి ఉంచడమో.. జరిగేది.
"బిడ్డా! మీరెందుకు ఒచ్చిన్రు? నేను తీస్కొచ్చి ఇస్త తియ్యి" అనేది వరమ్మ.. ఒక కంటి అద్దంలోంచి చూస్తూ. ఆ రోజుల్లో దారిద్ర్యం ఏ స్థాయిలో ఉండేదో వరమ్మను చూస్తే తెలిసేది. ఆమె కళ్లద్దాల్లో ఒక అద్దమే బాగుండేది. ఇంకో అద్దం పగిలి గీతలు పడి ఉండేది. ఫ్రేమ్ కూడా ఒక పక్క మొత్తం విరిగిపోవడంతో, దానికి ఒక సన్నని పొడవాటి బట్టపేలిక కట్టి చెవి చుట్టూ చుట్టుకుని ఉండేది. "అయ్యో! గంత పాడయింది. ఇంకోటి కొనుక్కోక పోయినవా?!" అని మేము అడిగితే.. "పైసల్ గావొద్దామ్మా?!" అనేది. మేము నిస్సహాయులం అయ్యేవాళ్లం. వాళ్లది చాలా చిన్న ఇల్లు. గోడలకు దేవుళ్ల పటాలూ, క్యాలెండర్లూ, దూలాలకు ఫొటోఫ్రేములూ వేళ్లాడుతూ ఉండేవి. అందులో ఒక ఫొటో మమ్మల్ని చాలా భయపెట్టేది. అది వాళ్ల పెద్ద కూతురిది. పక్కూరి సంబంధమే అని పెళ్లి చేస్తే.. వాళ్లు చిత్రహింసలు పెట్టేవాళ్లట. చివరికి ఆమె ఉరేసుకుని చనిపోయిందట. విషాదం ఏమిటంటే.. అప్పటివరకూ ఆమె ఒక్క ఫొటో కూడా దిగలేదట. శవ పంచనామా సమయంలో వచ్చిన ఫొటోగ్రాఫర్‌ను బతిమిలాడి.. కొన్ని డబ్బులిచ్చి ఆమెది ఒక ఫొటో తీయించి ఫ్రేమ్ కట్టించి పెట్టుకున్నారట. మెడలో ఉరితాడుతో, బయటికి పొడుచుకు వచ్చిన నాలుకతో.. భయంకరంగా ఉండేది.
ఆమె రెండో కూతురు కూడా చాలామంచిది. కానీ పెళ్లయినా వీళ్లింట్లోనే ఉండేది. కుట్టు మిషిన్ మహత్యమో ఏమో గానీ.. తరువాతి ఇద్దరు మగపిల్లల్నీ, ఇద్దరు ఆడపిల్లల్నీ బాగానే చదివించింది వరమ్మ. ఆడ పిల్లలిద్దరూ గవర్నమెంట్ టీచర్లయ్యారు. మగవాళ్లలో పెద్దాయన బొంబాయి వెళ్లి టైలర్ అయ్యాడు. అప్పట్లో బాంబే టైలర్స్ అంటే చాలా క్రేజ్ ఉండేది. ఓసారి మా నాన్న మా పుట్టిన రోజుల గౌన్ల కోసం అప్పుడే కొత్తగా వస్తున్న మంచి ప్రింటెడ్ సింథటిక్ బట్ట తెచ్చాడు. ఆ టైంలో ఈ బాంబే టైలర్ ఎందుకో వచ్చాడు. "నేను బ్రహ్మాండంగా కుడతా!" అని మా అమ్మను కన్విన్స్ చేసి తీసుకెళ్లాడు. మాకు ప్రతిరోజూ ఆ ఫ్రాకులు వేసుకున్నట్టు కలలే! పొద్దున లేవగానే వాళ్లింటికి పరిగెత్తడం.. "ఇవాళ శనివారం, నిన్న అమాశ.. కొత్తబట్టలు కుట్టొద్దు" అంటూ కారణాలు చెప్పి, అతడు పని మొదలుపెట్టకపోవడం.. చూసి నిరాశపడటం జరిగేది. చివరికి అక్క పుట్టినరోజు రేపనగా మొత్తానికి రెండు గౌన్లు కుట్టి తెచ్చాడు. అవి చూసి మేము నీరుగారి పోయాం. అక్క బాగా సన్నం, పొడవు. తనకేమో గౌను పొట్టిగా కుట్టి నడుమూ, చేతులూ కూడా కరెక్టుగా సరిపడేంతగా ఇంక ఏమాత్రం పెంచడానికి వీల్లేనట్టు కుట్టాడు. నేను కొంచెం బొద్దు. నాకు సరిపడేలాగానే కుట్టి.. చేతులు మాత్రం ఒకటి పొడవూ, ఒకటి పొట్టీ.. ఇలా కుట్టాడు. ఒకరిది ఒకరం ఎక్స్‌చేంజ్ చేసుకోలేని పరిస్థితి. మేము గునుస్తుంటే అమ్మ.. "పోనీలే! నేను సరిజేస్త తియ్యండి" అని మమ్మల్ని ఓదార్చింది. అమ్మ జాకెట్లు అమ్మే చేతితో కుట్టుకునేది.
"ఇంతకూ బొంబాయిల నువ్ ఏం జేస్తవయ్యా?!" అని నాన్న అడిగితే.. "అక్కడ బట్టలు అందిస్త! మడుతబెడ్త. అయిన భీ రోజు జూస్త గద! మంచిగనే కుడ్త గనీ, గీడ మా అమ్మ మిషిని మంచిగలేదు" అన్నాడట. అట్లా అయ్యింది మా బొంబాయి టైలర్ పని.



# గురుదక్షిణ - మాతృదక్షిణ



**పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టుపైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవ సాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, అర్ధరాత్రి వేళ, భీతగొలిపే ఈ స్మశానంలో, తల పెట్టిన కార్యం సాధించేందుకు, దృఢ సంకల్పంతో నువ్వు చేస్తున్న ధైర్య సాహసాలు మేచ్చుదగినవే. అయితే వాటితో పాటు మనిషికి లోకజ్ఞత, సమయస్ఫూర్తి, లక్ష్య శుద్ధి ఎంతో అవసరం. అవి లేనివాడు కార్యం సిద్ధించే తరుణంలో దాన్ని చేజేతులా జారవిడవడం జరుగుతుంది. ఇందుకు ఉదాహరణంగా సునందుడనే వాడి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా విను" అంటూ ఇలా చెప్ప సాగాడు**



పూర్వం విరూపదేశానికి బృహస్పతి లాంటి బుద్ధిశాలి అయిన మంత్రి వుండే వాడు. మహారాజు శూరసేనుడు ప్రతి విషయానికి మంత్రి మీదనే ఆధార పడేవాడు. ఆయన పాలనలో దేశం సుభిక్షంగా వుంది. దురదృష్టవశాత్తు మహామంత్రి అకాల మరణానికి గురయ్యాడు. శూరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకుని, ఆయన సలహాలతో రాజ్య పాలన చేయ సాగాడు.కొత్త మంత్రికి రాజును మెప్పించడం బాగా తెలుసు కానీ, సలహాలివ్వడం బొత్తిగా చేత కాదు. అయినా తనకు తోచిన సలహాలిస్తూంటే రాజ్యపాలన అస్తవ్యస్తంగా సాగింది. కొందరు రాజుకీ విషయం చెబితే ఆయన అంగీకరించి, "మంత్రి సలహా తోనే రాజ్యం సుభీక్షంగా వుంది. మంత్రి అన్నవాడు తప్పుడు సలహాలివ్వలేదు. రాజ్యంలో ఇబ్బందులు వస్తే అవి తాత్కాలికం," అన్నాడు.చివరకు రాజగురువు కూడా శూరసేనుడిని, మంత్రి సలహాల గురించి హెచ్చరించాడు. రాజు నవ్వి, "గురువర్యా! తమకు దేవకార్యాల గురించి తెలిసినట్లు రాజకార్యాల గురించి తెలియదు. పాత మంత్రి సలహాలను కూడా ఆరంభంలో కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు. కొత్త మంత్రి సలహాల గొప్పతనం, కొద్ది కాలంలోనే అందరూ అర్థం చేసుకుంటారు" అన్నాడు.అందుకు రాజగురువు ఏమి అనలేక పాత మంత్రి ఇంటికి వెళ్ళాడు. పాత మంత్రి భార్య ఆయనకు నమస్కరించి ఉచితాసనం చూపించింది. రాజ గురువు ఆమెను ఆశీర్వదించి, "అమ్మాయీ! మహారాజు శూరసేనుడు, నీ భర్త వల్ల బాగా ప్రభావితుడైనాడు. కానీ నీ భర్త మంత్రి స్థానాన్ని ఇప్పుడొక మూరు?డు ఆక్రమించాడు. వాడు తన తప్పుడు సలహాలతో దేశానికి హాని కలిగిస్తున్నాడు. మెచ్చుకోలు కబుర్లతో రాజుని మెప్పించి, తన స్థానం పటిష్ఠం చేసుకున్నాడు. కేవలం మంత్రి సలహాలపైనే ఆధార పడడం, ఏ రాజుకూ మంచిదికాదని శూరసేనుడు గ్రహించలేకపోతున్నాడు. ప్రస్తుతానికి మనం చేయగలిగిందేమీ లేదు. కాని నువ్వు దేశానికొక ఉపకారం చేయాలి. నీ కుమారుడు సునందుడికిప్పుడు పదేళ్ళ వయసు గదా! చండకారణ్యం లోని వితండుడి గురుకులాశ్రమానికి వాణ్ని పంపు. వితండుడు నీ కుమారుడిని విచక్షణ జ్ఞానం గల మహా మంత్రిగా తీర్చి దిద్దుతాడు. నీ కుమారుడు విద్య ముగించుకుని తిరిగి వచ్చేవరకూ, మన దేశానికి మోక్షం లేదు," అన్నాడు.పాత మంత్రి భార్య అందుకు సరేనని అలాగే చేసింది. పదేళ్ళ వయసులో సునందుడు, తల్లిని విడిచి చండకారణ్యం చేరుకున్నాడు.అక్కడ వితండుడు, వాణ్ణి చూసి విషయమడిగి తెలుసుకుని, "గురుకులానికి జ్ఞాన సముపార్జన కోసం రావాలి. మంత్రి పదవిని ఆశించి రాకూడదు. అయినా నీకింకా పదవి గురించి ఆలోచించే వయసు రాలేదు." అన్నాడు.సునందుడు వితండుడికి నమస్కరించి, "గురువర్యా! నా తండ్రి మంచి సలహాలతో మహారాజుకు సాయ పడిన మాట నిజం. ఆ విధంగా దేశానికి ఉపకారం జరిగింది. కానీ నా తండ్రి కారణంగా రాజుకు మంత్రి సలహాలన్నీ మంచి సలహాలేనన్న దురభిప్రాయం కలిగింది. అది తొలగించాల్సిన భాద్యత నాది. సమర్థుడైన మంత్రి, రాజులో విచక్షణా జ్ఞానాన్ని పెంచుతాడు తప్ప, అన్నింటికీ తనపై ఆధారపడేలా చేయడు. నా తండ్రి చేసిన తప్పును సవరించడం కోసమే నేను తమ వద్దకు వచ్చాను." అన్నాడు.వితండుడు, సునందుణి దీవించి, "నీలో గొప్ప తెజస్సుంది. నీ మాటలు వయసుకు మించిన తెలివిని సూచిస్తున్నాయి. నిన్ను సకల శాస్త్ర పారంగాతుడిని చేసి, నా తర్వాత ఈ గురుకులాన్ని నీకి అప్పగించాలనిపిస్తోంది. అయితే, నీ అభిప్రాయం కూడా న్యాయమైనదే! కానీ ఒక్క విషయం గుర్తుంచుకో! కేవలం ఉద్యోగం, పదవిని ఆశించి చదివేవాడు, జీవితంలో ఎందుకూ కొరగాకుండా పోతాడు." అన్నాడు.సునందుడు వినయంగా తలవంచి ఊరుకుని, ఆ రోజే విద్యాభ్యాసం ప్రారంభించాడు. వితండుడు వాడికి అన్నీ నేర్పుతూనే రాజరికం, మత్రంగాల గురించి కూడా వివరిస్తుండేవాడు. ఆ విధంగా మూడు సంవత్సరాలు గడిచేసరికి, వాడు తనకంటేముందు చేరినవారిని కూడా అధిగమించి గురుకులంలో ప్రథముడుగా నిలిచాడు.ఒక రోజు వితండుడు శిష్యులు అందర్నీ సమావేశ పరించి, "మీ లో రమాకాంతుడు ఎందుకూ కోరగానివాడని గుర్తించాను. ఇన్నేళ్ళ నా శిక్షణ వాడి విషయంలో వృధా అయిందని నాకెంతో బాధగా వుంది. మీలో ఎవరైనా వాడి బాధ్యతను స్వీకరించి, వాడి మెదడులో రవ్వంత జ్ఞానాన్ని ప్రవేశించ పెట్టినా, నాకు సంతోషం. అలా చేసినవాడికి నా తదనంతరం గురుకులం అప్ప జెబుతాను." అన్నాడు.ఇది వింటూనే రమాకాంతుడు కోపంగా లేచి, "నా సాటి వారిచేత పాఠాలు చెప్పించుకునేందుకు నేనిక్కడికి రాలేదు. నలుగురి ముందూ నా గురువే నన్నిలా అవమానించాక, నాకిక్కడ పనేముంది?" అని వెళ్ళిపోయాడు.అప్పుడు వితండుడు నిట్టూర్చి, "రమాకాంతుడికి మంత్రి కావాలన్న కొరిక బలంగా వుంది. అందువల్ల ఏ విద్య అబ్బలేదు." అన్నాడు.మరొక రెండు సంవత్సరాలకు సునందుడి విద్యాభ్యాసం పూర్తయ్యింది. వాడు వితండుడిని గురుదక్షిణగా ఏమి కావాలని అడిగాడు."నువ్వు నా గురుకులాన్ని నడుపుతానంటే అదే నాకు గురుదక్షిణ!" అన్నాడు వితండుడు."గురువర్యా! గురువుకంటే ప్రథమ స్థానం తల్లిదని సర్వ శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. మాతృదక్షిణను కాదని గురుదక్షిణ ఇమ్మని తమరాదేసిస్తే, అలాగే చేస్తాను!" అన్నాడు సునందుడు."పదిహేనేళ్ళ వయసుకే ఇంతవాడివయ్యావు. నీ జ్ఞానం ఒక రాజ భావనానికీ, నీ తెలివి ఒక రాజుకు పరిమితం కావడం ఇష్టం లేక అలా అన్నాను. నీ మనసుకు తోచిన పని ఏది చేస్తే, అదే నా గురు దక్షిణ. వెళ్లిరా నాయనా!" అన్నాడు.ునందుడు విరూపదేశారిగ వెళ్ళాడు. సూరసేనుడు ఇప్పుడు రాజ్యమేలడం లేదని, ఆయన అనారోగ్యంతో మంచం పట్టడం వల్ల మూడు సంవత్సరాల నించి ఆయన కుమారుడు వీరసేనుడు రాజ్యమేలుతున్నాడని తెలుసుకున్నాడు.వీరసేనుడు గొప్ప అహంకారి. అన్నీ తనకే తెలుసనుకుంటాడు. తనకు సలహాలివ్వడానికి కాక, తను చెప్పింది అవుననడానికి మంత్రి కావాలి అతడికి! తన తండ్రి సూరసేనుడిని మెప్పించిన మంత్రి అనర్హుడని అంతా అనడం వల్ల, కొత్త మంత్రి కోసం ప్రకటన చేశాడు.సునందుడు ఇల్లు చేరగానే తల్లి ఈ విషయాలన్నీ చెప్పి, "నువ్వు సరైన సమయానికి వచ్చావు. రేపే వీరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకోబోతున్నాడు. నువ్వాయనకు మంత్రివై, తండ్రిని మించిన తనయుడనిపించుకోవాలి." అన్నది.దురదృష్టం కొద్ది ఆ రాత్రే సునందుడికి వొళ్ళు తెలియని జ్వరం వచ్చింది. అప్పుడు రాజగురువు వచ్చి వాణ్ణి కలుసుకుని, "నాయనా! కొత్త మంత్రి ఎన్నిక అయిపొయింది. నీవు వచ్చినట్లు నాకు ఆలస్యంగా తెలిసింది. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. నాతొ వస్తే రాజుకు నిన్ను పరిచయం చేస్తాను. నేను చెబితే ఇద్దరు మంత్రులను తీసుకునేందుకు రాజు వెనకాడడు. ప్రస్తుత పరిస్థితిలో దేశానికి నీ అవసరం ఎంతైనా వుంది." అన్నాడు.సునందుడు అందుకు అంగీకరించినా, ముందుగా కొత్త మంత్రిని కలుసుకుని మాట్లాడాలన్నాడు. రాజగురువు వాణ్ణి కొత్త మంత్రి వద్దకు తీసుకు వెళ్ళాడు. వితండుడు ఎందుకూ పనికి రానివాడని తీర్మానించిన రమాకాంతుడక్కడ వాడికి కొత్త మంత్రి వేషంలో దర్శనమిచ్చాడు.ఇద్దరూ పరస్పరం కుశల ప్రశ్నలు వేసుకున్నాక, రాజగురువు రామాకంతుడికి తన మనసులోని మాట చెప్పాడు. అందుకు రమాకాంతుడు ఎంతో సంతోషించి, "మనమిద్దరం కలిసి మంత్రులుగా ఒకే రాజు వద్ద పనిజేయడం, నా అదృష్టంగా భావిస్తాను." అన్నాడు. సునందుడు మాత్రం రామాకాంతుడి భుజం తట్టి, "నేను నిన్ను అభినందించాలని వచ్చాను. గురువుగారు గురుకులం బాధ్యతా తీసుకుంటే, అదే నా గురుదక్షిణ అన్నారు. ఆయన మాట కాదనలేను. నేనిప్పుడు చండకారణ్యానికి వెళుతున్నాను." అని ఇంటికిపోయి, తల్లిని వెంటబెట్టుకుని చండకారణ్యం లోని గురుకులానికి బయలుదేరాడు.భేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, గురుదక్షిణకంటే, మాతృదక్షిణ ముఖ్యమని రాజ్యానికి తిరిగి వచ్చి మంత్రి కాదలచిన సునందుడు, మనసెందుకు మార్చుకున్నాడు? వీరసేనుడు కొత్త మంత్రిని కాదలచిన సునందుడు, మనసెందుకు మార్చుకున్నాడు? వీరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకునే రోజునే తనకు జ్వరం వచ్చి ఇల్లు కదలలేకపోవడం దైవ సంకల్పం అనుకున్నాడా? అలా కాక, రామాకాంతుడి వంటి పనికిమాలిన వాడితో కలిసి పని చేయడం అవమానంగా భావించాడా? అన్నిటినీ మించి, అలాంటి అసమర్థుడు మంత్రిగా ఉన్నప్పుడే రాజుకు తనబోటివాడి అవసరం అతిముఖ్యమని ఎందుకు గ్రహించలేక పోయాడు? వితండుడి వంటి ఉద్దండ పండితుడి వద్ద శిక్షణ పొందినా సునందుడిలో లోకజ్ఞానం, సమయ స్ఫూర్తి, లక్ష్యశుద్దీ లోపించడానికి కారణం ఏమిటి? ఈ సందేహాలకు సమాధానం తెలిసికూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది." అన్నాడు.దానికి విక్రమార్కుడు, "తన విద్యా, తెలివితేటలూ ఒక రాజుకు పరిమితం చేయకుండా, ఎందరికో ఉపయోగపడేలా చేయమని గురువు చెప్పినా వినకుండా, సునందుడు ఇంటికి తిరిగి వచ్చాడు.

అందుకు కారణం వాడికి తల్లీ, రాజగురువుల పట్ల గల భక్తీ గౌరవాలు. అయితే, కొత్త రాజు వీరసేనుడు మంత్రిని ఎన్నుకున్న తీరు వాడిని ఆశ్చర్య పరచాడమేగాక, ఆలోచించేలా చేసింది.

వీరసేనుడు అహంకారే కావచ్చు, కాని తెలివైనవాడు. ఆయన తెలివితక్కువ వాడైతే, మంత్రి తెలివైనవాడైనా తెలివి వృధా. సునందుడు తెలివైనవాడు కాబట్టి తన సలహాలతో రాజుకు సాయపడగలడు. అయితే రాజు తన తెలివి అంటా వెచ్చించి రామాకాంతుడిని మంత్రిగా ఎన్నుకున్నాడు. ఒక తెలివైనవాడు రామాకాంతుడి లాంటి వాణ్ణి మంత్రిగా ఎన్నుకున్నాడాంటే అర్థమేమిటి? ఆయన దృష్టిలో మంత్రి పదవికి ఏమాత్రమూ విలువు లేదన్న మాట. అది కేవలం అలంకారప్రాయం మాత్రమే. అలాంటి మంత్రి పదవికోసం, సునందుడు తన విద్యావిజ్ఞానాలను వృధా చేసుకుంటే, అది మాతృ దక్షిణ అనిపించుకోదు. అందుకే వాటిని గురుదక్షిణ గా ఇచ్చి, గురుకులాన్ని సమర్థవంతంగా నడిపి, తన జీవితాన్ని సార్థకం చేసుకుందామని అనుకున్నాడు.

## ఉల్లిపాయల పండుగ!



రకరకాల ఉత్సవాల గురించి విని ఉంటారు. ఎన్నో పండుగలు జరుపుకొని ఉంటారు. కానీ స్విట్జర్లాండ్‌లో జరిగే ఒక ఉత్సవం మాత్రం చాలా భిన్నమైంది. ఎందుకంటే ఈ ఉత్సవంలో ఉల్లిపాయలను అలంకరించి ప్రదర్శిస్తారు.

ఏటా స్విట్జర్లాండ్‌లో ఆనియన్ ఫెస్టివల్ నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఉల్లిపాయలను పోలిన దుస్తులు ధరిస్తారు. ఆట పాటలతో సందడిగా గడుపుతారు. ఉత్సవంలో ఎటుచూసినా రకరకాల రూపాల్లో అలంకరించిన ఉల్లిపాయలే కనిపిస్తాయి. వ్యాపారులు, రైతులు ఉల్లిపాయలను అలంకరించి ప్రదర్శనకు పెడతారు. ఈ ఫెస్టివల్‌ను చూడడానికి దేశవిదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. రకరకాలుగా అలంకరించిన ఉల్లిపాయలను కొనుగోలు చేయడానికి సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. ఇక ఫెస్టివల్‌లో ఉల్లిపాయలతో చేసిన రకరకాల వంటలు నోరూరిస్తాయి.

## చెక్కుచెదరని టవర్!



వందేళ్ల క్రితం నిర్మించిన పద్నాలుగు అంతస్థుల టవర్ ఇప్పటికీ చెక్కు చెదరలేదు. లండన్‌లోని స్వే అనే గ్రామంలో ఉన్న ఈ టవర్ నిర్మాణం వెనకఅనేక విశేషాలున్నాయి.ఆండ్రూ థామస్ అనే వ్యక్తి ఈ టవర్ నిర్మించాడు. 1879లో మొదలెట్టి 1985లో పూర్తిచేశారు. ఈ కట్టడానికి 40 మంది కూలీలు ఆరేళ్లపాటు శ్రమించారు. ఈ టవర్ 216 అడుగుల ఎత్తు, 18 అడుగుల వ్యాసార్థంతో ఉంటుంది. ఈ టవర్ ప్రత్యేకత ఏమిటంటే దీని నిర్మాణంలో స్టీల్ ఉపయోగించలేదు. స్టీల్ వాడకుండా నిర్మించిన అతి ఎత్తైన నిర్మాణంగా ఈ టవర్ గుర్తింపు పొందింది. నిర్మాణం పూర్తయ్యాక చాలా ఏళ్ల వరకు నిరుపయోగంగానే ఉంది. 45 ఏళ్ల క్రితం దీన్ని నివాస గృహంగా మార్చారు. టవర్ పై భాగం విశాలంగా ఉంటుంది. వస్తువులన్నీ అమర్చుకోవడానికి కావలసినంత స్థలం ఉంటుంది.

## కాగితం పువ్వు



కావలసిన వస్తువులు:

రంగు కాగితాలు
స్ట్రా
పెన్సిల్
కత్తెర
జిగురు
టేప్

**తయారుచేయు విధానం:**

తెల్లకాగితంపై పువ్వు రేకులను గీయండి. తరువాత ఆ గీతల వెంబడి కత్తిరించండి. ఫ ఇప్పుడు మొదటి రేకును చివరి రేకును జిగురుతో అతికించండి. ఫ ఈ పువ్వును స్ట్రాకి ఒక చివర టేప్‌తో అతికించండి. పసుపు రంగు కాగితాన్ని స్ట్రాపై అతికించండి.

ఆకుపచ్చరంగు కాగితంతో కొన్ని ఆకులను తయారు చేసుకోండి. ఈ ఆకులను స్ట్రాకి రెండు వైపులా అతికిస్తే కాగితం పువ్వు రెడీ!

## పట్టు తప్పితే... గల్లంతే!



మీరు చెట్లు ఎక్కగలరేమో కానీ ఈ మెట్లు ఎక్కలేరు. ఎందుకో తెలుసా? ఈ మెట్లు ఎక్కాలంటే బోలెడంత గుండె ధైర్యం కావాలి. పొరపాటున కాలు జారితే గల్లంతవ్వడం ఖాయం. వీటిని 'హైకూ మెట్లు' అని పిలుస్తారు. ఇంతకీ ఇవి ఎక్కడున్నాయో తెలుసా?అమెరికా హవాయి ద్వీపాల్లో ఒకటైన ఒహాహు ద్వీపంలో ఈ మెట్లు ఉన్నాయి. వీటిని 1942లో అమెరికా నౌకాదళం నిర్మించింది. పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న తమ నౌకలకు రేడియో సంకేతాలు అందించడానికి ఎత్తైన ప్రదేశంలో యాంటెన్నా నిర్మించాలని నౌకాదళం భావించింది.

అందుకోసం ఈ కొండ ప్రాంతాన్ని ఎంచుకుంది. కొండపైకి చేరుకోవడానికి మెట్లు ఏర్పాటు చేసింది. మొత్తం 3922 మెట్లు ఉన్నాయి. కొన్ని చోట్ల మెట్లు కొండపైకి నిట్టనిలువుగా ఉంటాయి. ప్రకృతి ప్రేమికులు, సాహసాలను ఇష్టపడే వారు ఈ మెట్లు ఎక్కి కొండపైకి చేరుకునేందుకు ఉత్సాహం చూపుతుంటారు. కొండపై నుంచి చూస్తే ప్రకృతి సౌందర్యం ఆకట్టుకుంటుంది. దఅయితే ఇక్కడ ప్రమాదాలు జరగడంతో సాధారణ ప్రజలు ఈ మెట్లు ఎక్కకుండా నిషేధం విధించారు.